ISSN : 0971-8729

# యోజన

సంపుటి : 42 సంచిక : 8 అభివృద్ధి మాసపత్రిక జూన్ 2014 రూ. 10



## భారతీయ వ్యవసాయం

భారత్‌లో వ్యవసాయ వృద్ధికి పెట్టుబడులతో ఉత్తేజం

అశోక్ గులాటి, సురభి జైన్

భారతీయ వ్యవసాయ విధానం - సమీక్ష

సి.ఎస్.సి. శేఖర్

వర్ధమాన దేశాలు - వ్యవసాయం - ప్రపంచ వాణిజ్య సంస్థ

జె.పి. సింగ్


భారతదేశంలో ప్రభుత్వ సామర్థ్యం పెంచడం ఎలా?

అజయ్ షాహ

ప్రత్యేకవ్యాసం

అత్యాచార నేరం గురించి చట్టం ఏమి చెపుతున్నది?

డా. ప్రతీక్ష బక్షి



# నూతన ప్రధానమంత్రి సందేశం

సోదర భారతీయుల్లారా, ప్రపంచ పౌరుల్లారా!
నమస్తే!

భారత ప్రధానమంత్రి అధికారిక వెబ్‌సైట్‌కు సాదర స్వాగతం,

భారత ప్రజలు మే 16, 2014న తమ తీర్పును ఇచ్చారు. అభివృద్ధి సుపరిపాలన, స్థిరత్వానికి మద్దతు పలికారు. దేశప్రగతి పయనాన్ని సుదూర తీరాలకు చేర్చడంలో మాకు మీ మద్దతు, ఆశీర్వచనాలు, ప్రాతినిధ్యం ఎంతో అవసరం. మనమందరం కలిసి దేశ ఉత్కృష్ట భవితకు రూపకల్పన చేద్దాం. ప్రపంచశాంతి, పురోగతికి తోడ్పడేందుకు ప్రపంచ మానవాళితో కలిసి పనిచేసే బలమైన అభివృద్ధిచెందిన సమ్మిళిత భారతావనికోసం మనం కలిసికట్టుగా కృషిచేద్దాం.

మీతో నేరుగా మాట్లాడటానికి ఈ 'వెబ్‌సైట్'ను నేను ఒక మహదవకాశంగా భావిస్తున్నాను. ప్రపంచ వ్యాప్తంగా ప్రజలందరితో మాట్లాడేందుకు ఈ ఉన్నత సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సామాజిక అనుసంధానవేదికలు గొప్ప మార్గాలని నేను దృఢంగా నమ్ముతాను. వినటానికి, నేర్చుకోవడానికి మన అభిప్రాయాలను పంచుకోవడానికి ఈ వేదిక గొప్ప అవకాశాలను కల్పిస్తుంది.

ఈ వెబ్‌సైట్ ద్వారా నా ప్రసంగాలు, కార్యక్రమాలు, విదేశీ పర్యటనలవంటి వివరాలన్నీ మీకు అందుబాటులో ఉంటాయి. మీరందరూ కూడా భారతప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలపై మీ అభిప్రాయాలను నాకు తెలియచేయండి.

ధన్యవాదాలు

మీ
**నరేంద్రమోడీ**

సంపుటి : 42 సంచిక : 8

జూన్ 2014

# యోజన

చీఫ్ ఎడిటర్ : రాజేష్ కె.ఝా
సీనియర్ ఎడిటర్ : విజయకుమార్ వేదగిరి
ఎడిటర్ : షఫి మహమ్మద్

జాయింట్ డైరెక్టర్ (ప్రొడక్షన్): వి.కె. మీనా
కవర్ డిజైన్ : గజానన్ పి. ధోపే
e-mail : yojana_telugu@yahoo.co.in

## ఈ సంచికలో...

1. భారత్‌లో వ్యవసాయ వృద్ధికి పెట్టుబడులతో ఉత్తేజం
అశోక్ గులాటీ, సురభి జైన్ 5

2. భారతీయ వ్యవసాయ విధానం – సమీక్ష
సి.ఎస్.సి. శేఖర్ 9

3. చత్తీస్‌ఘడ్ కారడవుల్లో వెలుగు దివ్వెలు
చరఖా ఫీచర్స్ 13

4. **ప్రత్యేక వ్యాసం**
అత్యాచార నేరం గురించి చట్టం ఏమి చెపుతున్నది?
డా. ప్రతీక్ష బక్షి 14

5. భారతదేశంలో ప్రభుత్వ సామర్థ్యం పెంచడం ఎలా?
అజయ్ షా 16

6. **జూన్5 పర్యావరణ దినోత్సవం సందర్భంగా**
పర్యావరణ సంక్షోభం – సామాజిక జీవనం
సుసర్ల మాధవి 19

7. వర్ధమానదేశాలు – వ్యవసాయం – ప్రపంచ వాణిజ్యసంస్థ
జె.పి. సింగ్ 21

8. విశ్వ వీక్షణం
యోజన సంపాదకవర్గం 23

9. విజ్ఞాన విపంచి
ప్రాతూరి పోతయ్య శర్మ 25

10. మనదేశంలో ద్రవ్య వ్యవస్థ – పరిశీలన
డా. ఎస్. విజయ్ కుమార్ 28

11. మెట్టసాగు వ్యవసాయం
ఎం. స్వర్ణ ప్రగతి 30

12. భారతీయ వ్యవసాయం – సవాళ్ళు, భవిష్యత్ ప్రణాళిక
శ్రీజిత్ మిశ్రా 34

13. 1990వ దశకంలో వ్యవసాయరంగ పనితీరు
రమేష్ చంద్ 36

14. భారత్ సహా స్వల్పాదాయ దేశాల్లో ప్రమాదంలో సామాజిక భద్రత
డా. అనురాగ్ ప్రియదర్శి 41

15. పోలవరం ప్రాజెక్టు – ఆదివాసీయుల వ్యతిరేకత
కొర్రా ఈశ్వర్‌లాల్ 45

16. మీకు తెలుసా?
యోజన సంపాదకవర్గం 47

17. ఆంధ్రప్రదేశ్ నూతన ప్రజా ప్రతినిధులు
యోజన సంపాదకరవ్గం 48

18. తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రతినిధులు
యోజన సంపాదకరవ్గం 50

19. నూతన కేంద్ర మంత్రివర్గం.....యోజన సంపాదకరవ్గం 51

**ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాల గురించిన సమాచారాన్ని అందజేసేందుకు తెలుగు, హిందీ, ఇంగ్లీషు, అస్సామి, బెంగాలి, తమిళం, ఉర్దూ, మరాఠీ, గుజరాతీ, మళయాళం, పంజాబీ, కన్నడ, ఒడియా భాషలలో వెలువడుతున్న మాసపత్రిక.**

**యోజన (తెలుగు) చందా వివరాలు**

**1 సంవత్సరానికి - రూ. 100/- 2 సంవత్సరాలకు - రూ. 180/- 3 సంవత్సరాలకు - రూ. 250/-**

**మరిన్ని వివరాలకోసం : 040-23310162**

**చందాను మనియార్డరు/డి.డి. ద్వారా పంపవలసిన చిరునామా :** ఎడిటర్, యోజన (తెలుగు), 10–2–1, ఎఫ్‌డిసి కాంప్లెక్స్, మహావీర్ హాస్పిటల్ ఎదురుగా, ఏ.సి. గార్డ్స్, హైదరాబాద్ – 500 028 ఫోన్ : 23315288, 23314823

యోజనలో ప్రచురించిన వ్యాసాలలో వ్యక్తపరచిన భావాలు ఆయా రచయితలవే. వారు పనిచేస్తున్న సంస్థలు, ప్రభుత్వ అభిప్రాయాలను అవి ప్రతిబింబించవు.
యోజనలో ప్రచురించే ప్రకటనలలోని అంశాలు ఆయా సంస్థలు వారి ప్రతినిధులకు చెందినవి. ప్రకటన పాఠం/సారాంశం మూలంగా ఎదురయ్యే ఎటువంటి పర్యవసానాలకు యోజన బాధ్యత వహించదు

# యోజన


చీఫ్ ఎడిటర్ డెస్క్

## కూలి - రైతు - యజమాని

మనదేశంలో వ్యవసాయమనేది ఒక సంఘర్షణతో కూడిన వృత్తి. వ్యవసాయం, సంబంధిత రంగాల అభివృద్ధిని గూర్చి మాట్లాడేటపుడు ఇతర రంగాల అభివృద్ధితో పోలికవస్తే, అనేక జవాబులేని ప్రశ్నలుఎదురౌతున్నాయి. అదే సమయంలో యథార్థంగా ప్రజలను వేధిస్తున్న సౌకర్యాలలోను వెనుకబాటుతనం, ఆరోగ్యం విద్య వంటి ప్రాథమిక సౌకర్యాల కొరత వ్యవసాయం నుండి నగరాలకు ఇతర వృత్తులకు వలస వంటి అనేక సమస్యలు విధాన నిర్ణేతలకు సవాలుగా నిలుస్తున్నాయి.

దేశంలోని ప్రజలందరి సంక్షేమాన్ని నిర్ణయించే కారకాలలో వ్యవసాయం ప్రధానమైనదని అనడంలో సందేహం లేదు. మన ఆర్థిక వ్యవస్థలోని ఉపాధి అవకాశాలు నేటికీ సగానికి పైగా వ్యవసాయాధారవే! గ్రామీణ ప్రాంతాల్లో 2011 జనాభాలెక్కల అంచనాల ప్రకారం 70శాతం పైగా ప్రజలకు జీవనోపాధి వ్యవసాయమే! అయినప్పటికీ 1950-51లో స్థూలదేశీయోత్పత్తిలో 51శాతం ఉన్న వ్యవసాయ రంగంవాటా 2012-13 నాటికి 13.7శాతానికి తగ్గింది. సమాజంలోని వివిధ వర్గాల మధ్య అసమాన ఆదాయ పంపిణీయే దీనికి కారణం. ఇటువంటి అంశాలనన్నింటినీ మదిస్తే కాని వ్యవసాయ రంగ భవిష్యత్ చిత్రపటం ఒక రూపుకు రాదు.

వ్యవసాయేతర రంగాలతో పోలిస్తే వ్యవసాయ రంగంలో అభివృద్ధిఎప్పుడూ రెండింతలుగా ఉంటున్నది కనుక దేశంలోని పేదరిక నిర్మూలన ప్రణాళికలో వ్యవసాయాభివృద్ధి అత్యంత కీలకమైనది. అయితే మనదేశ వ్యవసాయ రంగంలో ఇంకా చేయాల్సింది ఎంతో ఉంది. అలాగని మన వ్యవసాయ వృద్ధిరేటు గుణాత్మకంగానే ఉన్నది. 1951-52 నుండి 1965-66 సంవత్సరాల మధ్య ఒకటిన్నర దశాబ్దాకాలంలో 2.15శాతంగా ఉన్న వ్యవసాయ వృద్ధిరేటు 2005-06 నుండి 2011-12 మధ్య కాలానికి 3.89శాతానికి పెరిగింది. అయినప్పటికీ మిగతా రంగాల వృద్ధిరేటుతో పోలిస్తే వెనుకబడే ఉంది. ఈ విధంగా వ్యవసాయ వృద్ధిరేటు మంద గమనానికి రాయితీయేతర పెట్టుబడులలో తగ్గుదలే కారణం. దీనితోపాటు అనేక ఇతర సంబంధిత అంశాలు కూడా పంటల లాభదాయకతను దెబ్బ తీసాయి. రాయితీలకు అధికమొత్తాలు వెచ్చించడమే దీనికి కారణం అయితే ఈ ధోరణిని కొంతవరకు తొమ్మిదవ పంచవర్ష ప్రణాళిక కాలంలో నియంత్రించగలిగాం. పదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో 13.9శాతంగా ఉన్న స్థూల పెట్టుబడి కేటాయింపు 11వ ప్రణాళిక కాలానికి 19శాతానికి పెరిగింది.




అయితే ఇతర రంగాలతో సమానంగా వ్యవసాయ రంగం వర్ధిల్లాలంటే ఆర్థికేతర అంశాలపై కూడా దృష్టిపెట్టాలి. దీనిపై దేశవ్యాప్తంగా చర్చ ఇంకా కొనసాగుతూనే ఉంది. అయితే వ్యవసాయ రంగ భవిష్యత్తు కార్పోరేట్ వ్యవసాయం లేదా దున్నేవాడిదే భూమి అంశంమీదనే ఆధారపడి ఉందా అనేది చెప్పడం కష్టం. వ్యవసాయ రంగంలో సంక్షోభాన్ని నేటి సామాజిక సమస్యలను మరింత లోతుగా అధ్యయనం చేస్తే మనకు కొన్ని సమస్యలకు పరిష్కారాలు దొరకవచ్చు. డేనియల్ థార్నర్ ప్రతిపాదించిన కూలి రైతు యజమాని వర్గీకరణ కొంత ప్రాధాన్యాన్ని కోల్పోయి ఉండవచ్చు కానీ వ్యవసాయ ఆర్థికతను కొంత అర్థం చేసుకోవాలంటే ఈ వర్గీకరణ చాలా వరకు ఉపయోగపడుతుంది.

# భారత్‌లో వ్యవసాయ వృద్ధికి పెట్టుబడులతో ఉత్తేజం

దేశీయ స్థూల ఉత్పత్తి (జీడీపీ) వృద్ధిలో వ్యవసాయ రంగ భాగస్వామ్యం అత్యంత కీలకం. పేదరికాన్ని తగ్గించే కృషిలో ఇతర రంగాలద్వారా నమోదయ్యే జీడీపీ వృద్ధికన్నా వ్యవసాయ రంగ భాగస్వామ్యం కనీసం రెండు రెట్లు ప్రభావవంతమైనది. కాబట్టే వ్యవసాయ రంగ వృద్ధికి పెట్టుబడులతో ఉత్తేజమివ్వడం జీడీపీ వృద్ధికి కీలకమని వివిధ పరిశోధనలు కూడా స్పష్టం చేస్తున్నాయి (ప్రపంచ అభివృద్ధి నివేదిక, 2008). ఈ ఒక్క కోణంనుంచి చూసినా వ్యవసాయ రంగం పాత్ర మునుపటికన్నా మెరుగుపడితేనే భారత వృద్ధి నమూనా సమగ్రతా స్వప్నం సాకారం కాగలదు. **నిర్దిష్ట సమూహం, కులం లేదా వర్గం ఆధారంగా ప్రత్యేక రాయితీలు కల్పించడంద్వారా సమగ్రత సాధించాలనే నమూనాలన్నింటికన్నా వ్యవసాయాభివృద్ధి నమూనా కచ్చితంగా శ్రేష్టమైనది.** మరి వ్యవసాయ రంగంలో వృద్ధి శాతం ఏ మేరకు అవసరం? దేశం నుంచి వీలైనంత త్వరగా పేదరికం తొలగిపోవాలంటే ఎంతమేరకైతే హేతుబద్ధంగా ఉంటుంది?... వచ్చే పదేళ్లలో ఏటా 5 శాతం వృద్ధి సాధించగల సామర్థ్యం భారత వ్యవసాయ రంగానికి ఉందన్నదే ఈ ప్రశ్నలన్నిటికీ మా సమాధానం. అయితే, పేదరికంతోపాటు ఆకలి, పౌష్టికాహార లోపం తదితరాలను పారదోలగల వ్యవసాయ రంగ వృద్ధికి సాహసోపేత విధాన నిర్ణయాలు తీసుకోగలిగితేనే ఇది సాధ్యం.

**1991 సంస్కరణల నాటినుంచి వ్యవసాయ వృద్ధి తీరు**

దేశంలో సంస్కరణల యుగం ప్రారంభమైన నాటి (1991-92) నుంచి ఇప్పటిదాకా (2013-14) వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో నమోదైన సగటు వార్షిక వృద్ధి 3.2 శాతం. ఇటీవలి ప్రణాళికల కాలంలో నిర్దేశించుకున్న 4 శాతం లక్ష్యంకన్నా ఇది ఎంతో తక్కువ. అయితే, వివిధ ప్రణాళికల మధ్య ఈ వృద్ధి రేటు విస్తృతంగా హెచ్చుతగ్గులకు లోనైంది. ఉదాహరణకు ఎనిమిదో పంచవర్ష ప్రణాళిక కాలం (1992-97)లో ఇది ఏకంగా 4.8 శాతానికి దూసుకెళ్లింది. కానీ, తొమ్మిదో ప్రణాళిక కాలం (1997-2002) ప్రారంభానికల్లా తిరోగమనం మొదలై 2.5 శాతం స్థాయికి పడిపోయింది. అలాగే పదో ప్రణాళిక (2002-07)లో ప్రవేశించేసరికి మరింత తగ్గి 2.4 శాతంగా నమోదైంది. మళ్లీ పదకొండో ప్రణాళిక (2007-12) కాలంలో ఒక్కసారిగా 4.1 శాతానికి పెరిగి, పన్నెండో ప్రణాళిక (2012-17) కాలంలోని తొలి రెండేళ్లలో 3 శాతానికి పరిమితమైంది. దశాబ్దాల ప్రాతిపదికన చూస్తే 1990లలో 2.9 శాతం వార్షిక సగటుగా ఉన్న వ్యవసాయ-జీడీపీ 2000 దశాబ్దం (2001-02 నుంచి 2013-14)లో 3.4 శాతానికి పెరిగింది. తద్వారా మొత్తం రెండు దశాబ్దాల్లో వృద్ధి రేటు 3.2 శాతంగా నమోదైంది. ఇక్కడ ముఖ్యంగా గమనించాల్సింది ఏమిటంటే... వ్యవసాయ-జీడీపీలో చలనశీలతను కొలబద్దగా తీసుకున్నపుడు ఈ రెండు దశాబ్దాల కాలంలో మొత్తం జీడీపీతో పోల్చితే ఈ పెరుగుదలలోని వైవిధ్యం నాలుగు రెట్లు ఎక్కువగా ఉంది. వ్యవసాయ రంగంలో పరిశోధన-అభివృద్ధి, నీటిపారుదల పరంగా పెట్టుబడులు మరింత పెంచాల్సిన అవసరాన్ని ఈ పరిస్థితి సూచిస్తోంది. వ్యవసాయ ఉత్పాదకత పెంచడానికి మాత్రమే కాకుండా ఈ రంగ స్థిరత్వానికి ఇదెంతో ముఖ్యం. కానీ... ఈ దిశగా తగుమేర మనం పెట్టుబడులు పెట్టామా? అంటే వాస్తవంగా పెట్టలేదు.

---

**అశోక్ గులాటీ,** అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల పరిశోధన జాతీయ సంస్థలో వ్యవసాయశాఖ ప్రొఫెసర్,
e-mail : agulati115@gmail.com, **సురభి జైన్,** జాతీయ వ్యవసాయ ధరల నిర్ణాయక సంఘం డైరెక్టర్

ఉదాహరణకు 12వ ప్రణాళిక ఆరంభంలో దేశంలోని 337 భారీ, మధ్యతరహా నీటిపారుదల పథకాలకు 4,22,012 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయింపులు అవసరమని సూచనప్రాయంగా తేల్చారు. కానీ, నీటిపారుదల పథకాలకు వార్షిక కేటాయింపులు 20వేల కోట్ల రూపాయలు మించడం లేదు. నీటి వనరుల అభివృద్ధి, వాటిని సవ్యంగా నిర్వహించడం కోసం పెట్టుబడులు పెట్టడంలో నిర్లక్ష్యాన్ని ఈ వాస్తవాలు ఎత్తిచూపుతున్నాయి.

**వ్యవసాయం రంగంలో పెట్టుబడులు-వృద్ధి**

ఏ రంగం అభివృద్ధి అయినా అందులో పెట్టే పెట్టుబడులపై ఆధారపడి ఉండటమన్నది సర్వ సాధారణం. దీంతోపాటు మూలధన ఉత్పాదకత పెరుగుదల నిష్పత్తి (ఐసీవోఆర్), మూలధన సామర్థ్యం కూడా పరిగణనలోకి వస్తాయని ప్రసిద్ధ ఆర్థిక శాస్త్ర నిపుణులు హరోడ్-డోమర్ నమూనా సూచిస్తుంది. దీన్నిబట్టి **వ్యవసాయంలో స్థూల మూలధన కూర్పు (ఏజీసీఎఫ్) అన్నది వ్యవసాయ-జీడీపీ వృద్ధిలో ప్రధాన చోదకం అవుతుంది.** అంటే ప్రభుత్వ, ప్రైవేటు రంగాల నుంచి తగుమేర వాస్తవ పెట్టుబడులు అవసరమన్న మాట. ఈ గణాంకాల ప్రకారం వ్యవసాయ రంగంలో 4 శాతం వృద్ధి సాధించేందుకు ఐసీవోఆర్ 4:1గా ఉండాలని భావిస్తే, మొత్తం వ్యవసాయ-జీడీపీలో పెట్టుబడులు 16 శాతంగా ఉండాలి. కానీ, 1990-91 నుంచి 2007-08 వరకూ ఎక్కువ కాలం జాతీయస్థాయిలో ఏజీసీఎఫ్ ఈ నిష్పత్తికన్నా చాలా తక్కువగా ఉంది. కాబట్టే వ్యవసాయ-జీడీపీ వార్షిక వృద్ధి రేటు 2 లేదా 3 శాతం మధ్య తచ్చాడుతూ ఉండిపోయిందంటే ఆశ్చర్యపడాల్సిన పనిలేదు. అయితే, 9వ ప్రణాళిక (1997-2002) ప్రారంభం నుంచి ఈ ధోరణి వ్యతిరేక దిశలో సాగింది. పదో ప్రణాళిక (2002-07) నాటికి ఏజీసీఎఫ్ నిష్పత్తి 13.9 శాతానికి పెరిగి, పదకొండో ప్రణాళిక (2007-12)నాటికల్లా 19 శాతానికి చేరింది. ఆ విధంగా **గడచిన పదేళ్లలో వ్యవసాయ-జీడీపీ శాతం ప్రకారం ఏజీసీఎఫ్ రెట్టింపుకన్నా ఎక్కువగా నమోదైంది. భారత వ్యవసాయ రంగంలో పెను మార్పులు చోటుచేసుకోవడమే ఇందుకు కారణంగా భావించవచ్చు.** ఇదే పరిస్థితులు కొనసాగితే రానున్న కాలంలో మరింత లాభదాయకతను ఆశించవచ్చు.

**భారత వ్యవసాయ రంగ మొత్తం పెట్టుబడులలో ప్రభుత్వం రంగం వాటా 20 శాతానికి మించకపోగా ప్రైవేటు రంగం నుంచే 80 శాతం వస్తుండటమన్నది ఆసక్తికర వాస్తవం. వ్యవసాయంలో ప్రభుత్వ (దేశీయంసహా), ప్రైవేటు రంగాల స్థూల మూలధన కూర్పు (ఏజీసీఎఫ్) వాటా 1980 దశకంలో దాదాపు సమానంగా ఉండేది. కానీ, 2000 దశకం ఆరంభం నాటికి ప్రభుత్వం రంగంకన్నా ఏజీసీఎఫ్‌లో ప్రైవేటు రంగం వాటా నాలుగు రెట్లు అధికంగా నమోదైంది.** వ్యవసాయంలో ప్రభుత్వ పెట్టుబడులకు ప్రైవేటు పెట్టుబడులు అనుబంధమే అయినా, ప్రోత్సాహకాల రూపకల్పన దిశగా ఎక్కువ ప్రతిస్పందన కనిపిస్తుంది. అంటే 2000 దశకం రెండో అర్ధభాగంలో పంటకు తగిన ప్రతిఫలం లభించడం లేదా గిట్టుబాటు ధరలు వ్యవసాయ రంగ వృద్ధికి ఉత్ప్రేరకంగా ఉపయోగపడ్డాయన్నది స్పష్టమవుతోంది. జాతీయ గణాంక ఖాతాల (ఎన్ఏఎస్) కొలమానం ప్రకారం వ్యవసాయ రంగంలో ప్రభుత్వ పెట్టుబడులన్నవి అత్యధిక శాతం భారీ, మధ్యతరహా నీటిపారుదల పథకాల రూపంలో ఉంటాయన్నది గమనార్హం. పరిశోధన-అభివృద్ధి, గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, విద్యుదీకరణ, విద్య తదితరాలన్నీ ప్రభుత్వ రంగానికి సంబంధించి ఇతర పెట్టుబడి వ్యయాలు. అయితే, వ్యవసాయంలో ప్రభుత్వ పెట్టుబడిపై ఎన్ఏఎస్ పేర్కొన్న లెక్కలను పరిశీలిస్తే వ్యవసాయ రంగ వృద్ధికి ప్రభుత్వ పెట్టుబడులు కీలకమన్న అంశాన్ని తక్కువగానే అంచనా వేసిందనవచ్చు. కానీ, మనం వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకుంటే వ్యవసాయ-జీడీపీలో ఏజీసీఎఫ్ సులభంగా 20 శాతాన్ని దాటిపోతుంది. ఆ ప్రకారం 4:1 ఐసీవోఆర్ నిష్పత్తితో వ్యవసాయ రంగం 5 శాతం వృద్ధిని సాధించాలి. కానీ, ఇంకా 3-4 శాతం సగటు వృద్ధినే నమోదు చేస్తోంది.

పెట్టుబడుల కొరతే కారణం కాకపోతే వ్యవసాయ వృద్ధిని ఇంతగా నిరోధిస్తున్నదేమిటి? ఈ రంగానికి కేటాయిస్తున్న వనరులన్నిటినీ మరింత పెంచాలా? లేదంటే సదరు వనరుల కూర్పును సరిదిద్దాలా? లేకపోతే కార్మికశక్తి కొరత ఫలితంగా ఐసీవోఆర్‌నే 4.5:1 నుంచి 5:1 నిష్పత్తికి మార్చాలా? అలాకాకుంటే ఈ రంగం డిమాండ్ నిరోధకతతో సతమతమవుతోందా? అదీ కాకపోతే 5 శాతం సుస్థిర వార్షిక వృద్ధి సాధించే దిశగా ప్రక్షాళన చేయాల్సిన వ్యవస్థాగత సమస్యలేవైనా ఉన్నాయా? ఉంటే... అవి మార్కెటింగ్‌కు సంబంధించినవై ఉంటాయా? పొలం నుంచి శుద్ధిదాకా విలువ జోడించగల సమర్థ అనుబంధ సంస్థలు మొదలు, పటిష్ఠ చిల్లర వర్తకులదాకా వ్యవస్థీకృత ఏర్పాటును అవి కోరుతున్నాయా?... లోతుగా తరచి చూడాల్సిన ప్రశ్నలలో ఇవి కొన్ని మాత్రమే. కానీ, వ్యవసాయంపై ప్రభుత్వ వ్యయం తీరునూ, వ్యవసాయ-జీడీపీ వృద్ధి దిశగా దాని హేతుబద్ధీకరణలో తీవ్రతను మాత్రమే మనమిక్కడ చూస్తున్నాం.

**వ్యవసాయం రంగంలో ప్రభుత్వ వ్యయం**

దేశీయ స్థూల ఉత్పత్తి (వ్యవసాయం) నిష్పత్తిపరంగా చూస్తే వ్యవసాయంపై మొత్తం ప్రభుత్వ వ్యయం (పెట్టుబడులు, రాయితీలు సహా) గడచిన దశాబ్దంలో దాదాపు రెట్టింపు పెరుగుదల (1993-94లో 8.6 శాతంగా, 2009-10లో 20.6 శాతంగా) కనిపిస్తుంది. ఇది అంతర్జాతీయ ధోరణులతో సమానంగా... బహుశా ఒకింత ఎక్కువగానే ఉన్నట్లు లెక్క. ఆ ప్రకారం చూస్తే ప్రభుత్వ వనరులు వ్యవసాయ రంగానికి సమృద్ధిగా అందుతున్నట్లు అనిపిస్తుంది. కానీ, వ్యయం కూర్పే శాపంగా మారింది. ఎలాగంటే... ప్రభుత్వ పెట్టుబడుల రూపంతో పోలిస్తే రాయితీల రూపంలోనే ఇది ఎక్కువగా ఉంటోంది కాబట్టి. **మొత్తంమీద పెట్టుబడులు 20 శాతానికి పరిమితమవుతుండగా రాయితీలే 80 శాతంగా ఉండటం శాపంగా మారింది.**

**రాయితీలు**

పెట్టుబడి రాయితీలలో ప్రధానమైనవి (అ) ఎరువుల రాయితీ... ఉత్పత్తి వ్యయంకన్నా లేదా దిగుమతి చేసుకున్న ఎరువుల ధరకన్నా తక్కువగా చిల్లర ధరకు అందజేయడం (ఆ) నీటిపారుదల రాయితీ... ఉపరితల సాగునీటి వనరుల బాధ్యత, నిర్వహణ వ్యయంకన్నా తక్కువగా వినియోగ రుసుము వసూలు చేయడం (ఇ) విద్యుత్ రాయితీ... సరఫరా ఖర్చుకన్నా తక్కువ చార్జీలతో విద్యుత్తు అందించడం. ఇవి కాకుండా ఇతరత్రా ఇచ్చేవి చూస్తే, ఆర్థిక సంస్థల నుంచి అప్పులు తెచ్చి, వడ్డీ రాయితీతో రుణ పరపతి కల్పించడం లేదా పూర్తిగా రుణాలనే రద్దు చేయడం వంటివి ఉంటాయి. వీటితోపాటు పంటల బీమాపై రాయితీ, విత్తనాలను రాయితీ ధరకు అందించడం కూడా ఇందులో భాగమే. వీటన్నిటిలో ఎరువులపై రాయితీదే సింహభాగం. ఇటీవలి సంవత్సరాల్లో ఎరువులపై రాయితీ ధోరణి మరింత పెరిగింది. ఎంతగా అంటే... గడచిన పదేళ్లలో ఐదురెట్ల పెరుగుదల నమోదైంది. అంకెల్లో చెబితే... **2001-02లో 12,595 కోట్లుగా ఉన్న ఎరువులపై రాయితీ 2013-14 నాటికి (ప్రస్తుత ధరలరీత్యా) ఏకంగా 67,971 కోట్లకు చేరుకుంది.** కానీ, ఈ నిష్పత్తిపరంగా అదే కాలంలో వ్యవసాయ-జీడీపీ వృద్ధి 2.6 శాతం నుంచి 3.5 శాతానికి మాత్రమే పెరిగింది. దీనికితోడు 2013-14లో ప్రచ్ఛన్న రుణబాధ్యత 30వేల కోట్ల రూపాయల మేర పేరుకుపోయినట్లు భారత ఎరువుల తయారీ సంస్థల సంఘం లెక్కగట్టింది. ఏటికేడు ఎరువుల వాడకం పెరుగుతున్న కారణంగానే రాయితీ భారం కూడా పెరుగుతోంది. అందునా ఎరువుల దిగుమతితోపాటు ఎరువుల ధరలు, వాటి తయారీలో వాడే ముడి పదార్థాల ధరలు అంతర్జాతీయ మార్కెట్‌లో పైపైకి వెళుతుండటం, దేశంలో ఎరువుల ధరలు (ప్రత్యేకించి యూరియా విషయంలో) స్థిరంగా ఉండటం రాయితీల భారం మోయలేనంతగా తయారవ డానికి కారణాలు. **ఇలా రాయితీలు ఇచ్చుకుంటూ పోవడంవల్ల పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాల్లో ఎరువుల వాడకంలో అసమతౌల్యం చోటుచేసుకుని, భూసారం పరిస్థితి దిగజారడమేగాక పర్యావరణ సమతౌల్యాన్నీ ప్రశ్నార్థకం చేస్తోంది.**

పెట్టుబడి రాయితీలకు తోడు జనాభాలో అధికశాతానికి ఆహార ధాన్యాల (ప్రధానంగా గోధుమ, వరి)ను రాయితీ ధరకు అందజేయడం మరింత భారానికి దారితీస్తోంది. సేకరణ, నిల్వ, వివిధ ప్రజా పంపిణీ, సంక్షేమ పథకాల కింద సరఫరా కోసం కేంద్ర ప్రభుత్వం వెచ్చించే ప్రత్యక్ష మూల వ్యయం ఇందులో భాగంగా ఉంటుంది. **గడచిన కొన్నేళ్లలో ఆహార ధాన్యాలపై రాయితీ దాదాపు పదిరెట్లు పెరిగింది. 2001-02లో ఇది 17,494 కోట్ల రూపాయలు కాగా, 2013-14 నాటికి 92వేల కోట్ల రూపాయల (ప్రస్తుత ధరల ప్రకారం) స్థాయికి చేరింది. జాతీయ ఆహార భద్రత చట్టం-2013 అమలులోకి వచ్చిన నేపథ్యంలో ఇది మరింత పెరిగే అవకాశాలున్నాయి. మొత్తంమీద ఎరువుల, ఆహార రాయితీలు 2013-14లో 1.5 లక్షల కోట్ల రూపాయలకు చేరాయి.** దీనితో పోల్చితే వ్యవసాయంలో ప్రభుత్వ పెట్టుబడులు కేవలం 22వేల కోట్ల రూపాయలు... అంటే దాదాపు నాలుగో వంతు మాత్రమే. వ్యవసాయ వృద్ధి, పేదరిక నిర్మూలనకు రాయితీల కల్పన, పెట్టుబడులను విధాన ఉపకరణాలుగా పరిగణించడమే వాటిమధ్య అసమతౌల్యాన్ని ప్రతిబింబిస్తోంది. పెట్టుబడులపై లభించే ఉపాంత (అదనపు) రాబడులకన్నా రాయితీలపై వ్యయం ద్వారా సమకూడే ఫలితం తక్కువైన ఈ పరిస్థితిని అత్యవసరంగా చక్కదిద్దాల్సి ఉంది.

**రాయితీలకన్నా పెట్టుబడులతోనే అదనపు రాబడులు అధికం**

ఆర్థిక అవరోధాలున్నప్పటికీ రాయితీలద్వారా నిధులు

**ఆహార ధాన్యాల ఉత్పత్తి**



దేశంలో ఆహారధాన్యాల ఉత్పత్తి 2013-14 సంవత్సరానికి 264 మిలియన్ టన్నులు దాటవచ్చని అంచనా. మన దేశంలో ఇప్పటి వరకు ఇదే అత్యధిక రికార్డు ఉత్పత్తి . గత సంవత్సరం ఉత్పత్తి 257.13 మిలియన్ టన్నులుగా రికార్డయింది.

కేటాయించడం, పెట్టుబడులు పెంచడం మధ్య రాజీధోరణి సహజం. **పరిమిత కాలానికి, నిర్దిష్ట లక్ష్యాల కోసం మాత్రమే రాయితీలు ఇవ్వడం సమంజసంగా ఉంటుంది.** లేనిపక్షంలో వ్యవసాయ పరిశోధన, నీటిపారుదల, గ్రామీణ రోడ్లు, విద్యుత్ వంటివాటిలో ప్రభుత్వ పెట్టుబడులతో అవి సమానం, సమర్థం కాబోవు. అంతేకాకుండా ఈ రంగాల్లో ప్రభుత్వ పెట్టుబడులకు విఘాతంగా పరిణమిస్తాయి. ఎరువులు, నీరు వంటి పెట్టుబడి రాయితీల వల్ల స్వాభావికంగానే నైతిక విపత్తు వాటిల్లుతుంది. చౌకగా లభిస్తున్న కారణంగా వాటి వినియోగం విపరీతమై జల వనరుల క్షీణతకు దారితీయడమేగాక భూసారం దెబ్బతిని, అస్థిర పర్యావరణ వ్యవస్థకు దారితీస్తుంది. పెట్టుబడులు సత్ఫలితాలివ్వడానికి సమయం పడుతుంది. కానీ, దానివల్ల సుస్థిర, ఇతోధిక వృద్ధి మాత్రం ఖాయం. ప్రత్యేకించి పరిశోధన, అభివృద్ధికి ప్రభుత్వ పెట్టుబడులవల్ల వ్యవసాయ వృద్ధి నమోదవుతుంది. వ్యవసాయోత్పత్తులద్వారా ఆదాయం పెరుగుతుంది. వినియోగదారులకు సరసమైన ధరల్లో ఉత్పత్తులు లభిస్తాయి. వివిధ పరిశోధనలు కూడా ఈ విషయాన్ని నిరూపిస్తున్నాయి. **వ్యవసాయ రంగం వృద్ధి, పేదరిక నిర్మూలన లక్ష్యాలపరంగా చూస్తే... పరిశోధన-అభివృద్ధి, గ్రామీణ రోడ్లు, నీటిపారుదల, చివరకు ఆరోగ్యం, విద్య రంగాలపై పెట్టుబడులవల్ల అదనపు రాబడులకన్నా పెట్టుబడి రాయితీలవల్ల లభించే రాబడులు చాలా తక్కువన్నది సుస్పష్టం.** ఎరువులు, విత్తనాలు, విద్యుత్తు వంటి వ్యవసాయ పెట్టుబడులను రాయితీల రూపంలో ఇచ్చేందుకు ప్రభుత్వ నిధులను కేటాయిస్తే ప్రాథమికంగా అవి వ్యక్తులకే లబ్ధి చేకూరుస్తాయి. తద్వారా సామాజికంగా ప్రజలందరికీ వస్తుసేవలు, ఇతర ప్రయోజనాలు అందించేందుకు అవసరమైన నిధులను లాగేసుకుంటాయి.

**ఇదీ మన ముందున్న మార్గం**

రాయితీలను హేతుబద్ధం చేయాల్సిన అవసరాన్ని ఈ విశ్లేషణ స్పష్టం చేస్తోంది. దీనివల్ల ఉత్తమ, సత్ఫలితాల సాధనకు అవసరమైన పెట్టుబడుల సమీకరణకు బడ్జెట్ మద్దతు లభిస్తుంది. అంతేకాకుండా వనరులు ప్రత్యేకించి ఎరువులు, నీరువంటివి సద్వినియోగ మవుతాయి. పర్యావరణ విధ్వంసాన్ని నియంత్రించడంలోనూ రాయితీల హేతుబద్ధీకరణ దోహదపడుతుంది. **వ్యవసాయ రంగ సబ్సిడీల పరిమాణం అంతకంతకూ పెరిగిపోతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఆర్థికంగా పెనుభారం మోపుతోంది. అలాగే వ్యవసాయంలో పెట్టుబడి రాయితీలు ఎక్కువయ్యేకొద్దీ, వనరుల కేటాయింపు అస్తవ్యస్తమవుతోంది. ఇది ప్రభుత్వ పెట్టుబడులను మింగేయడంతోపాటు పర్యావరణ విధ్వంసానికీ దారితీస్తూ వ్యవసాయ ఉత్పాదకతనూ దెబ్బతీస్తోంది.** మొత్తంమీద వ్యవసాయ వృద్ధి, పేదరిక నిర్మూలన లక్ష్యాల సాధనకు గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన (నీటిపారుదల, రోడ్లు, రవాణా వగైరా..)లో పెట్టుబడులు పెట్టడం కీలకమన్న వాస్తవాన్ని ఈ విశ్లేషణ నిరూపిస్తోంది. దీంతోపాటు మార్కెటింగ్ సౌకర్యాల కల్పన, గ్రామీణ ఆర్థిక పరపతి, పరిశోధన-విస్తరణలపైనా ప్రభుత్వ పెట్టుబడులు అవసరం. ఇటువంటి చర్యలతో రాయితీలు, పెట్టుబడుల మధ్య అసమతౌల్యాన్ని అత్యవసరంగా చక్కదిద్దాలి. అలా చేస్తేనే భారత వ్యవసాయ రంగంలో సుస్థిర వృద్ధి, దేశవ్యాప్తంగా సమ్మిళిత అభివృద్ధి సాధ్యమవుతాయి. పెట్టుబడి రాయితీలను తగ్గించడంద్వారా గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వరంగ వనరులు కలిసివస్తాయి. అప్పుడు సరఫరాలు సత్వరమవుతాయి. ఆదాయాలు పెరుగుతాయి. వ్యవసాయోత్పత్తులకు గిరాకీ హెచ్చుతుంది. కాబట్టి రాయితీలన్నిటికీ నిర్దిష్ట లక్ష్యం విధించడంతోపాటు షరతులతో కూడిన నగదు బదిలీ రూపంలో ఇచ్చే వ్యవస్థకు మనం మారాలి. ఇందుకోసం ఆధార్ కార్డుతో బ్యాంకు ఖాతాల అనుసంధానం వంటి సాంకేతిక పరిజ్ఞానం తోడ్పాటు కూడా ఇప్పుడు అందుబాటులో ఉంది. కాబట్టి లక్షిత లబ్ధిదారులకు నేరుగా, సమర్థంగా రాయితీలను అందించే వీలు కలుగుతుంది.

కేంద్రంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం ఈ సవాలును నెలా ఎదుర్కొంటుంది? రాయితీలను నియంత్రించి, ఫలితాలే ధ్యేయంగా పారదర్శక రీతిలో పెట్టుబడులను పెంచగలదా? వనరులను రాయితీల నుంచి పెట్టుబడులుగా మార్చగల రాజకీయ నైపుణ్యం గలవారు ఇలా చేయగలిగితే చక్కటి ఫలితాలను సాధించగలరు. ప్రస్తుత రాజకీయార్థిక పరిస్థితుల నేపథ్యంలో ఇది కష్టసాధ్యమేమీ కాబోదు. దీనివల్ల వ్యవసాయ రంగ వృద్ధి 5 శాతానికిపైగా నమోదై, పేదరిక నిర్మూలన లక్ష్యం మరింత త్వరగా చేరువవుతుంది. ఒక్కమాటలో చెబితే... దేశవ్యాప్తంగా సర్వజన శ్రేయస్సుకు దోహదం చేస్తుంది. ■

**గమనిక**

**రచయితలకు సూచన :** యోజన మాసపత్రికకు వ్యాసాలు రాసేవారు తమ వ్యాసాల సాఫ్ట్‌కాపీని పేజీమేకర్ 6.5, అను 6.0 ఫాంట్‌లలో టైప్ చేసి పంపుతూ, వ్రాత ప్రతిని కూడా తప్పనిసరిగా హామీపత్రంతో జతచేసి పంపాలి. హామీ పత్రంలో ఇది తమ స్వంత రచన అనీ, దేనికీ అనువాదము /అనుసరణ కాదని మాత్రమే కాక, ఈ వ్యాసాన్ని మరే పత్రికకు పంపలేదు / పుస్తకంగా ముద్రించలేదు అని కూడా పేర్కొనాలి.

ప్రచురణను నోచుకోని వ్యాసాలు తిరిగి పంపబడవు. ఈ విషయంలో ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు. రచయితలు గమనించగలరు. – *సీనియర్ ఎడిటర్*

# భారతీయ వ్యవసాయవిధానం - సమీక్ష

కాలానుగుణంగా భారతీయ వ్యవసాయ విధానంలో వచ్చిన పరిణామాలు, వ్యవసాయరంగ పురోభివృద్ధిపై దాని ప్రభావాన్ని ఈ వ్యాసంలో పరిశీలిద్దాం. ముందుగా విశ్లేషణ రూపకల్పన అందించి, తరువాత విధానాల పరిణామక్రమం, వృద్ధి పనితీరును సవివరంగా చర్చిద్దాం.

అభివృద్ధి క్రమంలో వ్యవసాయరంగం పాత్ర, వ్యవసాయ వృద్ధిని ప్రభావితం చేసే కారకాలను అనుసరించి భారతీయ వ్యవసాయ విధానంలో పరిణామాలను మనం విశ్లేషించవచ్చు. దేశ అభివృద్ధి నిర్మాణంలో వ్యవసాయం ముఖ్యంగా మూడు విధాలైన సేవలందిస్తుంది. అవి 1) దేశ ఆర్థిక నిర్మాణంలో ఇతర రంగాలకు అవసరమైన ముందస్తు మిగులు ఉత్పత్తిని అందించడం 2) పారిశ్రామిక రంగానికి వేతన వనరులను సమకూర్చడం 3) వృద్ధికి దోహదపడేలా పురోగామి అనుసంధానం (ఫార్వర్డ్ లింకేజ్) ద్వారా పారిశ్రామి రంగ అవసరాలకు ఉత్పాదకాలను సమకూర్చడం, తిరిగి పారిశ్రామిక ఉత్పాదకతను (బ్యాక్‌వర్డ్ లింకేజ్) వ్యవసాయవృద్ధికి అనుసంధానించడం. ఇందులో మొదటి, మూడవ విధులు సక్రమంగా నిర్వహించాలంటే మొత్తంగా బలీయమైన వ్యవసాయ వృద్ధి అవసరం అవుతుంది. ఇక రెండవ విధమైన సేవలకు సరిపడా ఆహార సరఫరా ఉండాలి. అందుకే నిలకడైన ఆర్థిక వృద్ధి సాధనలో మొత్తంగా వ్యవసాయ రంగ పురోభివృద్ధి, మెరుగైన ఆహారోత్పత్తి సాధన ఈ రెండూ విడదీయరాని అంశాలు.

వ్యవసాయాభివృద్ధిని ప్రభావితం చేసే అంశాలను ముఖ్యంగా ఈ కింది విధంగా స్థూలంగా వర్గీకరించవచ్చు. అవి ప్రకృతిసిద్ధమైన (వాతావారణం), సాంకేతిక, ఆర్థిక, సంస్థాగత, విధానపరమైన అంశాలు! వ్యవసాయ పురోభివృద్ధి ఈ అంశాల పనితీరుపైనే ఆధారపడి ఉంది. ప్రకృతిపరంగా చూస్తే భూసారం, వర్షపాతం, శీతోష్ణస్థితి తదితర కారకాలు వ్యవసాయాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. సాంకేతిక కారకాల విషయానికి వస్తే విత్తనాలు, యంత్రీకరణ, తెగుళ్ల నుంచి రక్షణ, ఎరువుల ఉత్పాదకతకు తగిన సాంకేతిక పరిజ్ఞానం లభ్యత వంటి అంశాలున్నాయి. ఇక మూడో విధమైన కారకాలు పరిశీలిస్తే అవి ప్రధానంగా ఆర్థికపరమైనవి. వ్యవసాయంలో లాభదాయకత, ఇతర రంగాల ప్రభావం ఇందులో ప్రైవేటు పెట్టుబడులను నిర్దేశిస్తాయి. ఇక వ్యవసాయరంగంలోనూ అంతర్గతంగా ఈ లాభదాయకత అంశమే పంటల విస్తీర్ణం, ఇతర వనరుల కేటాయింపును ప్రభావితం చేస్తుంటుంది. ఇక నాలుగోది..అతి ముఖ్యమైనది ఎవరూ పెద్దగా దృష్టి పెట్టని అంశం వ్యవస్థాపరమైనది. అది లాంఛనప్రాయంగానూ (చట్టపరంగా రూపకల్పన చేయబడినవి డి.జ్యూర్), స్వాభావికమైన (డిఫ్యాక్టో) సూత్రాల రూపంలో వ్యవస్థలో భాగంగా ఉండి ఆర్థిక కారకాల పంపకాలను నిర్దేశిస్తుంటుంది. ఉదాహరణకు భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) ఆహార ధాన్యాల సేకరణ కార్యకలాపాలు చేపడుతుంటే...గ్రామ స్థాయిలో వడ్డీవ్యాపారి రైతులకు అవసరమైన రుణ సదుపాయాన్ని అందిస్తుంటాడు. ఈ రెండు అంశాలు లాంఛన, స్వాభావిక వ్యవస్థాపరమైన వాస్తవాలకు నిదర్శనాలు. క్షేత్రస్థాయిలో ఇలాంటి సంస్థాగత ఏర్పాట్లే వ్యవసాయంలో లావాదేవీల వ్యయాలను నిర్దేశిస్తుంటాయి.

ఈ చిట్టచివరి అంశం ప్రభుత్వ విధానాలతో ముడిపడి, మిగిలిన మూడు అంశాలను ప్రభావితం చేస్తుంది. అదెలా అంటే ఉదాహరణకు గ్రామీణ రహదారులు, గ్రామీణ విద్యుద్దీకరణ, మార్కెట్లు వంటి సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తే...అది వ్యవసాయ రంగానికి ఎంతో ప్రోత్సాహకరంగా మారి దానిని మరింత లాభదాయకం చేస్తుంది. కౌలు చట్టాలను సరళీకరిస్తే

సి.ఎస్.సి.శేఖర్
అసోసియేట్ ప్రొఫెసర్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్ గ్రోత్, న్యూఢిల్లీ. e-mail : csekhar@iegindia.org

భూమిని కౌలుకివ్వడం మరింత సులభతరం అవడంతో పాటు బీడు భూములను సాగులోకి తేవడానికి దోహదం చేస్తుంది. ఇలా సాగు విస్తీర్ణం పెరిగి, మరిన్ని సాంకేతిక వనరులు ఈ రంగంలో ప్రవేశించి వ్యవసాయాన్ని పరిపుష్టం చేస్తాయి. దీనికి తోడు వ్యవసాయ పరిశోధన, అభివృద్ధికి పెట్టుబడుల పెంపు కూడా వ్యవసాయ పురోభివృద్ధికి దోహదం చేస్తాయి. ఈ విధంగా వ్యవసాయ వృద్ధికి ప్రకృతిపరమైన కారణాలు తప్ప మిగిలిన అన్ని అంశాల్లో ప్రభుత్వ విధానాలే అత్యంత ప్రభావశీలమైనవి.

**గడచిన ఆరు దశాబ్దాల్లో వ్యవసాయం తీరుతెన్నులు**

దేశంలో వ్యవసాయ విధానం పరిణామక్రమాన్ని స్థూలంగా ఐదు దశలుగా పేర్కొనవచ్చు. మొదటి దశ 1951 నుంచి 65 కాలంలో పరిశ్రమలకు అధిక ప్రాధాన్యం ఇచ్చి వ్యవసాయంపై పరిమితంగా దృష్టిపెట్టారు. రెండో దశ (1966–81)లో దేశంలో హరిత విప్లవం (సంకర జాతిరకం సాంకేతికత) పెద్ద ఎత్తున ప్రవేశపెట్టి అమలుపరిచారు. ఈ కాలంలో అవసరమైన సాంకేతికతలు, ప్రభుత్వ విధానాలు, పటిష్టమైన సంస్థాగత నిర్మాణాలతో దేశం ఆహారభద్రతను సాధించగలిగింది.

రెండో దశ (1966–80)లో 1960ల నాటి ఆహార సంక్షోభం, తదనంతర కాలంలో యుఎస్ఏ నుంచి పీఎల్–480 ఆహార సరఫరాల్లో ఆటంకాలు ఏర్పడడం వంటి కారణాలతో ఆహారోత్పాదనలో స్వయంసమృద్ధి సాధనకు ప్రభుత్వ విధాన ప్రణాళికలో పెద్ద పీట వేశారు. త్వరితగతిన ఆహారోత్పత్తి పెంచడం లక్ష్యంగా చేసుకోవడంతో దేశంలో నీటిపారుదల సదుపాయం కలిగి వ్యవసాయోత్పాదనకు అధిక సామర్థ్యం గల ప్రాంతాలపై దృష్టి నిలిపారు. నీటిపారుదల, ఎరువులు, విద్యుచ్ఛక్తి, రుణాలకు సబ్సిడీలు లభించాయి. ఉత్పాదకత పెంపును ప్రోత్సహించడానికి వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) ప్రకటించడం కూడా మొదలైంది. అంతేకాకుండా రైతు పండించిన పంటకు స్థిరమైన మార్కెట్ కల్పించడానికి, పేదలకు పౌర సరఫరా వ్యవస్థ (పీడీఎస్) ద్వారా ఆహార ధాన్యాల పంపిణీని ఉద్దేశించి ప్రభుత్వ సంస్థల తోడ్పాటుతో ఆహారధాన్యాల సేకరణ కూడా ప్రభుత్వం చేపట్టింది. దేశీయోత్పత్తికి ప్రోత్సాహకాలు అందించడం, మరోవైపు ఆహారధాన్యాల వాణిజ్యంపై కఠినమైన నియంత్రణ అమలైంది. సీఏసీపీగా ప్రసిద్ధమైన వ్యవసాయ ధర కమిషన్ (ఏపీసీ), భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ), నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఎన్‌డీడీబీ) వంటి ప్రతిష్టాత్మక సంస్థలను ఈకాలంలోనే ఏర్పాటు చేశారు. ఇదేసమయంలో వ్యవసాయ పరిశోధన, అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు వెచ్చించారు. ఇటువంటి విధాన పరమైన చర్యలు ఆహారోత్పాదనలో భారత్ స్వయం సమృద్ధిని సాధించడానికి దోహదపడడంతో పాటు క్షీర ఉత్పాదనలోనూ, చక్కెర ఉత్పత్తిలోనూ గొప్ప విజయాలు సాధించేలా చేశాయి. ఈ కాలంలో దేశానికి ఒనగూరిన వృద్ధికి ముఖ్యంగా వ్యవసాయోత్పాదనలో పెరుగుదలే ప్రధాన కారణం.

ఈ డిమాండ్ –సరఫరా–సంస్థాగత నిర్మాణాలతో 1960 దశకం మధ్యకాలంలో మొదలైన విధానపరమైన చర్యలు 1990 వరకూ స్వల్పమైన మార్పులతో యథాతథంగా కొనసాగాయి. ఈ విధానం మిశ్రమ ఫలితాలిచ్చింది. సరఫరాకు సంబంధించిన విధానం మెరుగైన వ్యవసాయ వృద్ధిని అందించి ఆహారోత్పాదనలో స్వయంసమృద్ధికి బాటలు వేసింది. అయితే లభించిన వృద్ధి అంతా కొన్ని ప్రాంతాలకే పరిమితం కావడం అభివృద్ధిలో ప్రాంతీయ అసమానతలకు బీజం వేసింది. వినియోగ విధానం ద్వారా దేశంలో పెద్ద ఎత్తున ఆహార నిల్వలకు చోటు కల్పించడానికి తోడు జనాభాలో అత్యధికశాతం మందికి స్థిరంగా పీడీఎస్ ద్వారా చౌక ధరల్లో ఆహారధాన్యాల పంపిణీకి వీలైంది. ఈ విధానాలు సాధించిన గొప్ప విజయం ఏమిటంటే...దేశంలో ప్రకృతి పరమైన విపత్తుల కారణంగానూ, లేదా మానవ వైఫల్యం (ఆహార పంపిణీ వ్యవస్థ వైఫల్యం) ద్వారా తలెత్తే కరువుకాటకాలను పూర్తిగా పారద్రోలడం.

మూడో దశలో (1981–1991)లో దేశంలోని వాయువ్య ప్రాంతం మినహా అన్ని ప్రాంతాలు సంకరజాతి రకం సాంకేతికతల (హరిత విప్లవం)కు దృష్టాంతంగా నిలిచాయి. ఈ కాలం దేశ వ్యవసాయ రంగంలో సువర్ణాధ్యాయం. వ్యవసాయోత్పాదనల్లో ప్రాంతీయ అసమానతలను అధిగమించి మరీ వృద్ధిని సాధించిన సమయమిది. ఆహార స్వయం సమృద్ధి లక్ష్యం పూర్తి కాగానే దేశం నూనెగింజలు, పప్పుధాన్యాల ఉత్పత్తి పెంపుపై దృష్టి నిలిపింది. 1986లో టెక్నాలజీ మిషన్ ఇన్ ఆయిల్ సీడ్స్ అండ్ పల్సస్ (టీఎంఓపీ) ప్రారంభమైంది. ఈ విధాన నిర్ణయం నూనెగింజల ఉత్పత్తిలో భారీ పెరుగుదలకు దారి తీసింది. అయితే ఈ పెరుగుదలకు వనరుల అసమర్థ వినియోగం కారణంగా భారీ మూల్యమే చెల్లించాల్సి వచ్చింది. ప్రధాన నూనెగింజల ఉత్పాదనకు సంబంధించి వనరుల వ్యయ శాతం మించిపోవడమే దీనికి నిదర్శనం. ఏదిఏమైనా ఈ కాలంలో ఆహార ధాన్యాల ఉత్పత్తిలో పెరుగుదల కొనసాగింది. ఆహారధాన్యాల వాణిజ్యంపై నియంత్రణ, పౌర సరఫరా వ్యవస్థ నిరాటంకంగా కొనసాగింది.

నాలుగో దశ (1992–2004) 1991లో ప్రారంభమైన స్థూల ఆర్థిక సంస్కరణలను చవిచూసింది. 1994లో వంటనూనెల దిగుమతుల సరళీకరణ ప్రారంభమైంది. ఈ దశను 1992 నుంచి 1997, మరియు 1997 నుంచి 2004 అనే మరో రెండు ఉప

దశలుగా వర్గీకరించవచ్చు. మొదటి ఉపదశలో స్థూల ఆర్థిక సంస్కరణల ప్రభావం వ్యవసాయరంగంపై పడింది. రెండో ఉపదశలో పెట్టుబడులు క్షీణించడం, వ్యవసాయ లాభదాయకత తగ్గుముఖం పట్టడం కారణంగా వ్యవసాయ వృద్ధి భారీగా క్షీణించింది. ఉత్పాదక రంగానికి రక్షణలను క్రమేపీ తగ్గించడం, ఎక్స్ఛేంజి రేట్ల సవరణ వంటి ఆర్థిక సంస్కరణల కారణంగానే ఈ దుస్థితి తలెత్తింది. పారిశ్రామిక ఉత్పత్తులపై అత్యధికంగా 300 శాతం ఉన్న టారిఫ్‌లు (1991-92) నుంచి 30శాతానికి (2002) పడిపోయాయి. అదేవిధంగా 1991-92లో దాదాపు అన్ని రకాల ఉత్పత్తులపై దిగుమతి నియంత్రణలు ఉపసంహరించడం జరిగింది. ఈ నిర్మాణాత్మక సవరణల కారణంగా ప్రభావితమైన వాటిలో వ్యవసాయ వాణిజ్య ఒప్పందాలు (టర్మ్స్ ఆఫ్ ట్రేడ్ టీఓటీ) మెరుగుదల కూడా ఒకటి. 1990 నుంచి ఈ కాలమంతా టీఓటీ సూచి (1990-91=100)కి పైగానే ఉంది (అగ్రికల్చరల్ స్టాటిస్టిక్స్ ఎట్ ఏ గ్లాన్స్,2011). తత్ఫలితంగా 1990-91లో రూ.11424 కోట్లు (1993-94 ధరల ప్రకారం), వ్యవసాయంలో ప్రైవేటు రంగ మూలధన పెట్టుబడులు (జీసీఎఫ్ఏ) 2000-01 నాటికి రూ.14931 కోట్లకు పెరిగాయి. 90లలో వృద్ధి రేటు (2.5శాతం), 80 వ దశకంలో వృద్ధి రేటు (2శాతం) కంటే అధికంగా ఉంది. టీఓటీలో మెరుగుదల ప్రైవేటు పెట్టుబడుల రూపంలో వ్యవసాయానికి స్వల్పస్థాయిలో సకారాత్మక ప్రభావం చూపినప్పటికీ, ద్రవ్యలోటు భారీగా పెరగడంతో ఈ రంగంలో ప్రభుత్వ పెట్టుబడులు సన్నగిల్లడానికి కారణమైంది. 1981-82లో రూ.7130 కోట్లుగా ఉన్న ప్రభుత్వ పెట్టుబడి 1990-91 నాటికి 4992 కోట్లకు, తరువాత 2000-01 నాటికి మరింతగా రూ.4520 కోట్లకు పడిపోయింది. దాని ఫలితంగా నీటిపారుదల, గ్రామీణ విద్యుద్దీకరణ, రహదారులు, మార్కెట్లు వంటి మౌలిక వసతుల కల్పనకు విఘాతం ఏర్పడింది. ఇది 1990 దశకంలో వ్యవసాయ రంగ పరిస్థితిని దయనీయంగా మార్చింది. ఈ కాలంలో (1991-92 నుంచి 2001-02) వ్యవసాయంలో సరాసరి స్థూల దేశీయోత్పత్తి వృద్ధి రేటు 3.1 శాతానికి పడిపోయింది. 1980లలో ఈ రేటు 3.5శాతంగా ఉండేది (చూడండి టేబుల్1). ప్రధాన పంటల వార్షిక వృద్ధి రేటు కూడా 3.19 శాతం (80వ దశకం) నుంచి 2.28శాతానికి (90వ దశకం) పడిపోయింది.

వ్యవసాయ రంగంపై ఈ నిర్లక్ష్యం 1990 దశకం చివరి నాటికి సంక్షోభంగా మారింది. హరిత విప్లవానికి ముందు (మొదటి దశ) సరాసరి వ్యవసాయ వృద్ధి రేటు 2.1శాతంగా ఉండగా, తరువాత రెండు దశల్లో 3శాతం, 3.5శాతానికి పరుగులు తీసింది. కానీ 1997-2004 మధ్యకాలంలో ఈ వృద్ధి దారుణంగా 2.2శాతానికి పడిపోయింది. అంటే హరిత విప్లవం ముందు దశకు దాదాపు సమానం. ఇదే సమయంలో వ్యవసాయేతర రంగాలు జీడీపీలో ఏడుశాతం వార్షిక వృద్ధి సాధించాయి. ఇది దేశంలో వివిధ రంగాల నడుమ వ్యత్యాసాలకు దారితీసింది. వ్యవసాయ రంగం మంద గమనానికి ప్రధానంగా ప్రభుత్వ నిధుల వెచ్చింపు తగ్గడం, ఉత్పాదక వనరుల వినియోగం తగ్గుముఖం పట్టడం, దీనికితోడు చాలా వరకు పంటలు నష్టాలు మిగల్చడం వంటి కారణాలున్నాయి. ఇలా ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడులు, ఉత్పాదక వనరుల పరస్పర పూరక విధానం చివరకు సంక్షోభానికి దారి తీసింది.

**వ్యవసాయ స్థూల జాతీయోత్పత్తి, ఉత్పాదక వ్యయం ప్రాతిపదికన సరాసరి వృద్ధి**

| | | | | |
|---|---|---|---|---|
| 1951-52 నుంచి 1965-66 | 2.15 | 5.25 | 3.58 | 3.16 |
| 1966-67 నుంచి 1980-81 | 3.03 | 7.59 | 3.66 | 3.88 |
| 1981-82 నుంచి 1991-92 | 3.45 | 5.15 | 5.04 | 2.43 |
| 1992-93 నుంచి 2004-05 | 3.14 | 3.99 | 6.18 | 1.43 |
| 2005-06 నుంచి 2011-12 | 3.89 | 2.42 | 8.46 | 1.42 |

(ఎకనామిక్ సర్వే 2012-13 ఆధారంగా)

అయితే భారత వ్యవసాయ విధానాల్లో ఇంతవరకూ మేలైందని ఏదని చెప్పుకోవచ్చు? మొత్తంగా వ్యవసాయ విధానం పనితీరు నిస్సందేహంగా సమర్థంగానే ఉంది. ఆహారధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. 1951 నాటికి నికరంగా దిగుమతిదారుగా ఉన్న దేశం 2013 నాటికి నికర ఎగుమతిదారుగా మారింది. నీటిపారుదల సదుపాయం 11 శాతం (నికర సాగు విస్తీర్ణాన్ని బట్టి) నుంచి 45శాతానికి ఈ కాలంలో పెరిగింది. ఎరువుల వినియోగం కూడా హెక్టారుకు 141 కిలోల నామమాత్రపు స్థాయి నుంచి గణనీయంగా పెరిగింది. **60 దశకానికి ముందు ప్రధానంగా సాగు విస్తీర్ణం పెరగడమే ఉత్పత్తి పెంపునకు కారణం. హరితవిప్లవం తరువాత అన్ని పంటలకు ఉత్పాదక శక్తి గణనీయంగా పెరిగింది. అన్నింటికి మించి ఆహార సంక్షోభం నుంచి దేశాన్ని గట్టెక్కించడం సాధించిన గొప్ప విజయం.**

ఇక వైఫల్యాల విషయానికి వస్తే విద్యుత్, ఎరువులు, ఆహార సబ్సిడీలు బాగా పెరిగిపోయి, వ్యవసాయానికి సంబంధించి ప్రభుత్వ వ్యయం సన్నగిల్లడానికి కారణమైంది. దీంతో 1980 తరువాత కాలంలో స్థూలంగా వ్యవసాయరంగ పురోభివృద్ధికి ప్రభుత్వం మరిన్ని పెట్టుబడులు పెట్టగలిగే పరిస్థితి లేకుండా పోయింది. అలాగే క్రమేణా ప్రాంతీయ వ్యత్యాసాలు, వివిధ రంగాల నడుమ అభివృద్ధి వ్యత్యాసాలు మరింత విస్తరించాయి. 1997 తదనంతర కాలంలో వ్యవసాయం నష్టాల సాగునే మిగిల్చుతూ సంక్షోభం ఆవరించింది. ఆహారోత్పత్తిలో స్వయంసమృద్ధిని సాధించి మూడు దశాబ్దాలు గడిచిన తరువాత కూడా

దేశం ఆహారపరంగా సర్వామోద ఆర్థిక అవకాశాలను సాధించలేకపోవడం వృద్ధికి ప్రధాన అవరోధంగా మారింది.

**నాలుగోదశ (2005-13)లో చేపట్టిన సరికొత్త చర్యలు**

వ్యవసాయంలో పెట్టుబడుల కొరతను నివారించడం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతుకు ఆదాయ ఆదరువును కల్పించడం, ఆహారోత్పాదన మరింత పెంచి, జనాభా అంతటికీ ఆహారాన్ని అందించడం... ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం చూపడానికి సమీక్ష కాలం చివరి దశ (2005-13)లో కొంత మేరకు కృషి జరిగింది.

**వ్యవసాయానికి నిధులు వెచ్చించేలా రాష్ట్రాలను ప్రోత్సహించడానికి, రైతులకు చేయూత అందించడానికి (ఎందుకంటే వ్యవసాయం రాష్ట్రాల పరిధిలోని అంశం) రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్‌కేవీవై) అనే పథకానికి 2007లో రూపకల్పన జరిగింది.** తద్వారా వ్యవసాయ రంగంలో వృద్ధిని నిలకడగా ఉంచడానికి, మరింత పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వాలు విధిగా నిధుల కేటాయింపు జరిపేలా తప్పనిసరి చేశారు. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా అట్టడుగు నుంచి దీనికి కృషి జరిగేలా జిల్లాస్థాయిలో వ్యవసాయ ప్రణాళికలను నిర్దేశించారు. ఆర్‌కేవీవీవై నిధులు పొందాలంటే తప్పనిసరిగా రాష్ట్రాలు ఈ లక్ష్యాలు సాధించాల్సి ఉంటుంది. ప్రాథమికంగా ఈ చర్య జీసీఎఫ్‌ఏ వృద్ధి రేటు పెరగడానికి దోహదం చేసింది. ఈ కాలంలో వ్యవసాయ స్థూల దేశీయోత్పత్తి కూడా గుర్తించదగిన విధంగా వృద్ధి నమోదు చేసింది. అయితే జిల్లా వ్యవసాయ ప్రణాళికల ఖరారులో ప్రజల భాగస్వామ్యం నామమాత్రంగానే ఉంది. 11 పంచవర్ష ప్రణాళికలో రెండో ప్రధాన కార్యక్రమం ఆహారోత్పత్తి పెంచడం. దీనికోసం 2007లో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్ (ఎన్‌ఎఫ్‌ఎస్‌ఎం) ప్రారంభించడం జరిగింది. వరి, గోధుమ, పప్పుధాన్యాల ఉత్పత్తిని వరుసగా 10, 8, 2 మిలియన్ల టన్నుల మేరకు పెంచాలనే కనీస లక్ష్యాలను ఉద్దేశించడం జరిగింది. ఈ కార్యక్రమం కూడా హరిత విప్లవం వలే ప్రతి పంటకు కొన్ని జిల్లాలపైనే దృష్టి కేంద్రీకరించింది. నిర్దేశిత లక్ష్యం మేరకు పంటల ఉత్పత్తిని సాధించినట్లు ఫలితాల సరళి తెలుస్తోంది.

ఇక మూడో ప్రధాన కార్యక్రమం నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ (ఎన్‌ఎఫ్‌ఎస్‌ఏ). అందరికీ ఆహారం అందించడానికి ఆర్థిక వనరులు సమకూర్చడం దీని ప్రధాన ఉద్దేశం. ఈ కార్యక్రమం కింద అంత్యోదయ అన్న యోజన (ఏఏవై) లబ్ధిదారులకు ప్రతి నెలా 35 కిలోల ఆహారధాన్యాలు అందించడం, రాష్ట్ర ప్రభుత్వాలు సూచించిన ప్రాధాన్య వర్గాలకు 25 కిలోల చొప్పున బియ్యం/గోధుమలు/తృణధాన్యాలు మూడేళ్లపాటు పంపిణీ చేయాలని నిర్దేశించారు. మొత్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 75 శాతం, పట్టణ ప్రాంతాల్లో 50శాతం వర్తించేలా ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. ఈ కార్యక్రమంలో మరో విశేషం మాతా శిశు సంరక్షణ, నీడలేని వర్గాల సంక్షేమం వంటి అంశాలను చేర్చడం. ఈ కార్యక్రమం అమలుకు కావలసినది... తగినంత దేశీయోత్పత్తిని సాధించడం, ఆహార సేకరణ. ఇది మార్కెట్ ధరలపైనా, ఒకవేళ ఆహార కొరత ఏర్పడితే అది దిగుమతుల టారిఫ్‌లపైనా ప్రభావం చూపే అవకాశం ఉంది. సబ్సిడీల భారం, పౌర సరఫరాల వ్యవస్థ (పీడీఎస్) లోపాలు కూడా ఈ కార్యక్రమానికి ప్రధాన అవరోధాలు.

ప్రస్తుత దేశీయ ఆహారోత్పత్తి, సేకరణ నిల్వలు ఈ పథకం అమలుకు సరిపోతాయని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. సబ్సిడీల భారం కూడా స్వల్పంగా మాత్రమే పెరుగనున్నది. అయితే చాలా రాష్ట్రాల్లో (ఖేరా 2011ఎ, 2011బి) పీడీఎస్ మెరుగుపర్చాల్సిన అవసరాన్ని అధ్యయనాలు నొక్కి చెబుతున్నాయి. గడిచిన కొద్ది కాలంగా కొనసాగుతున్న పప్పుధాన్యాల ధరల ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో పెట్టుకుంటే మార్కెట్ ధరలపై ఆందోళన వస్తవమేనని బోధపడుతుంది. అలాగే ప్రస్తుతం అంతర్జాతీయంగా ఆహారధాన్యాల మార్కెట్లో నెలకొన్న అస్థిర పరిస్థితుల దృష్ట్యా మనం భరించల గల ధరల్లో దిగుమతులు సాధ్యమా అన్నది ప్రశ్నార్థకమే (శేఖర్ 2008). భారత్ వంటి పెద్ద దేశాలకు ఈ అంశం చాలా ప్రధానమైనది.

**వివిధ దశల్లో విధానాలు, ఇతర అంశాల పాత్ర**

మొదటి దశ (1950-1964)లో వ్యవసాయం ప్రధానంగా వాతావరణం, వర్షపాతం వంటి ప్రకృతిసిద్ధమైన కారణాలపై ఆధారపడి ఉండేది. రెండో దశనాటికి (1965-1980) నాటికి అధికోత్పత్తి వంగడాల సృష్టి వంటి సాంకేతిక విజ్ఞానం అందుబాటులోకి రావడంతో విధాన నిర్ణయాలు వ్యవసాయోత్పత్తి పెంచడానికి దోహదం చేశాయి. ప్రభుత్వ పరంగా సీఏసీపీ, ఎఫ్‌సీఐ, ఎన్‌డీడీబీ వంటి సంస్థలను స్థాపించి వ్యవసాయ పురోభివృద్ధికి చేతనైనంత సాయం చేసింది. ఈ కాలంలో సాంకేతిక, ఆర్థిక, సంస్థాగత అంశాలతో విధాన నిర్ణయాల్లో సమర్థమైన మేళవింపు కనిపించింది. ఫలితంగా గణనీయమైన వృద్ధి లభించింది.

ఇక మూడో దశలో సంకరజాతి రకాల సాంకేతికత దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించి నిలకడైన వృద్ధి కొనసాగింది. అయితే ఈ కాలంలో కొత్త సాంకేతిక ఫలాలేమీ లభించలేదు. దీంతో ప్రభుత్వం చేయూతతో వంట నూనెలు, పప్పుదినుసుల వంటి కొన్ని పంటల విషయంలో మాత్రమే వృద్ధి కనిపించింది.

ఉత్పత్తుల సాధనలో ఎటువంటి దక్షత లేకపోవడంతో 1990 మధ్య దశకంలో తిరిగి వంటనూనెలు, పప్పుదినుసులకు ప్రభుత్వ రాయితీలు ఉపసంహరించడంతో వృద్ధి రేటు తిరిగి సన్నగిల్లింది.

అభివృద్ధి ఫలాలు కొన్ని వర్గాలే తన్నుకుపోవడం ఈ కాలంలో మరో ప్రధాన అవరోధం. 1960ల నాటి ప్రాథమిక దశలో ప్రభుత్వ మద్దతుతో లబ్ధిపొంది హరిత విప్లవం సాధించిన ప్రాంతాలు తరువాత కూడా ప్రభుత్వ మద్దతు కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చాయి. దీంతో వనరులన్నీ విద్యుత్, ఎరువులు, నీటి పారుదల, ఆహార సబ్సిడీలకు మళ్లించడంతో కొత్తగా ఈ రంగంలో ప్రభుత్వ పెట్టుబడులకు ఆస్కారం లేకుండా పోయింది. సబ్సిడీలు ప్రభుత్వ వ్యయంపై తలకుమించిన భారంగా మారి 1990ల నాటికి వ్యవసాయ వృద్ధి రేటును దెబ్బతీసింది...ఇదే పరిస్థితి కొనసాగి 1997 నాటికి పూర్తి సంక్షోభంలోకి నెట్టివేసింది.

తదనంతర కాలంలో వ్యవసాయంపై ప్రభుత్వ నిర్లక్ష్యం, ఆహార భద్రతకు సంబంధించిన అంశాలు బాగా చర్చనీయాంశం కావడంతో ప్రభుత్వ విధాన నిర్ణయాలు సరిదిద్దుకోవడానికి వీలు కల్పించింది. ఇందుకు పౌర సమాజం, మీడియా ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడంలో కీలక పాత్ర వహించాయి. ఆర్‌కేవీవీవై, ఎన్‌ఎఫ్ఎస్ఎం, ఎఫ్ఎస్ఏ వంటివి ఈ ఒత్తిడి ఫలితమే. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతును ఆదుకోవడం, మరోవైపు ప్రజలందరికీ ఆహార లభ్యత చేకూర్చడానికి నిర్మాణాత్మక చర్యలను చేపట్టడమే ఈ కార్యక్రమాలన్నింటి ఉద్దేశం.

**ఉపసంహారం**

**సాంకేతిక, ఆర్థిక, సంస్థాగత చర్యల మేళవింపుతో భారత్ ఆహారోత్పత్తిలో స్వయంసమృద్ధి సాధించగలిగింది. అయితే ఆహారధాన్యాల మిగులు సాధించడంలో, వ్యవసాయాన్ని ఇతర రంగాలతో అనుసంధానం చేయడంలో ఇంకా వెనకబడే ఉంది.** వ్యవసాయోత్పాదక సామర్థ్యాన్ని పెంచి, మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో పారిశ్రామికీకరణ, గ్రామీణ కార్మికుల్లో నైపుణ్యం పెంచడం ద్వారా వారిని వ్యవసాయ రంగం నుంచి ఇతర రంగాలకు మళ్లించడానికి ఇంకా విధాన నిర్ణయాల్లో తగు మార్పులు చేపట్టాల్సి ఉంది. రైతులకు ఉత్పత్తి వనరులను, సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత అందుబాటులోకి తేవడం, మార్కెట్ సదుపాయాలు కల్పించడం, రహదారులు, నీటి పారుదల వంటి గ్రామీణ మౌలిక వసతులను మెరుగుపరచడం అవసరం. ఆర్‌కేవీవీవై, ఎన్‌ఎఫ్ఎస్ఎం వంటి కార్యక్రమాల ఫలితాలు సంతృప్తికరంగానే కనిపిస్తున్నాయి. స్వల్పకాలంలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ (ఎన్‌ఎఫ్ఎస్ఏ) ప్రజలకు ఆహార భద్రత కల్పించవచ్చు. కానీ దీర్ఘకాలంలో గ్రామీణుల ఆదాయం పెంచి ప్రజల మనుగడకు భరోసా ఇవ్వగలిగే నిలకడైన విధాన నిర్ణయాలకు రూపకల్పన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ■

**బెస్ట్ ప్రాక్టీసెస్ - మేలైన ఆచరణలు**

# చత్తీస్‌ఘడ్ కారడవుల్లో వెలుగు దివ్వెలు



ఛత్తీస్‌ఘడ్‌లోని అచనక్‌మర్ అటవీ ప్రాంత పులులకు అభయారణ్యం, దట్టమైన అటవీ ప్రాంతం. పగలంతా ప్రజలు, రాత్రిళ్లు జంతువులు తిరుగుతూ ఉంటాయి. ఇరువురికి ఉన్న సామ్యమల్లా అడవిలోను, ఇళ్లలోను కూడా కటిక చీకటి, అయితే ఇటీవల ఈ అభయారణ్యం చివరన ఉన్న బంహని గ్రామంలో వెలుగు విప్లవం ప్రారంభమైంది. క్రమంగా చిన్న బల్బులు, మొబైల్ ఫోనులు, రిఫ్రిజిరేటర్లు వంటివన్నీ ప్రజల వినియోగంలోకి రాసాగాయి. స్థానికంగా గ్రామీణుల ఆరోగ్య అవసరాలను తీరుస్తుండే జనస్వాస్థ్య సహయోగ్ సంస్థ ఉపకరణాలను, సేవలను అందిస్తోంటే, ప్రభుత్వం సౌరవిద్యుత్ ప్లాంట్‌లను నెలకొల్పడం ప్రారంభించింది. ప్రస్తుతం ఈ ప్రాంతంలోని అన్ని గ్రామాల్లోను వీధి దీపాలు, ఇళ్లల్లో అవసరాలకు కూడా సౌరశక్తి ఉపయోగపడుతోంది. ఒక సౌరదీపం మార్కెట్‌లో ఐదు వందలుంటే ఈ సంస్థ ఆరోగ్య కార్యకర్తలకు 250 రూపాయలకు బిలాస్‌పూర్ జిల్లాలోని గ్రామీణులకు కేవలం వందరూపాయలకు గత మూడేళ్లుగా అందచేస్తున్నది. అయితే ఈ దట్టమైన అటవీ ప్రాంతంలో వర్షాకాలంలో మాత్రం రోజుల తరబడి సూర్యుడు కనపడదు కనుక సౌరశక్తి ఉపయోగపడదు. ఇటువంటి చోట్ల ప్రభుత్వ సాధారణ విద్యుత్‌శ్చక్తి ప్లాంటను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఈ ప్రాంతంలోని చిరాయిగూడ ప్రాంతం పచ్చదనంతో కళకళలాడుతుంటోంది. ఉడావుం తెగ ఆదివాసీలు ఇక్కడ నివసిస్తుంటారు. మా ఇంట్లో రెండు సోలార్ లాంతర్లు ఉన్నాయి. వీటితో పిల్లలు చదువులు, రాత్రి వంట, పాములు, క్రూరమృగాల నుంచి రక్షణ ఇపుడు మరింత పెరిగిందని అంటారు స్థానిక గిరిజనుడు ధనీరాం ఎక్కా. గ్రామీణ ప్రాంతాల్లో పర్యావరణ అనుకూల సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందితే మారుమూల ప్రాంతాల వారికి ఎంతో ఉపయోగం.

**చరఖా ఫీచర్స్**

# అత్యాచార నేరం గురించి చట్టం ఏమి చెపుతున్నది?

రాజధాని ఢిల్లీలో నిర్భయ సంఘటన జరిగిన నాటి నుండి మహిళలపై అకృత్యాలకు నిరసనగా మహిళా సంఘాలు, న్యాయస్థానాల్లోనే కాక సమాజంలోని అనేక వర్గాల నుండి తీవ్ర నిరసనలు వెల్లువెత్తాయి. భారతదేశ స్వతంత్ర్యానంతరం ఇదొక మహోజ్వల ఘటన. రేప్ అంటే కేవలం లైంగిక అత్యాచారంగానే కాక బలహీనులపై బలవంతులు చేసే దౌర్జన్యంగా పరిగణిస్తున్నారు.

**కఠినమైన ప్రజాస్పందన – మరణశిక్ష**

అత్యాచార వ్యతిరేక ఆందోళనలో మరణశిక్ష విధించాలనీ, అంగచ్ఛేదన (భౌతికంగా లేదా రసాయనాలతో) చేయించాలని, ఇలాంటి అనేక తీవ్రమైన డిమాండ్లు వెలువడ్డాయి. ప్రజలు ఆవేశంతో, ఆగ్రహంతో ఇలాంటి డిమాండ్లు చేసినప్పటికీ యధార్థంలో దీని వలన ఫలితముండదు. **ఏమంటే మరణశిక్ష అంటే నిందితులు బాధితురాళ్ళను భౌతికంగా నిర్మూలించి ఆధారాలు లేకుండా చేయవచ్చు. అంతేకాక ఇప్పటికీ ఎంతో మంది నిందితులపై మరణ శిక్ష అమలు చేసినప్పటికీ, నేరాల సంఖ్య తగ్గలేదు.** బహుశ అత్యాచారానికి గురైన మహిళకు భవిష్యత్తు ఉండదనీ, ఎవరూ వివాహం చేసుకోడానికి ముందుకు రారనీ, సమాజంలో ఆమె అనేక అవహేళనలకు, అవమానాలకు, బహిష్కారానికి గురికావలసి వస్తుందనీ ఇలాంటి అనేక అనుమానాలతో నేరస్థులకు మరణ శిక్షను డిమాండు చేసి ఉండవచ్చు. దీనికి బదులుగా **బాధిత మహిళలకు భవిష్యత్ భద్రత కల్పించడం మేలు.** అంగచ్ఛేదన డిమాండును పరికిస్తే దీనిని కంటికి కన్ను – పంటికి పన్ను విధాన ఫలితంగా చెప్పవచ్చు. అనగా మధ్య యుగాలనాటి సంస్కృతి, పైగా ఈ శిక్షను కక్షతోను, కుట్రతోను అనుచితంగా అమలు పరిచే అవకాశమున్నది. ఈ శిక్ష ఎలా అమలైనా నిందితులు జీవితాంతం వైకల్యంతో గడుపుతారు. సమాజంలోని కొన్ని వర్గాలవారిని భయభ్రాంతులను చేయడానికి ఈ శిక్షను ప్రయోగించే అవకాశం ఉంది. చాలా సందర్భాలలో అత్యాచారాన్ని గుణపాఠం నేర్పడానికి ఉపయోగిస్తున్నారేగానీ పురుషాంగ ఆయుధంగా చేసే హింస కాదు.

చరిత్రలోని నాజీలు, యూదు జాతిని నిర్మూలించడానికి ఈ అంగచ్ఛేదన శిక్షను అమలు చేసిన సాక్ష్యాలున్నాయి. మన దేశంలో అత్యయిక పరిస్థితి కాలంలో బలవంతపు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు మన జ్ఞాపకాలలో ఇంకా తాజాగానే ఉన్నాయి. అధికారంలో ఉన్నవారికి పాలితుల శరీరాలపై హక్కు ఇస్తే ఎన్ని దారుణమైన నేరాలు జరుగుతాయో ఊహించలేము. పైగా మనుస్మృతి వంటి బ్రాహ్మణవాద సంప్రదాయ గ్రంథాలలో ఉన్నత కులం స్త్రీని మానభంగం చేసిన నిమ్నజాతి పురుషునికి అంగచ్ఛేదన సరైన శిక్ష' అని చెప్పిటువంటి ప్రస్తావనలూ ఉన్నాయి. కులాంతర ప్రేమ వివాహాలలోను, కులకట్టుబాట్లను ఎదిరించినపుడు కుల పంచాయితీలు ఇలాంటి శిక్షలు విధించడం జరుగుతోంది. (ఉదాహరణకు హర్యానాలోని కాప్ పంచాయతీలు).

**రేప్‌కేసుల్లోని రెండు వేళ్ళ పరీక్షనిషేధం**

గత సంవత్సరం నిర్భయ ఆందోళన భారీస్థాయిలో జరిగే వరకు ఆసుపత్రులలో డాక్టర్లు పైపైన జరిపే రెండు వేళ్ళ పరీక్షకు ఎవరూ అభ్యంతరపెట్టలేదు. ఈ విధానంలో వైద్యులు బాధిత మహిళ మర్మాంగంలోకి రెండు వేళ్ళను, ఒక్కొక్కసారి అంతకన్నా ఎక్కువ వేళ్ళను దూర్చి కన్నెపొర ఉన్నదా లేదా అని పరీక్షించేవారు. ఒకవేళ కన్నెపొర

**డా. ప్రతీక్ష బక్షి**
అసిస్టెంట్ ప్రొఫెసర్, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం, ఢిల్లీ. e-mail : pratiksha.baxi@gmail.com

లేనట్లయితే ఆమెను తరచుగా సంభోగంలో పాల్గొనే వ్యక్తిగా నిర్ధారించి కేసును నీరు కార్చడానికి సహాయపడేవారు. **అయితే 2003 సంవత్సరంలో సుప్రీంకోర్టు రేప్‌కేసుల్లో బాధితుల పూర్వ చరిత్ర అనవసరమని నిర్ధారించింది.** ఈ వైద్య పరీక్షపై ప్రభుత్వం 2010లో సంపూర్ణ నిషేధం విధించింది. **సుప్రీంకోర్టు 2013లో ఒక విచారణలో వైద్యపరీక్షలు వ్యక్తుల గౌరవం, మర్యాదలకు భంగకరంగా ఉండరాదని స్పష్టం చేసింది.**

**క్రిమినల్ లా సవరణ చట్టం - 2013**

ఢిల్లీలోని నిర్భయ కేసు నిందితులకు మరణ శిక్ష విధించాలని ఉవ్వెత్తున వచ్చిన డిమాండుతో ప్రభుత్వం భారతనేర విచారణ చట్టానికి 2013లో సవరణలు చేసింది. రేప్ నేరంలో లింగవివక్షత లేకుండా చేసింది. వర్మకమిటీ నివేదిక నేరస్థులు బాధితులను స్త్రీ, పురుష తేడాతో చూడరాదని సిఫారసు చేసింది. తదనంతర పరిణామాల్లో కౌషల్ వర్సెస్ నాజ్‌ఫౌండేషన్ కేసులో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును తల్లికిందులు చేస్తూ సుప్రీంకోర్టు స్వలింగ సంపర్కాన్ని చట్టబద్ధం చేసింది. ఇది న్యాయవ్యవస్థకు ఒక పెద్ద దెబ్బ అయింది.

రేప్ నిర్వచనాన్ని మరింత విస్తృతపరుస్తూ పెనిట్రేషన్ మాత్రమేకాక బాధితుల ఇష్టంలేకుండా వారిని తాకడం కూడా అత్యాచారమేనని నిర్ధారించారు. 1983లో చేసిన సవరణకు ఇది పూర్తి వ్యతిరేకం. **పరస్పర అంగీకారం అన్న పదాన్ని విస్తృత పరుస్తూ, బాధితుడి / బాధితురాలి శరీరంపై ప్రతిఘటన గాయాలు /చిహ్నాలు లేనంతమాత్రాన దీన్ని అంగీకారంగా పరిగణించకూడదనీ, వైవాహికం అత్యాచారం కూడా నేరమేనని అయితే భార్య వయస్సు 15 సంవత్సరాలు దాటితేనే ఆమె అంగీకారాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఉన్నత న్యాయస్థానం తీర్మానించింది. పరస్పర అంగీకారానికి కనీస వయస్సును 15 నుండి 18 సంవత్సరాలకు పెంచారు.**

2013లో నిర్భయ సవరణతో కొన్ని నూతన కోణాలను ఇక్కడ చేర్చారు. సమీపబంధువు /రక్షకుడు / ఉపాధ్యాయుడు చేసే మానభంగం, మత ఘర్షణలలో రేప్, అంగీకారం ఇవ్వలేని స్థితిలో ఉన్న మ హిళ మానభంగం మానసిక వైకల్యం ఉన్న మహిళ రేప్ మొదలైనవి. వీటివల్ల రేప్ నిర్వచనం మరింత విస్తృతమై మహిళలకు రక్షణ మరింత లభించే అవకాశం వీలైంది. మానభంగానికి గురైన మహిళా **మరణించినా, లేదా జీవచ్ఛవంలా మారినా నిందితునికి మరణశిక్ష లేదా 20సంవత్సరాల నుండి యావజ్జీవ కారాగార శిక్షను పేర్కొంటూ నూతనంగా సెక్షన్ 376ను చేర్చారు. ఇక్కడ యావజ్జీవమంటే నిందితుడు భౌతికంగా జీవించి వున్న వరకు అన్నమాట!** గాంగ్‌రేప్‌కు శిక్షను 20 సంవత్సరాల నుండి యావజ్జీవానికి లేదా మరణశిక్ష వరకు పెంచుతూ సెక్షన్ 376 డి సవరణ చేశారు. అంతేకాదు **బహిరంగంగా మహిళకు వలువలు తీయడం, నగ్నంగా రోడ్లమీద నడిపించడం వంటి నేరాలకు మూడు నుండి ఏడు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష నిర్దేశిస్తూ సెక్షన్ 354బిని సవరించారు.**

ఇండియన్ ఎవిడెన్స్ చట్టానికి సవరణ చేస్తూ ప్రస్తుతనేర విచారణలో బాధితురాలి గత చరిత్రను పరిగణనలోకి తీసుకోరాదని సెక్షన్ 53ఎను ఏర్పాటు చేశారు. **సెక్షన్ 146ను సవరిస్తూ బాధితురాలు న్యాయస్థానంలో నలుగురి మధ్య తను ఏవిధంగా అత్యాచారానికి గురియందో చెప్పాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. సెక్షన్ 154 సవరణ ప్రకారం ఫిర్యాదు చేస్తున్న మహిళ వాఙ్మూలాన్ని మహిళా పోలీసు అధికారి మాత్రమే రికార్డు చేయాలి.**

**ముగింపు :**

అయితే ఈ చట్టానికి ఇన్ని సవరణలు చేసి మహిళలకు చట్టపరమైన రక్షణను మరింత విస్తృతం చేసినప్పటికీ "కోర్టు బయట పరిష్కారాలు" మాత్రం జవాబు లేని ప్రశ్నగానే మిగులుతున్నాయి. ఇలాంటి బలవంతపు "కోర్టు బయటి పరిష్కారాలతో" బాధిత మహిళల ఆత్మహత్యలుకూడా పెరిగాయి. ఈ కోణంపై సరైన విచారణ జరగడంలేదు. రేప్‌కేసుల విచారణ ప్రక్రియలో బాధితురాళ్ళ అమానుషమైన అవమానాలకు గురవుతున్నారు. ఇలాంటి విచారణలను దృశ్యరూపంలో ఉన్న పోర్నోగ్రఫీగా వర్ణిస్తూ ప్రభుత్వం కేవలం బాధను వ్యక్తం చేస్తే సరిపోదు. **ఎటువంటి లైంగిక దౌర్జన్యానికైనా మొత్తం సమాజం అతి తీవ్రంగా ప్రతిఘటిస్తే బహుశకొన్నాళ్ళకు పరిస్థితి చక్కబడవచ్చు.** ఇలాంటి లైంగిక నేరాలపై మన ఉమ్మడి పోరాటంలో భాగంగా ప్రతి అంశంలోనూ మనం విప్లవాత్మకమైన మార్పుకోసం కృషి చేయాలి. ■

**యోజన**

**జులై 2014** సంచిక **" ప్రజాస్వామ్యం - ఎన్నికల సంస్కరణలు "** అనే ప్రత్యేకాంశంతో వెలువడనుంది.

యోజన (తెలుగు) పత్రిక చందా వివరాలు, చిరునామా మార్పు, పత్రిక చేరకపోవడం వంటి విషయాలపై ఫోన్ నెంబర్ 040-23310162 పై నేరుగా సంప్రదించవచ్చు. యోజన పత్రిక చందాకు సంబంధించిన వివరాలకోసం yojana_subscribe@yahoo.in కి మెయిల్ చేయగలరు.

**- *సీనియర్ ఎడిటర్***

# భారతదేశంలో ప్రభుత్వ సామర్థ్యం పెంచడం ఎలా ?

పౌరులకు సేవలందించడంలో వనరులను ప్రభుత్వం పూర్తిగా, సమర్థవంతంగా ఉపయోగించు కోకపోవడంపై భారతదేశంలో చాలామంది ఆందోళన చెందుతుంటారు. ఇక్కడ లక్ష్యాలు, వాటి అమలుకు మధ్య ఉన్నతేడాను స్పష్టంగా చూడాల్సిఉంటుంది. పెట్టుబడుల నియంత్రణకానీ, పత్రికలు, టివిల సెన్సార్‌షిప్ కానీ, చివరకు ట్రాఫిక్ లైట్లు కానీ…ఇటువంటివి ప్రభుత్వ నిర్వహణలో ఉండడం అంత అవసరమా అనే విషయంమీద అనుకూలంగా, ప్రతికూలంగా చాలా కాలంనుంచీ వాదప్రతివాదనలు కొనసాగుతూనే ఉన్నాయి. సరే వీటిలో మంచీచెడుల సంగతి ఎలా ఉన్నా, నిర్దేశించిన లక్ష్యాలను విజయవంతంగా సాధించడానికి మనకు తగిన సమర్థత అవసరం అనే విషయంలో మాత్రం అందరూ అంగీకరిస్తారు.

అయితే పౌర భద్రత వంటి విషయాల్లో ప్రభుత్వాలు తమ బాధ్యతలనుండి తప్పుకోలేవు. అలాగే నేరన్యాయ వ్యవస్థ, రక్షకదళాలు, అంతర్జాతీయ సంబంధాలవంటివి తప్పనిసరిగా ప్రభుత్వ అజమాయిషీలోనే ఉండాలి. అలాగే మార్కెట్ శక్తుల నియంత్రణకూడా! మనమేకాదు, ప్రతి నాగరిక దేశంకూడా వీటిని పూర్తిగా తమ చేతుల్లోనే ఉంచుకుంటుంది. తద్వారా పౌరస్వేచ్ఛకు బయటినుండి ఎటువంటి ప్రమాదం వాటిల్లకుండా చూసుకుంటుంది. ఎక్కడా అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా వీటిని పౌరుల సంతృప్తి మేరకు నిర్వహించడంలోనే ప్రభుత్వాల సమర్థత తేటతెల్లమవుతుంది.

అన్నిరంగాల్లో ప్రభుత్వ నియంత్రణను సమర్థించేవారు, లక్ష్యాల అమలులో ఎదుర్కొంటున్న వైఫల్యాలను తొలగించాల్సిన అవసరాన్ని గుర్తించారు. మౌలిక సదుపాయాలనే తీసుకుందాం. వీటి నిర్వహణ ప్రభుత్వానిదా, ప్రైవేట్‌రంగానిదా అన్న చర్చపాతదే. మనం ఆశించిన ఫలితాలు రావాలంటే ప్రణాళిక, పనుల అప్పగింత, క్రమబద్ధ నిర్వహణ–ఈ మూడింటిని ప్రభుత్వం విజయవంతంగా నిర్వహించాల్సిఉంటుంది. వీటిని ప్రభుత్వం లేదా ప్రైవేట్‌రంగం ఏది నిర్వహించినా అంర్జాతీయంగా పోటీకి తట్టుకోవాలంటే వాటి శక్తిమేర అవి కృషిచేయడం తప్పనిసరి. అయితే భారత మౌలిక సదుపాయాల కల్పనారంగంలో దాదాపు అన్ని సమస్యలకు కారణం–ప్రణాళిక, పనుల అప్పగింత, క్రమబద్ధనిర్వహణలలో లోపాలే. ఈ మూడు అంశాల్లో లోపాలున్నప్పుడు ఎంత ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యమయినా, దీనికంటే ప్రభుత్వమే సొంతంగా చేపట్టి ఉంటేనే మంచిది అన్నంత ఘోరంగా నిర్వహిస్తారు.

ఆహారపదార్థాలు అందించడంలో హానికరమైనవేవీ లేకుండా జాగ్రత్తపడడంవరకే ప్రభుత్వం బాధ్యత వహించాలనే విషయం చాలామంది అంగీకరిస్తారు.. సరే ! అటువంటి ఏర్పాటుజరిగి వనరులు కూడా సరిపడా సమకూర్చారనుకుందాం. సంతృప్తికరమైన పద్ధతిలో వీటిని పౌరులకు ఎలా చేర్చాలన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఇదే ఇప్పుడు మనదేశం ఎదుర్కొంటున్న పెద్ద అవాంతరం. అందువల్ల ఆ సమస్యను అధిగమించడానికి రాష్ట్రాల సామర్థ్యాన్ని ఎలా పెంచాలన్న విషయం ఈ వ్యాసంలో చర్చిద్దాం.

**బ్లాక్ బాక్స్ నమూనా**

సులభంగా అర్థమయ్యేటట్లు చెప్పాలంటే బ్లాక్‌బాక్స్ నమూనాను(ఇంజనీరింగ్‌లో ఉపయోగించే) తీసుకోవచ్చు. అంటే పెట్టెలోకి ఒక వైపునుంచి వచ్చేవి వస్తాయి, లోపల మార్పుచెందుతాయి, బయటికి వెళ్ళే మార్గంగుండా వెళ్ళిపోతాయి. అంతా దానంతట అదే. అలాగే ప్రతి ప్రభుత్వ సంస్థకూడా. దానికి నాయకత్వ లక్షణాలుంటాయి. కొన్ని లక్ష్యాల సాధనకు కొన్ని వనరులు వస్తాయి, అమలుకు కొన్ని వినియోగమవుతాయి. ఇవన్నీ కూడా వాటంతటఅవే! ఇక్కడ సంస్థ

**అజయ్ షా**

మైక్రోఫైనాన్స్ గ్రూప్, NIPFP, Newdelhi. e-mail : ajayshah@mayin.org

సామర్థ్యంగురించి తెలుసుకోవడానికి క్రింది రెండు పరీక్షలు చేసి చూసుకోవాలి.

**1.వనరుల వినియోగంమీద సంస్థ నాయకత్వానికి పూర్తి నియంత్రణ ఉన్నదా?**

**2. నాయకత్వం దాని పనితీరుకు బాధ్యత వహిస్తుందా?** బాధ్యతా యుతమైన నాయకత్వం సంస్థను నియంత్రణలో ఉంచుకుంటూ, వైఫల్యాలకు బాధ్యత వహిస్తూ, తప్పులు దిద్దుకుని ఆశిస్తున్న లక్ష్యాల సాధన దిశగా సాగుతుంటుంది.

**3. ఎన్నికలు, శాసన, న్యాయ వ్యవస్థలద్వారా బాధ్యతాయుత ప్రవర్తన:** ప్రజాస్వామ్యంలో ఎన్నికలు, న్యాయ, శాసన వ్యవస్థలద్వారా బాధ్యతాయుత ప్రవర్తన తీసుకురావడమనేది డొంకతిరుగుడు వ్యవహారం. పాలనా యంత్రాంగం సాధారణ ఎన్నికలకు బాధ్యత వహిస్తుంది. బలహీనమైన మంత్రిత్వ శాఖకు మంత్రి పదవికి ఎసరు వస్తుంది. కార్యనిర్వాహక వ్యవస్థ చేసే తప్పులను శాసన వ్యవస్థ పట్టుకుంటుంది. చట్టాలను అతిక్రమిస్తే న్యాయవ్యవస్థ అడ్డుతగులుతుంది.

బాధ్యతారాహిత్యం అనేది ప్రత్యక్షంగా కాక పరోక్షంగా నిర్ధారణ అవుతుంది. అందువల్ల ఎన్నికల భయం కానీ, పార్లమెంట్ వంటి శాసన వ్యవస్థల భయంకానీ అంతగా ఉండదు. అలాగే చట్టాన్ని సాంకేతికంగా ఉల్లఘించినట్లు కనిపిస్తేనే న్యాయవ్యవస్థ జోక్య చేసుకుంటుంది తప్ప ఇతరత్రా కార్యనిర్వాహక వర్గ నిర్ణయాలను గౌరవించడానికే అది ప్రాధాన్యమిస్తుంది.

అయితే శాసన, న్యాయ వ్యవస్థల్లో కొన్ని ప్రగతిశీల మార్పులు తీసుకురావడం ద్వారా బాధ్యతాయుత నైజాన్ని పెంచవచ్చు. అలాగే ప్రభుత్వ సమర్థతను కూడా. ఆమార్పులదిశగా దృష్టి సారిద్దాం.

**4. విధులు, బాధ్యతల అప్పగింతకు సూత్రాలు :**

**4.1.1 సమస్యల నిర్ధారణ :** ప్రభుత్వం ఒక పనిని లేదా సమస్యను దాని తరఫున ఒక ప్రాతినిధ్య సంస్థకు అప్పగించేటప్పుడు స్పష్టంగా దానిని పేర్కొనాలి. ఉదాహరణకు ఫలానా ప్రాంతానికి 24 గంటలు స్వచ్ఛమైన మంచినీరు, పూర్తి ప్రెషర్‌తో సరఫరాచేయాలి.అని పనిని అప్పగిస్తే ఆ ప్రతినిధి పనిని పూర్తిగా విజయవంతం చేసే బాధ్యత తీసుకుంటాడు. ఎన్నికల దృష్టితో కాక పని పూర్తిచేసే దృష్టితో చూస్తాడు. చెప్పినట్లుచేయకపోతే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఇదే పని ప్రతినిధికి అప్పగించకుండా ప్రభుత్వం అదే సొంతంగా చేయాలనుకుంటే ఇక్కడ బాధ్యత అంత ఖచ్చితంగా నెత్తినవేసుకునే అవకాశం లేదు. అదీకాక ప్రభుత్వంలో మానవవనరుల, యాజమాన్య సమస్యలు చాలా ఎక్కువగా ఉంటాయి. అందువల్ల బయటికి అప్పగించడానికి వీలయినన్ని పనులను గుర్తించి వాటిని ప్రైవేట్‌రంగానికి లేదా ప్రభుత్వ రంగంలోని ఇతర శాఖలకు అప్పగించాలి.

**4.2.2 రాజకీయ ముద్ర :** ఉదాహరణకు ముంబాయి నుంచి కలకత్తాకు ఒక ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మించాలనే ప్రతిపాదన లేదా కొత్త హైవేలు ఎక్కడెక్కడ నిర్మించాలో నిర్ణయించాలనుకున్నప్పుడు ప్రభుత్వం వెంటనే దీనిని మరో ప్రభుత్వరంగ సంస్థఅయిన జాతీయ రహదారుల నిర్మాణసంస్థ కు అప్పగిస్తుంది. అది నిర్ణయం తీసుకున్నతర్వాత దానిని అమలుచేసే పనిని ప్రైవేట్ కాంట్రాక్టర్‌లకు అప్పగిస్తుంది. ఇలా చేయడం వల్ల ఆ రోడ్డు మార్గంలో వచ్చే చాలా ప్రాంతాల రాజకీయ సమస్యలన్నీ దీనికి చుట్టుకుంటాయి.

అలాకాక, రాజకీయనాయకులు అంటేనే ప్రజాప్రతినిధులు కాబట్టి ఎక్కడెక్కడ నిర్మించాల్సిన అవసరముందో నిర్ణయించేపనిని వారికే వదిలేయాలి.. ఎన్నికలలో ప్రజలకు వాళ్ళే జవాబుదారీ కాబట్టి, ఒకవేళ దీనికి ప్రతికూలత ఎదురయినా ఎదుటి వారిని (వారూ రాజకీయ నాయకులే కనుక)ఒప్పించగలిగే చాతుర్యం వారికే ఉంటుంది కనుక ఇటువంటి నిర్ణయాల బాధ్యత వారికే అప్పగించాలి. ఒకసారి జాబితా నిర్ణయమయినతరువాత దాని అమలును NHAI నిర్విఘ్నంగా, విజయవంతంగా పూర్తిచేయించగలుగుతుంది.

**4.3.3. ఇంకా ఖాప్ పంచాయతీలా ?**

ఇప్పటికీ ఫ్యూడల్ వ్యవస్థ లక్షణాలు మన దేశంలో పోలేదు.బలప్రయోగం విషయంలో రాష్ట్రాలకున్న అధికారాలను అవి తమ విచక్షణమేరకు కొంత మేర వినియోగించవచ్చు. అయితే దీన్ని ఆసరాగా చేసుకుని ఖాప్ పంచాయతీలుకూడా ఏయే పరిశ్రమలు ఎక్కడెక్కడ ఉంచాలో రాజకీయ నాయకులతో కుమ్మక్కై నిర్ణయించేస్తున్నాయి.

దీనిలో సమూల మార్పులు చోటుచేసుకోవాలి. అపరిమిత అధికారాలతో ఒక ఫ్యూడల్ దొరలాగా కాక ప్రజలకు, ప్రభుత్వానికి బాధ్యత వహించే అధికారులుగా చట్టాల పరిధిలో పనిచేసే దృక్పథాన్ని తీసుకురావాలి.

**4.4.4. చట్టమే ఒక కాంట్రాక్ట్**

ప్రభుత్వం తరఫున పనులను వేరొకరికి అప్పగించడంలో మూడు పద్ధతులున్నాయి.

1. భారత కాంట్రాక్ట్ చట్టం 1872 కింద ప్రభుత్వం తరఫున ప్రైవేట్ వ్యక్తులకు లేదా సంస్థలకు పనులు అప్పగించడం.
2. జీ ఓ ద్వారా మరో ప్రభుత్వ సంస్థకు పని అప్పగించడం.
3. కొత్త చట్టాన్ని రూపొందించి మరో ప్రభుత్వ సంస్థకు పని అప్పగించడం.

ఈ మూడింటిలో న్యాయ సంబంధమైన అంశాలున్నాయి. కాబట్టి ఇక్కడ చర్చిస్తున్న సూత్రాలతో వీటిని మెరుగుపరుచుకోవచ్చు.

**5. ప్రభుత్వ సంస్థలకు సంబంధించి సూత్రాలు :**

5.1.5. సమస్యలను లేదా పనులను మాత్రమే పేర్కొంటే సరిపోదు. పనుల అప్పగింతలో లక్ష్యాలను, వాటి ప్రయోజనాలను పౌరులకు వాటివల్ల ఒనగూరే లబ్దిని స్పష్టంగా తెలుపుతూ లక్ష్యాలు చిక్కుముడి పడకుండా చూడాలి.

**5.2.6.ప్రభుత్వంలో కూడా సుపరిపాలన సూత్రాలు :**

ప్రైవేట్‌రంగంలో సుపరిపాలనకు మూడు సూత్రాలున్నట్లు మనకు తెలుసు. అవి 1. పాలకమండలికి (బోర్డు) సర్వాధికారాలుంటాయి.అది ఉత్సవ విగ్రహం కాదు. అన్ని కీలక నిర్ణయాలు అదే తీసుకోవాలి. షేర్ హోల్డర్లు నియమిత విధానంలో తప్ప మరోరకంగా సంస్థపనితీరులో జోక్యం చేసుకోలేరు. 2. నిర్ణయాధికారం ఉన్న సీనియర్లు విశృంఖలంగా వ్యవహరించకుండా ఉండడానికి చాలా మంది స్వతంత్ర డైరెక్టర్లుంటారు. 3.వివాదాల పరిషారంలో బోర్డు పలుమార్లు ఓటింగ్ జరిపి పరిష్కారాన్ని సూచిస్తుంది. ఇవే ప్రభుత్వ సంస్థల్లో కూడా అమలుచేయవచ్చు, కొద్దిపాటితేడాతో...ఎలాగంటే...

1. బోర్డ్ ముఖ్యనిర్ణయాలు తీసుకుంటుంది. ఇది తప్పితే మరో అధికార కేంద్రం ఉండకూడదు. ప్రభుత్వం తన నామినీ డైరెక్టర్ల ద్వారా కాక మరో రకంగా జోక్యం చేసుకోకూడదు.
2. స్వతంత్రంగా పనిచేస్తున్న నిపుణులు డైరెక్టర్లుగా ఉన్నచోట ప్రభుత్వ సంస్థలు చక్కటి పనితీరు కనబరిచాయి.
3. పారదర్శకంగా ఓటింగ్ ప్రక్రియద్వారా నిర్ణయాలు తీసుకోవాలి.
4. బోర్డుమీటింగ్‌కు వారం రోజులముందే చర్చనీయాంశాలను ప్రచురించడం,మీటింగ్‌ను ప్రత్యక్ష ప్రసారాలు చేయడం, మీటింగ్ ముగిసిన వెంటనే మినిట్స్‌ను సవివరంగా ప్రచురించి పంచడంవంటి చర్యలద్వారా పూర్తి పారదర్శకతతో బోర్డు పనిచేయాలి.

వీటివల్ల ఆలోచనల్లోకానీ, నిర్ణయాల్లోకానీ అమలుతీరులో కానీ మంచి ఫలితాలుంటాయి.

**5.3.7. విధుల నిర్వహణలో స్వేచ్ఛ, వెసులుబాటు :**

మానవ వనరులనిర్వహణ, పనులను అప్పగించే ప్రక్రియ, ఆర్థిక నిబంధనలు ఈ మూడింటి విషయంలో ప్రభుత్వరంగ సంస్థలకు స్వేచ్ఛలేదు. వెసులుబాటుకూడా లేదు.మంత్రిత్వశాఖల పరోక్ష నియంత్రణతో ఇవి లేకుండా పోతున్నాయి.

విచిత్రమైన పరిస్థితి ఏమిటంటే–మంత్రిత్వశాఖ అధిపతి (మంత్రి) పదవికి భద్రత లేదు. అదే ప్రభుత్వరంగ సంస్థ అధిపతి మాత్రం ఎన్నికయిన వ్యక్తి కానందున ఉద్యోగ భద్రత ఉంది కానీ తన తప్పొప్పులకు ఆయనను బాధ్యుడిగా చేసి చర్యలు తీసుకోలేం.

లాభాలు అనే స్పష్టమైన లక్ష్యంతో పోటీమార్కెట్‌లో ప్రైవేట్‌రంగం అద్భుతఫలితాలు సాధిస్తుంది. అలాగే ఇక్కడ కూడా లక్ష్యాలు స్పష్టంగా ఉండాలి. అధికారులమీద నియంత్రణ ఉండాలి. బాధ్యతలను నిర్వచించే యంత్రాంగం సరిపడా ఉండాలి. అప్పుడు విధినిర్వహణలో ఎటువంటి ఆంక్షలు ఉంచాల్సిన పనిలేదు. వీటిని ఒక ప్యాకేజ్‌లాగా చూడాలి. ఇప్పుడు ఈ సూత్రాలతో ఒక విధాన పత్రాన్ని బోర్డు రూపొందించి ఆమోదించాలి.

**6. ప్రైవేట్‌సేవల వినియోగం, కొన్ని సూత్రాలు :**

6.1.8 ప్రైవేట్ సంస్థలకు అవసరమయినచోట పని అప్పగించినందువల్ల వారు లాభాలతోపాటూ వారిపని తీరు, విశ్వసనీయతలనుకూడా పెంచుకోవడం కీలకం అవుతాయి. కనుక మంచి ఫలితాలు వస్తాయి. అదే మరో ప్రభుత్వ రంగ సంస్థకు అప్పగిస్తే సమస్యల బదిలీ తప్ప ఫలితాలు ఆశించిన స్థాయిలో, ఆ వేగంతో అయితే రావు.

**6.2.9. పని అప్పగింత తర్వాత దానిదే అధికారం :**

ఆర్థిక సంబంధమైన పనుల అప్పగింతలో ప్రభుత్వం తరపున బల ప్రయోగంలాంటివి అక్కడక్కడా అవసరమవుతాయి కనుక వీటిని ప్రైవేట్‌రంగానికి అప్పగించడం అంత తేలిక కాదు. చాలా ఆంక్షలు, జాగ్రత్తలతో ముందడుగువేయాల్సి ఉంటుంది.

అలాకాక ఒక రహదారి నిర్వహణ, విద్యుచ్ఛక్తి పంపిణీ, తరగతుల్లో పాఠాలు చెప్పడంవంటి సేవల విషయంలో ఫలితాలను సులభంగా లెక్కించవచ్చు. కనుక ఇటువంటివి ప్రైవేట్‌రంగానికి అప్పగించవచ్చు.

**7. ముగింపు :**

ఇప్పుడు మనదేశంలో ఉన్నది వలసపాలనావిధానం. దీనికి సామాజిక లక్ష్యాలు, ప్రజాస్వామ్య విలువలు, మార్కెట్ ఎకానమీవంటి తొడుగులు తొడిగాం. ప్రభుత్వపని సామర్థ్యాన్ని పెంచాలంటేవాటి పనితీరు మెరుగుపరచాలంటే వాటినుండి సత్ఫలితాలు రాబట్టాలంటే ఇక్కడ మనం పైన చర్చించుకున్న సూత్రాలను అమలుపరచాల్సి ఉంటుంది. ■


**సామాజిక అనుసంధాన వేదిక**

**ఫేస్‌బుక్‌లో యోజన మాసపత్రిక లభ్యమవుతోంది.**

ఈ పత్రిక విశేషాలు, వ్యాసాలు, వ్యాసకర్తల వివరాలు

**https://www.facebook.com/pages/Yojana-Journal/181785378644304?ref=hl**

ఫేస్‌బుక్ అడ్రస్‌లో చూడవచ్చును.

జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం, జూన్ 30 పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా

# పర్యావరణ సంక్షోభం - సామాజిక జీవనం

ఆహ్లాదకరమైన వాతావరణం కరువైంది నేడు. కాలాలు, ఋతువులు మారిపోయి, మరిచిపోయే స్థితికి వచ్చింది వాతావరణం. ఎన్నో రకాల వ్యాధులు, ఎలర్జీలు, చర్మ సంబంధమైన వ్యాధులు జీవులను బాధిస్తున్నాయి. ఇది ప్రకృతి సహజ ధర్మానికి వ్యతిరేకం.

**పర్యావరణ సంక్షోభం**

'పర్యావరణ సంక్షోభం ముఖ్యంగా సహజ వాతావరణం సమతౌల్యం దెబ్బతినడం వలన ఏర్పడుతుంది'. మనిషి జోక్యం భౌతిక పరిస్థితుల్లో ఎక్కువ అయింది. దీనివల్ల సంక్షోభం తలెత్తింది. **పరిసరాలమీద మానవుని దురాక్రమణ వల్ల, దోపిడీలవల్ల వచ్చిన సంక్షోభం. స్థానిక పర్యావరణ దుర్వినియోగాలు కూడా పర్యావరణ సమతౌల్యం పతనం కావడానికి కారణం.**

**ప్రస్తుత పర్యావరణ సంక్షోభానికి ఉదాహరణలు**

1. మొక్కల్ని నాశనం చేసే క్రిమి కీటకాల సంహరణకోసం వాడే పురుగు మందులు అంటే రసాయన విషపదార్థాలు. వ్యవసాయంలో వీటి వినియోగం స్వల్పకాలిక లాభం. ఏమంటే క్రమేపీ పురుగులు కొంతకాలానికి తమ రక్షణ వ్యవస్థను పెంపొందించుకొని మందులకు నిరోధకం పెంచుకోవచ్చు. ఫలితంగా ఇంకా శక్తివంతమైన విషపదార్థాన్ని తయారుచేసి వాడవలసిరావచ్చు లేదా ఎక్కువ మోతాదుల్లో వాడవచ్చు. ఒకసారి వాడితే ఈ రసాయనికాలు మరింత విషతుల్యమౌతున్నాయి. అవి తగ్గిపోవు. వీటిని నిరపాయకరంగావించే 'ఎంజైమ్స్' భూమిలో లేవు. ఒకసారంటూ వాడితే వాటి ప్రభావం ప్రతిచోటా జీవ పదార్థాల్లో పేరుకుపోతుంది. ఉదాహరణకు : యునైటెడ్ స్టేట్స్ లో వాడిన పురుగుమందుల అవశేషాలు పిల్లలకి తల్లులిచ్చే పాలల్లో కనిపించాయట. అలాగే దక్షిణ ధృవం దగ్గర వున్న పెంగ్విన్ పక్షుల్లో కనిపించాయట. ఇదే రకంగా బ్రిటీష్ న్యూక్లియర్ ఫ్యూయల్ లిమిటెడ్ వారు ఐరిష్ సముద్రంలో వదిలిన న్యూక్లియర్ పవర్ప్లాంటు రేడియో యాక్టివ్. క్యాన్సర్ కారక వ్యర్థ పదార్థాలు బాల్టిక్ సముద్రంలో కనిపించాయి. ఇలా ఎన్నో ఉదాహరణలు.

**2. 'గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్' :** గ్రీన్‌హౌస్‌ని (భూమి ఉష్ణోగ్రత వృద్ధిచెందడం) ఉష్ణగృహం అనికూడా అంటారు. ఎక్కువ ఉష్ణం అవసరమైన మొక్కల్ని, పువ్వులని పెంచడానికి దీన్ని వాడతారు. ఈ ఉష్ణగృహంలోకి వచ్చిన ఎండ సూర్యుని ఉష్ణాన్ని గ్రహిస్తూ వుంటుంది. మొక్కలు కార్బన్ డై ఆక్సైడ్ ను విడుదల చేస్తాయి. అయితే ఈ వాయువు లోపలే వుండిపోయి ఎండని పొందుతూనే వుంటుంది. ఈ రకంగా లోపల వున్న ఉష్ణోగ్రత గ్రీన్‌హౌస్‌లో పెరిగి మొక్కలు ఎదగడానికి తోడ్పడుతుంది.

ఇలాంటి పరిస్థితే ప్రపంచంలో జరుగుతుంది. వాతావరణంలోని అన్ని వాయువుల్లో కార్బన్ డై ఆక్సైడ్ 0.03 శాతం కంటే ఎక్కువ కాకపోయినా అది ఒక ముఖ్య కర్తవ్యాన్ని నిర్వహిస్తుంది. భూమిమీద ప్రాణికోటి వుండేటట్లు చేస్తుంది. బొగ్గు, చమురు లాంటి శిలాజ ఇంధనాలని మరింతగా కాల్చడం వల్ల వాటిల్లో లక్షల ఏళ్లుగా నిక్షిప్తమైపోయిన బొగ్గుపులుసు వాయువులు విడుదలై వాతావరణంలోకి పోతున్నాయి. ఉష్ణమండలం వద్ద అరణ్యాలు దగ్ధం అవడంతో మరింత బొగ్గుపులుసు వాయువు తయారవుతుంది. ఈరకంగా 1850 లో భూమి **వాతావరణంలో ఈ వాయువు మిలియన్‌కి 265 భాగాలే వుండేవి. ఇప్పుడు 340 అయింది. అదుపు చేయకుండా ఇలానే దీన్ని వదిలేస్తే ఈ శతాబ్దం మధ్య నాటికి 600 కి పెరుగుతుంది. ఫలితంగా భూమి ఇప్పటికంటే మరింత ఉష్ణపూరితం అవుతుంది.**

**ఫలితంగా ధృవప్రాంత ఉష్ణోగ్రత 70 డిగ్రీల సెంటిగ్రేడ్‌కు పెరుగుతుంది. దీనితో ధృవమంచు శిఖరాలు కరుగుతాయి. సముద్రాల్లో నీటిమట్టం 5 నుండి 7 మీటర్లు ఎత్తు పెరుగుతుంది.** భూమి మీద ఉపరితలం చాలాప్రాంతాలు జలమయం అవుతాయి. ప్రపంచంలో ఎన్నో మహానగరాలకు ఈ ముప్పు పొంచివుంది అని భావిస్తున్నారు. ప్రపంచ వాతావరణం వేడి ఎక్కువయ్యే తీరుచూస్తే మన మనుగడే నాశనం అవుతుంది అనిపిస్తోంది.

**జీవావరణం :** జీవావరణం అంటే భూమిచుట్టూ ఉన్న జీవ ఆవరణం. ఇందులో వాతావరణం, మహాసముద్రాలు, భూసారం లాంటివి వుంటాయి. ఇందులో ప్రతిదానికి మళ్లీ అసంఖ్యాక జీవరాశులు వుంటాయి.

**జీవావరణ దుర్వినియోగం :** వినాశనకారక మానవ ప్రేరిత కారణాల్లో ఒకటి నిరంతరాయంగా జీవావరణాన్ని దుర్వినియోగం చేయడం.

**సుసర్ల మాధవి,** ఫ్రీలాన్స్ రచయిత్రి

'జీవావరణం నిజానికి వ్యర్థపదార్థాలని పారేసేదిగా' తయారైంది. ఎక్కడ వ్యర్థపదార్థాలు పారేసినా అది వాతావరణంలోకే వస్తుందని గుర్తించాలి. నానారకాల పారిశ్రామిక వ్యర్థపదార్థాలు, అన్నిరకాల వాహనాల ఇంజన్ విసర్జితాలని, వ్యవసాయంలో వాడిన రసాయన పదార్థాలని, రాకెట్ ప్రయోగ పరీక్షల నిమిత్తం వాడిన విషపదార్థాలని, సైనికమైన వాటిని ఏదో ఒకరకంగా జీవావరణంలో ప్రవేశించేటట్లు చేస్తున్నారు. అవి ఇంకి ఎక్కడికీ పోలేవు. **ప్రతి యేడు సుమారు 20వేల మిలియన్ టన్నుల బొగ్గుపులుసు వాయువు 130 మిలియన్ టన్నుల సల్ఫర్ డై ఆక్సైడ్, 97 మిలియన్ టన్నుల హైడ్రోకార్బన్‌లు, 53 మిలియన్ టన్నుల నైట్రోజన్ ఆక్సైడ్‌లు, మూడు మిలియన్ టన్నుల ఆర్సెనిక్, కాడ్మియం, లెడ్, మెర్క్యురీ వాతావరణంలోకి పోతున్నాయి.** నికెల్, విషవాయు పదార్థాలు, వీటికి తోడు సింథటిక్ జీవపదార్థాలు అనేకం. పాలీక్లోరినేటెడ్ బైఫెనైల్స్ (పిసిబియస్) నుంచి టాక్సాఫెనె దాకా, వీటివల్ల క్యాన్సర్, లోపాలతో కూడిన జననాలు, జన్యుపరమైన మార్పులు వస్తాయి.

**వాతావరణంలోని తేమలో సల్ఫర్ డై ఆక్సైడ్ వివిధ రకాల నైట్రోజన్ ఆక్సైడ్‌లు ప్రతిస్పందించి క్రమంగా సల్ఫ్యూరిక్, నైట్రిక్ ఆక్సైడ్ లు ఏర్పడడానికి దారితీస్తాయి. దీనివల్ల అనేక రకాల ఆమ్లాలు త్వరితం అవుతాయి. ఫలితంగా ఆమ్లవర్షం, ఆమ్లహిమం, ఆమ్లపూరిత వడగండ్ల పొగమంచు మొదలైనవి వస్తాయి. ఇది ఎలాంటి అనుమానం లేకుండా వాతావరణంలోని శీతోష్ణస్థితులకు ముప్పు కలిగిస్తుంది.**

అధిక అభివృద్ధిని సాధించిన దేశాలు పోగుచేసే విషాలు వాటికి మాత్రమే పరిమితంకావు. వర్ధమాన దేశాలు బొగ్గులాంటి శిలాజ ఇంధనాలు, మితిమీరిన వాడకానికి ఒడికట్టడం. దీనంతటిని బట్టిచూస్తే **ముఖ్యంగా ఈభూమిని మనుగడకు పనికిరాని దానిగా చెయ్యగల సామర్థ్యం మానవులకే వుందని అనిపిస్తుంది.** అయితే ఈ సమస్య గురించి మనం అర్థం చేసుకోవడంలేదు.

**పర్యావరణ పతనం - కాలుష్యం మధ్య సంబంధం**

ఎన్నో జీవులు మనుగడ సాగించలేక అంతరించిపోయాయి. ఇప్పటికే అరమిలియన్ నుండి రెండు మిలియన్‌ల జాతుల వరకూ అదృశ్యమయ్యాయని శాస్త్రవేత్తల అంచనా. భూమి నాశనానికి చేరువలో వుంది. నేటి కాలుష్యం భూమి, జీవ వ్యవస్థను నిరంతరాయంగా నాశనం చేస్తోంది. గత 50 ఏళ్లుగా ఈ ప్రమాదం మరింత తీవ్రం అవుతోంది. ఇప్పుడు మనం చేయవల్సింది ప్రకృతి నియమాలను ఉల్లంఘించకుండా కృత్రిమ పతనం ఆపటం.

**ఎడారికావడం, ఎడారీకరణ**

ఎడారులు సగం పొడారిన భూములు. ఇవి భూమి ఉపరితలం మీద మూడిరట రెండవ వంతు వుంటాయి. ఇక పొడిగా వున్న ఇతర ప్రాంతాల్లో ఎడారులు ఆందోళనకు గురిచేసేవిగా పెరుగుతున్నాయి. **సహజ పరిస్థితిగా వున్నప్పుడు దీనిని "ఎడారికావడం" అంటాం. కాని ఇది మనసాగు పద్ధతుల వల్ల, అటవీ నిర్మూలన వల్ల, అతిగా పశువుల్ని మేపటం వల్ల, నీటి పారుదల లోపం వల్ల అయితే 'ఎడారీకరణ' అంటారు.** సహజ ఎడారులు దీర్ఘకాలం మీద విస్తరించుకుంటాయి. అదీ శీతోష్ణస్థితి మార్పుల వల్ల జరుగుతుంది. అందువల్ల ఎడారి కావడం చాలా మెల్లిగా జరుగుతుంది. ఇందుకు భిన్నంగా 'ఎడారీకరణ' భయంకరమైన వేగంగా జరుగుతుంది. **ప్రతియేడు 12 మిలియన్ల హెక్టార్ల భూమి 'ఎడారీకరణ' జరిగి వ్యవసాయానికి పనికిరాకుండా పోతోంది.**

**నిలకడైన అభివృద్ధి**

అంతర్జాతీయ ప్రకృతి, సహజ వనరుల పరిరక్షణ సంఘం (International Union for the conservation of nation and natural resources - IUCN) చేపట్టిన ప్రపంచ పరిరక్షణ వ్యూహం దృష్ట్యా **1980లో నిలకడైన అభివృద్ధి అనే భావన చాలా ప్రాధాన్యతను సంతరించుకుంది. నిలకడైన అభివృద్ధిలో వ్యవసాయ రంగం మనుగడను ప్రధాన భూమికగా గుర్తించారు. నిలకడైన అభివృద్ధి అనేది ఆర్థిక ఉత్పాదకత, ఆదాయం, వినియోగాలకు సంబంధించి దీర్ఘకాల నిశ్చలతకు సంబంధించినదిగా భావించబడుతుంది. నిలకడైన అభివృద్ధి అంటే వృక్షజీవజాల అంటే చెట్లు, చేమలు సమస్త జీవరాశుల పరిరక్షణకు సంబంధించినది. పర్యావరణ నిలకడ అంటే ప్రజా సంరక్షణ, వృక్ష, జీవ జంతుజాలం సంరక్షణ, సాంఘిక సమానత్వం,** దీర్ఘకాలంలో సహజ వనరుల సంపదను, స్వచ్ఛమైన వాతావరణానికి ఎలాంటి భంగకరం కలగకుండా చూడడం. మానవ అవసరాల లక్ష్యాలను సంతృప్తి కరంగా తీర్చడంతో కూడుకున్న అభివృద్ధి కార్యక్రమాలు సూచిస్తుంది.

**భారతదేశం - పర్యావరణ పరిరక్షణ - చట్టాలు**

భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు నిలకడైన అభివృద్ధి భావన చాలా ఉపయుక్తమైనది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో పుష్కలంగా ఉన్న మానవ వనరులను అభివృద్ధి పరచి సరైన విధానంలో ఉపయోగించుకుంటే ప్రకృతి పరిరక్షణతో కూడిన జీవనం కొనసాగించవచ్చు. అందరూ అలా చేయడం లేదు. అందుకొరకు కొన్ని చట్టాలు కూడా భారతప్రభుత్వం చేసింది. పర్యావరణ పరిరక్షణ కోసం జలకాలుష్య (నివారణ నియంత్రణ) చట్టం 1974, జలకాలుష్య (నివారణ నియంత్రణ) పన్నుచట్టం 1977, వాయు కాలుష్య (నివారణ నియంత్రణ) చట్టం 1981 మొదలైనవి వీటిలోకి వస్తాయి.

భోపాల్ ప్రమాదం తర్వాత కొత్తచట్టాలు రూపొందించారు. 'పర్యావరణ పరిరక్షణ చట్టం 1986' ప్రవేశ పెట్టారు. తరువాత సం.లలో ఈ చట్టానికి ఎన్నో సవరణలు చేశారు. ఏది ఏమైనా ప్రతి ఒక్కరూ తాము నివసించే ఈ భూవాతావరణమునకు ఏ విధముగా ఇతర ప్రాణులకు, ప్రకృతికి హాని జరగకుండా, మన స్థాయిలో అన్ని రకాల కాలుష్యాలను నివారిస్తే అదే మనం ప్రకృతిమాత ఋణం తీర్చుకోవడం అవుతుంది. ఎందుకంటే మనం ఈ భూమిని మన భవిష్యత్ తరాలనుండి అప్పుచెప్పాలనుకున్నాము కనుక. ■

# వర్ధమాన దేశాలు - వ్యవసాయం, ప్రపంచవాణిజ్య సంస్థ

గత ఐదు సంవత్సరాల నుండి ఆర్థిక మాంద్యం ప్రపంచ దేశాలను కుదిపేస్తున్నప్పటికి అంతర్జాతీయ వాణిజ్యం పటిష్ఠంగానే ఉన్నది. ప్రపంచ వాణిజ్య ఎగుమతులు 2012లో 17.3 ట్రిలియన్ డాలర్ల స్థాయిలో రికార్డయ్యాయి. వీటిలో అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల వాటా 42శాతం. ప్రపంచ వాణిజ్యంలో ఎగుమతులు 2005-12 సంవత్సరాలమధ్య కాలానికి సంవత్సరానికి 3.5శాతం చొప్పున పెరిగాయి. అదేకాలానికి ప్రపంచవాణిజ్య ఉత్పత్తి రెండుశాతం పెరిగింది. అంటే ఎగుమతులు ఉత్పత్తికి పూర్తి న్యాయం చేశాయన్నమాట. దీనిలో మనదేశ పనితనం కూడా ఘనమైన స్థాయిలోనే రికార్డయింది. 2012వ సంవత్సరంలో అర్ధశాతం తగ్గుదల ఉన్నప్పటికి ఈ 2005-12 సంవత్సరాల మధ్య కాలానికి ఎగుమతులు 10.5శాతం చొప్పున పెరిగాయి.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వృద్ధిరేటు పెరుగుదలకు దోహదపడుతుందని నమ్ముతాయి. అయితే అధోముఖంగా ఉన్న వ్యవసాయం, వస్త్ర పరిశ్రమ వంటి రంగాలు కూడా తమ వంతు ప్రగతిని రికార్డు చేస్తూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన ఫలాలను అందిపుచ్చుకుంటున్నాయి. వ్యవసాయ రంగం రవాణా బ్యాంకింగ్ వంటి వ్యవస్థాపన సౌకర్యాల నుండి లబ్ధిపొందుతుంటే, వస్త్ర పరిశ్రమ కంప్యూటర్ ఆధారిత డిజైన్ తయారీ పరిజ్ఞానాన్నుండి ప్రయోజనం పొందుతున్నది. వ్యవసాయ ఎగుమతుల రంగంలో మన దేశం ప్రపంచంలో ఎనిమిదవ స్థానంలో ఉన్నది. మన దేశం నుండి వ్యవసాయ ఎగుమతులు ఏటా 22 శాతం చొప్పున పెరుగుతున్నాయి. 2012వ సంవత్సరం మొత్తం వ్యవసాయ ఎగుమతులలో మన దేశం వాటా 2.6 శాతంగా నమోదైంది. వ్యవసాయం తనతోపాటు సేవల రంగానికి కూడా చేయూతనిస్తున్నది.

**వ్యవసాయ ఉత్పత్తుల వాణిజ్యంలో ప్రాంతాలవారీ వివరాలు 2012**

| ప్రాంతం | ఎగుమతులు | దిగుమతులు |
|---|---|---|
| మొత్తం ప్రపంచం | 9.2 | 9.2 |
| ఉత్తర అమెరికా | 10.9 | 6.6 |
| దక్షిణ మధ్య అమెరికా | 27.4 | 8.6 |
| యూరప్ | 10.3 | 10.1 |
| కామన్‌వెల్త్ దేశాల సమాఖ్య | 8.2 | 12.2 |
| ఆఫ్రికా | 9.1 | 16.2 |
| మధ్య ఆసియా | 2.2 | 12.6 |
| ఆసియా | 6.8 | 8.7 |

(ఆధారం : ప్రపంచ వాణిజ్య సంస్థ 2013 సంవత్సరం నివేదిక పేజి 61).

**ప్రపంచ ప్రధాన వ్యవసాయ ఎగుమతిదారులు**
**(బిలియన్ డాలర్లు - శాతాల్లో)**

| ప్రాంతం | విలువ | ప్రపంచ ఎగుమతుల్లో వాటా | 2005-12 వార్షిక శాతం |
|---|---|---|---|
| ఐరోపా సమాఖ్య | 613 | 37.0 | 7 |
| సమాఖ్యేతర ఐరోపా దేశాలు (27) | 163 | 9.8 | 10 |
| అమెరికా | 172 | 10.4 | 11 |
| బ్రెజిల్ | 86 | 5.2 | 14 |
| చైనా | 66 | 4.0 | 13 |
| కెనడా | 63 | 3.8 | 6 |
| ఇండోనేషియా | 45 | 2.7 | 18 |
| అర్జెంటీనా | 43 | 2.6 | 12 |

**జె.పి. సింగ్,** జార్జిమేసన్ యూనివర్సిటీ, అమెరికాలో ప్రొఫెసర్.
ఆర్థిక రాజకీయాలపై ఆరు పుస్తకాలు, ఐదు డజన్లకు పైగా వ్యాసాలు రాశారు. e-mail : jsingh19@gmu.edu

| | | | |
|---|---|---|---|
| ఇండియా | 42 | 2.5 | 22 |
| థాయ్‌లాండ్ | 42 | 2.5 | 13 |
| ఆస్ట్రేలియా | 38 | 2.3 | 9 |
| మలేషియా | 34 | 2.0 | 14 |
| రష్యన్ సమాఖ్య | 32 | 1.9 | 12 |
| వియత్నాం | 25 | 1.5 | 19 |
| న్యూజిలాండ్ | 24 | 1.4 | 9 |
| మెక్సికో | 23 | 1.4 | 9 |

(**ఆధారం:** ప్రపంచ వాణిజ్యసంస్థ 2013వ సంవత్సరానికి వేదిక పేజీ 67.)

మన దేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు వ్యవసాయం ప్రత్యేక పూనిక ఇస్తున్నది కాని అనేక సమయాల్లో జాతీయంగా అంతర్జాతీయంగా అనేక ఒత్తుడులకు సవాళ్ళకు కూడా గురిచేస్తున్నది. వీటిలోని మూడు ప్రధానాంశాలను ఇక్కడ చర్చిద్దాం. మొదటిది బహుముఖమైన ఆర్థిక వ్యవస్థలలో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతనివ్వటం వల్ల అనేక సవాళ్ళు ఎదురౌతున్నాయి. రెండవది బహుముఖ రంగాల్లో ఉన్న సంబంధిత వ్యక్తుల చొరవతో వారి ఆసక్తులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ వాణిజ్య విధానంలో రాజకీయ ప్రమేయం. ఇక మూడవది దేశీ రక్షణ సిఫారసులు, అంతర్జాతీయ ఒడంబడికల నేపథ్యంలో పాలకవర్గాల పాత్ర. మన దేశం వంటి దేశాలు సేవలరంగానికి ప్రాధాన్యం ఇవ్వాలా లేక వ్యవసాయ రంగానికా అనే విషయాన్ని జాగ్రత్తగా ఎంచుకోవాలి.

**ఆర్థిక వైవిధ్యం – అంతర్జాతీయ వాణిజ్యం – వ్యవసాయం**

ప్రపంచ వాణిజ్య సంస్థ, దీని పూర్వ రూపమైన గాట్ (General Agreement on Trade and Taiffs - GATT)రెండూ కూడ రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత అంతర్జాతీయ వాణిజ్య సహకారాన్ని పెంపొందించడానికి ఉనికిలోకి వచ్చినవే. అయితే గాట్‌లో అభివృద్ధి చెందిన దేశాలకేగానీ అభివృద్ధిచెందుతున్న ఆర్థిక వ్యవస్థల అభిప్రాయాలకు గుర్తింపు ఉండేది కాదు. అంతర్జాతీయ వాణిజ్యంలో ఇట్టి అభివృద్ధిచెందుతున్న దేశాలు వాటి వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర పొందడం, ధర తగ్గకుండా జాగ్రత్తపడటం, తయారీ పరిశ్రమలన్నింటికీ రక్షణలు పొందడంలోనే తలక్రిందులవుతున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రధాన ఎగుమతి వ్యవసాయాధారమే. పేద దేశాలు ఇంకా అంతర్జాతీయంగా బేరసారాలాడే స్థితిలోనే ఉన్నాయి. ధరల్లో హెచ్చుతగ్గులవల్ల ఎగుమతి పరిమాణం పెరిగినా, లాభసాటిగా లేదు. ఈ స్థితిని జగదీష్ భగవతి అనే ఆర్థిక వేత్త "కొలతలేని పెరుగుదల" గా పిలిచాడు. ఈ స్థితిలో బేరసారాల్లో క్రింద చేయి అయితే ఆదాయంలో నష్టమే! ఈ విధంగా అభివృద్ధి చెందుతున్న దేశాల వ్యవసాయరంగం అభివృద్ధిచెందిన దేశాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉన్నది. వలస దేశాలతో ప్రారంభించి ప్రాధాన్యతలు మారసాగాయి. ఆఫ్రికన్, కారీబియన్, పసిఫిక్ (ఎసిపి) దేశాల బృందం ఇలాంటి ప్రధాన్యాల దయాదాక్షిణ్యాలపై అధికంగా ఆధారపడింది. క్రమేణా ఈ ప్రాధాన్యతలు ఉత్పత్తి సామర్థ్యాలకు, ఉత్పత్తి వైరుధ్యాలకు ఆటంకంగా మారాయి. ఆవిధంగా మూడవ ప్రపంచదేశాలకు వాటిలో వాటికి స్పర్ధ పెరిగింది.

వర్థమాన దేశాల వ్యవసాయ ఎగుమతులలో వృద్ధిని పాతకాలం నాటి శిక్షణ విధానాలు సుంకాలలో మినహాయింపుల దృష్టితో చూడాలి. వర్థమాన దేశాల ప్రధాన వ్యవసాయ ఎగుమతి దారులు ఈ రక్షణ పద్ధతులను సవాలు చేస్తున్నారు. అంతేకాక అనేక దేశాలు వ్యవసాయం నుండి పరిశ్రమలకు మళ్ళాయి. మన దేశం అయితే వ్యవసాయాన్ని సేవల రంగాన్ని కూడా ప్రాధాన్యతలుగా నిలుపుకొంది. మొదట్లో ఉరుగ్వే చర్చలో (1986–94) మన దేశం అమెరికా పశ్చిమ ఐరోపా దేశాలు ప్రతిపాదించిన సరళీకరణలను వ్యతిరేకించింది. అయితే మొత్తంమీద గ్యాట్ చర్చలవల్ల మన ఫిలిమ్ & టెలివిజన్, తీర ప్రాంత సేవలు, పర్యటన, టెలీకమ్యూనికేషన్ వంటి రంగాలకు ప్రయోజనాలే కలిగాయి. ప్రస్తుతం ప్రపంచంలో ఆరవ పెద్ద సేవల ఎగుమతిదారుగా ప్రపంచ ఎగుమతులలోని 3.32 శాతంవాటాతో మన దేశం వ్యవసాయాధారం నుండి తన ఇరుసును సేవల ఆధారానికి మార్చింది.

స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్ల నుండి ఇటీవల కాలంవరకూ రక్షణ విధానాలు మినహా వర్థమాన ఆర్థిక వ్యవస్థలకు మరో ప్రత్యామ్నాయం ఉండేదికాదు. అయితే నేడు అనేక దేశాలు ఉత్పత్తి సేవలరంగాలవల్ల కలిగే అధిక ప్రయోజనాలను గుర్తించాయి. ■



**14 సంవత్సరాలకే ఎవరెస్టునధిరోహించి రికార్డు సృష్టించిన చిరంజీవి మలావత్ పూర్ణిమ నిజామాబాద్‌కు యోజన అభినందనలు**


# విశ్వ వీక్షణం

## అవినీతి నిరోధంలో మరో ముందడుగు




మన దేశ అవినీతి నిరోధక ఉద్యమంలో నేే ఆరవతేది ఒక ముఖ్యఘట్టము. సుప్రీంకోర్టు ఒక కేసులో ప్రభుత్వ ఉన్నతాధికారుల అవినీతిని విచారించడానికి పై అధికారుల అనుమతి ఇకపై అవసరంలేదని తీర్మానించింది. ఇప్పటి వరకు ఢిల్లీ పోలీసు చట్టం సెక్షన్ 6ఎ ప్రకారం కేంద్ర ప్రభుత్వ అధికారులను విచారించడానికి పై అధికారుల అనుమతి తప్పనిసరి అయ్యేది. ఈ నిబంధనను తొలగిస్తూ ఉన్నత న్యాయస్థానం చట్టవిరుద్దమైన నేరమయ కార్యకలాపాలలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను ఉపేక్షించేది లేదని వ్యాఖ్యానించింది.

## భారత ఆర్థికంలో ఎగుడు - దిగుడు



మేనెల భారత ఆర్థిక వ్యవస్థలో ఒక విజయాన్ని ఒక అపజయాన్ని రికార్డు చేసింది. కొనుగోలు శక్తి అంచనాల ప్రకారం జపాన్‌ను పక్కకు తోసేసి ఇండియా ప్రపంచంలో మూడవ అతిపెద్ద దేశంగా అవతరించింది. ప్రపంచ బ్యాంకు వారి 2011 వ సంవత్సర అంచనా ప్రకారం మన దేశం అమెరికా, చైనాల తర్వాత మూడవ స్థానంలో నిలిచంది. అయితే 2005లో చేసిన సర్వే ప్రకారం మన దేశం 10వ స్థానంలో ఉండేది.

సమాచార సాంకేతిక వికాసాన్ని ఆర్థికాభివృద్ధికి వినియోగించుకునేరంగంలో మన దేశం ఈ సంవత్సరం 83వ స్థానానికి దిగజారింది. ప్రపంచ వ్యాప్తంగా 148 ఆర్థిక వ్యవస్థలపై ప్రపంచ ఆర్థిక ఫోరం

WORLD ECONOMIC FORUM

నిర్వహించిన సర్వేలో 2013వ సంవత్సరంలో మన దేశం 68వ స్థానంలో ఉండేది. ప్రపంచ 13వ సమాచార సాంకేతిక నివేదిక ప్రకారం చైనా 62వ స్థానంలోను, బ్రెజిల్ 69వ స్థానంలోనూ, మెక్సికో 79వ స్థానంలోను ఉన్నాయి.

## ఇకపై విమానాలలోనూ మొబైల్



ఇంతవరకు విమానాలలో మొబైల్ ఫోన్‌లను అనుమతించరన్న విషయం మనకు తెలిసిందే. అయితే ఈ నిబంధనకు చరమగీతం పాడాల్సిన సమయం వచ్చింది. ఫ్లైట్‌మోడ్‌లో ఇకపై స్వేచ్ఛగా మొబైల్ వాడుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వం పౌరవిమానయాన సేవల విభాగం ఈ మేరకు ఆదేశాలు జారీచేసింది. ఈ సడలింపు మొబైల్స్, టాబ్స్, లాప్‌టాప్‌లకు వర్తిస్తుంది.

## ఆకాశ విజయం




మే రెండవ తేదీన 'ఆకాశ్' క్షిపణిని విజయవంతంగా ప్రయోగించడంతో భారత రక్షణ దళం ప్రపంచంలో ఇటువంటి శక్తిగల నాల్గవ దేశంగా అవతరించింది. భూమి మీద నుండి ఆకాశంలోకి ప్రయోగించే ఈ క్షిపణి 30 కిమీ దూరంలోని పలు లక్ష్యాలను ఒకేసారి 60 కిలోల బరువుగల మందుగుండుతో 15నిమిషాలలో పేల్చివేయగలదు. సైన్యానికి అందచేసే ముందు ఈ క్షిపణిని ప్రయోగాత్మకంగా మరో రెండుసార్లు త్వరలో పరీక్షిస్తారు. అంతేకాదు, శత్రువిమానాల క్షిపణిలను 'ఆకాశ్' స్థంబింపచేయగలదు. అమెరికన్ క్షిపణి ఎం.ఐ.ఎం.-104పెట్రియాట్‌తో దీనిని పోల్చవచ్చు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఆకాశ్ 700 కిలోల బరువు ఉంటుంది.

భారత వైమానికదళానికి మన రక్షణ శాస్త్రవేత్తలు అందించిన మరో బహుమతి ఆకాశం నుండి ఆకాశం ప్రయోగించగల అస్త్ర క్షిపణి. ఇదికూడా పూర్తి దేశీయ పరిజ్ఞానంతో రూపొందింది.

## ప్రపంచ స్థాయి విద్యావ్యవస్థ

లండన్‌లోని టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ సంస్థ ఈ సంవత్సరం ప్రపంచ ఉత్తమ ఉన్నత విద్యా సంస్థల జాబితాను రూపొందించింది. మన గౌహతి ఐఐటి ఈ జాబితాలో 87వ స్థానాన్ని పొందింది. ఒక భారతీయ విద్యాసంస్థ ఈ జాబితాలో చోటు సంపాదించడం ఇదే మొదటిసారి.

గత 50 సంవత్సరాలలో స్థాపించబడ్డ 100 విద్యా సంస్థల జాబితాలో వరుసగా మూడవ సారి కొరియాలోని పోహాంగ్ సైన్స్ & టెక్నాలజీ యూనివర్సిటీ మొదటిస్థానాన్ని నిలుపుకున్నది.


## ఢిల్లీ సంస్కరణ

దేశ రాజధాని ఢిల్లీ ఇటీవల వినూత్న సంస్కరణలలో ముందడుగు వేస్తున్నది. ఢిల్లీ రాష్ట్ర రెవెన్యూ విభాగం వివాహ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌కు తత్కాల్ పద్ధతిని ప్రవేశపెట్టింది. దేశంలో ఏ మతంవారైనా వివాహాన్ని తప్పని సరిగా రిజిస్టర్ చేయాలని సుప్రీంకోర్టు నిబంధన విధించిన విషయం తెలిసిందే. గతంలో షీలా దీక్షిత్ ప్రభుత్వ హయాంలో భార్యలపై జరిగే హింస, భార్యల హత్యలకు వ్యతిరేకంగా సప్తపదికి మరొక అడుగు ప్రమాణాన్ని చేర్చి అష్టపదిగామార్చిన విషయం కొద్దిమందికే తెలుసు.



## భారతీయ వైద్యుని ఘనత

భారత సంతతికి చెందిన అమెరికన్ వైద్య శాస్త్రవేత్త డా. వివేక్‌రెడ్డి ప్రపంచంలోనే అతిచిన్న ఫేస్‌మేకర్‌ను అభివృద్ధి చేశారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న పేస్‌మేకర్‌కన్నా పరిమాణంలో 10వ వంతు ఉండే ఈ పరికరం వైరు లేకుండా పనిచేస్తుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 40 లక్షల మంది రోగులు ప్రతిరోజూ పేస్‌మేకర్ సహాయంతో గడుపుతున్నారు. వివేక్‌రెడ్డి మౌంట్‌సినాయి ఆసుపత్రి డైరెక్టరుగా పనిచేస్తున్నారు.



## కాలుష్యభూతం

ప్రపంచ ఆరోగ్య సంస్థవారి అంచనాల ప్రకారం అత్యంత కాలుష్యభరితమైన నగరం మన రాజధాని ఢిల్లీ మే 7వ తేదీన విడుదల చేసిన ఒకఅధ్యయన నివేదిక ప్రకారం ఢిల్లీ. గాలిలో క్యాన్సర్ కారకక్రిములు శ్వాససంబంధ అనారోగ్యాలకు కారణమయ్యే సూక్ష్మకణాలు అత్యంత ప్రమాదకర స్థాయిలో ఉన్నాయి.



ఇక మన హైదరాబాద్ విషయానికి వస్తే పులిమీద పుట్రలాగా రక్తక్యాన్సర్ కారక సూక్ష్మ కాలుష్య కణాలు అత్యంత ప్రమాదకర స్థాయిలో ఉన్నాయట. ఈ కణాలు ప్రమాదకరస్థాయిని మించి 4 రెట్లు అధికస్థాయిలో ఉన్నాయని తేలింది. దీనికి ప్రధానకారణం వాహనాలనుండి వెలువడే ఉద్గారాలే.

## క్షేమకరమైన మాతృత్వం

ప్రపంచంలోని 178 క్షేమకరమైన మాతృత్వ దేశాలు జాబితాలో మన దేశం 137వ స్థానంలో ఉంది. లండన్‌లోని క్షేమకరమైన మాతృత్వ సహాయ సంస్థ రూపొందించిన జాబితాలో బంగ్లాదేశ్ తన స్థానాన్ని ఆరుపాయింట్లు మెరుగుపరచుకుని 130వ స్థానంలో నిలిచింది. పాకిస్తాన్ 147వ స్థానంలోనూ, నేపాల్ 116వ స్థానంలోనూ, శ్రీలంక మెరుగా 89వ స్థానంలోనూ వున్నాయి. ఆరోగ్య సేవల లభ్యత, అక్షరాస్యత, మాత శిశు మరణాల రేటు, స్త్రీల రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాల ఆధారంగా ఈ జాబితా రూపొందించారు.



## కరుగుతున్న అంటార్కిటికా

అంటార్కిటికా ధృవం ఏటా 160 బిలియన్ టన్నుల మంచును కోల్పోతోందని యు.కె. సెంటర్ ఫర్ పోలార్ అబ్జర్వేషన్ & మోడలింగ్‌తో కలిసి లీడ్స్ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రజ్ఞుల బృందం పరిశోధనలో వెల్లడైంది. ఈ పరిశోధకులు అంటార్కిటికా మంచుపలకం మార్పులపై ప్రప్రథమ నివేదికను తయారు చేశారు. పశ్చిమ అంటార్కిటికా సుమారుగా 134గిగా టన్నులు, తూర్పు అంటార్కిటికా మూడు గిగా టన్నులు, అంటార్కిటికా ద్వీపకల్పం 23 గిగాటన్నుల మంచును కోల్పోయిందని వెల్లడించారు. 2010 మరియు 2013 మధ్య ఏటా 159 గిగా టన్నులు కోల్పోయింది. ధృవ మంచు పలకం ప్రపంచ సముద్ర మట్టాల పెరుగుదలలో ప్రముఖ భూమిక వహిస్తోంది. ప్రస్తుతం క్రైరో శాట్ –2 ద్వారా గుర్తించిన అంటార్కిటికా మంచుకరుగుదల ప్రపంచ సముద్రజలాలను ఏటా 0.45 మిల్లీ మీటర్లు పెరగడానికి కారణం.



*యోజన సంపాదకవర్గం*




# విజ్ఞాన విపంచి

ప్రాతూరి పోతయ్యశర్మ

1. ఆర్‌బిఐ నియమించిన పి.జె. నాయక్ కమిటి ప్రభుత్వ రంగ బ్యాంకుల గురించి చేసిన సూచనలేవి?
(ఎ) కేంద్ర ప్రభుత్వ షేర్లు 50% కన్న తక్కువగా ఉంచడం (బి) అన్ని బ్యాంకులను కంపెనీల చట్టం క్రింద ఇన్‌కార్పోరేట్ చేయటం (సి) ఆథరైజ్డ్ బ్యాంక్ ఇన్వెస్టర్లు అనే కేటగిరీ ఏర్పాటు చేయాలి(డి) పైవన్నీ
2. ఎలక్టోరల్ రిఫార్మ్ (ఎన్నికల సంస్కరణల)మీద నియమించిన కమిటీలు ఏవి?
(ఎ) రెండవ ఎడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ కమిషన్ (2008) (బి) ఇసిఐ – ప్రొపోజ్డ్ ఎలక్టోరల్ రిఫార్మ్స్ (2004) (సి) గోస్వామి కమిటి(1990): వోహ్రాకమిటి రిపోర్ట్ (1993), ఇంద్రజిత్ గుప్తా కమిటి ఆన్‌స్టేట్ ఫండింగ్ ఆఫ్ ఎలక్షన్స్ (డి) పైవన్నీ
3. ఇటీవల రాష్ట్రపతి ఆమోదించిన విజిల్ బ్లోయర్స్ ప్రొటెక్షన్ బిల్, 2011 దేనికి సహాయకారిగా ఉంటుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది?
(ఎ) సమాచార హక్కు చట్టం (బి) విద్యాహక్కు చట్టం (సి) కంపెనీ లచట్టం (డి) బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్
4. 2014లో పద్మభూషణ్ అందుకున్నదెవరు?
(ఎ) కె. రాధాకృష్ణన్ (బి) జస్టిస్ దల్వీర్ భండారీ (సి) సిటి రామస్వామి (డి) పైఅందరూ
5. వరల్డ్ మలేరియా రోజుఎప్పుడు?
(ఎ) ఏప్రిల్ 26 (బి ఏప్రిల్ 7
(సి) మార్చి 21 (డి) మే 31
6. "ప్లాస్మోడియం ఫాల్సిపేరం అనే పరాన్నజీవి వలన వచ్చే వ్యాధి ఏది?
(ఎ) కలరా (బి) మలేరియా
(సి) పోలియో (డి) డెంగ్యూ
7. WHO లెక్కల ప్రకారం ఏ దేశంలో 1984 నుండి మలేరియా వ్యాధి లేదు?
(ఎ) భారతదేశం (బి) మాల్దీవులు
(సి) పాకిస్తాన్ (డి) శ్రీలంక
8. క్రీస్తుశకం 1623 నుండి 1659 మధ్యకాలంలో తమిళనాడులోని మధురై ప్రాంతాన్ని ఎవరు పరిపాలించారు?
(ఎ) తిరుమలై నాయక్ (బి) శ్రీకృష్ణదేవరాయలు
(సి) బుక్కరాయలు (డి) దేవరాయలు
9. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) పద్మభూషణ్ లియాండర్ పేస్
(బి) పద్మశ్రీ : అంజుంచోప్రా (సి) పద్మశ్రీ : బోని ఫేస్ ప్రభు (డి) పైవన్నీ
10. భారతదేశ ఆర్థికాభివృద్ధి రేటు తక్కువగా ఉండటానికి గల కారణాలేవి?
(ఎ) కరెంట్ అకౌంట్ డెఫిసిట్ (సిఎడి)
(బి) ఫిస్కల్ డెఫిసిట్ (సి) అత్యధిక ప్రభుత్వ వ్యయం & ద్రవ్యోల్బణం (డి) పైవన్నీ
11. 2013-14లో భారతదేశ కరెంట్ అకౌంట్ డెఫిసిట్ (సిఎడి) ఎంత? (బిలియన్ యుఎస్ డాలర్లలో)
(ఎ) 32 (బి) 88 (సి) 50 (డి) 60
12. 2013–14లో కేంద్రప్రభుత్వం వసూలు చేసిన ప్రత్యక్షపన్నులు ఎంత? (కోట్లరూపాయల్లో)
(ఎ) 5,00,000 (బి) 6,41,835
(సి) 6,00,000 (డి) 8,00,000
13. యూరోపియన్ యూనియన్ ఏ కారణం చూపుతూ భారతదేశ ఆలో&ఫంజో మామిడి పండ్లు నిషేధించింది మే 1, 2014 నుండి డిసెంబర్ 2015 వరకు?
(ఎ) "ఫ్రూట్ ఫ్లై" లచేతపాడు కావడం వలన (టొబాకో వైట్‌ఫ్లై) (బి) వైరస్
(సి) బాక్టీరియా (డి) బూజు
14. ఇయు మామిడి పండ్లతో పాటు వేటి దిగుమతులపై నిషేధం ప్రకటించింది?
(ఎ) ఎగ్‌ప్లాంట్స్ (వంకాయలవంటివి)
(బి) టోరోప్లాంట్స్, కాకరకాయలు
(సి) పొట్లకాయలు (డి) పైవన్నీ (ఫైటో శానిటరీ సర్టిఫికేషన్ సిస్టం క్రింద)
15. ప్రపంచంలో అత్యధికంగా మామిడి పండ్లను పండించే దేశం భారతదేశం. భారతదేశం ప్రతి సంవత్సరం సుమారు 70వేల టన్నుల మామిడి పండ్లను విదేశాలకు ఎగుమతి చేస్తుంది దీనిలో 80% ఎగుమతులు ఎక్కడకు వెలుతున్నాయి?
(ఎ) యుఎస్ఎ (బి) పశ్చిమ ఆసియాదేశాలకు
(సి) యుకె (డి) చైనా
16. భారతదేశ జాతీయ పండు ఏది?
(ఎ) యాపిల్ (బి) మామిడి
(సి) నారింజపండు (డి) ద్రాక్షపండు
17. భారతదేశానికి ఈ సంవత్సరం తక్కువ వర్షపాతంపడే సూచనలు ఉన్నాయని ఐఎండి వాతావరణశాస్త్రవేత్తలో చెపుతున్నారు? ఏ కారణం చేత?
(ఎ) 'ఎల్‌నినో' ప్రభావం జూన్ నుండి సెప్టెంబర్ వరకు ఉండే అవకాశం 40% ఉండటంచేత (బి) ఎండలు లేకపోవడం చేత (సి) చలిబాగా ఉండటంచేత (డి) వరదలు రావడంచేత
18. భారతదేశం ప్రతి ఏటా వరిధాన్యం ఎంత ఉత్పత్తి చేస్తుంది? (మిలియన్ టన్నులలో)
(ఎ) సుమారు 107 (బి) 50
(సి) 60 (డి) 80
19. 2014ని ఏ సంవత్సరంగా ప్రకటించారు?
(ఎ) 'ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ ఫ్యామిలీ ఫార్మింగ్" (కుటుంబ వ్యవసాయ అంతర్జాతీయ సంవత్సరం) (బి) దారిద్ర్యనిర్మూలన సంవత్సరం
(సి) జనాభా సంవత్సరం
(డి) ఆహార సంవత్సరం
20. భారతదేశంలో ఎన్ని అగ్రోక్లైమేట్‌జోన్లు ఉన్నాయి?
(ఎ) 130 (బి) 60
(సి) 70 (డి) 30
21. జాతీయ ఆహారభద్రతాచట్టంలో ప్రజా పంపిణీ కోసం చేర్చిన తృణధాన్యాలుఏవి?
(ఎ) రాగులు (బి) సజ్జలు (సి) జొన్నలు మరియు ఇతర మిల్లెట్స్ (పంటలు) (డి) పైవన్నీ
22. తృణధాన్యాలలో లభించే మైక్రో (సూక్ష్మ) పోషకపదార్థాలు ఏవి?
(ఎ) ఇనుము, అయోడిన్ (బి) జింక్ (సి) విటమిన్ ఎ & విటమిన్ బి12 (డి) పైవన్నీ
23. ఆర్మీ వైస్ ఛీఫ్ పదవిలో ఉండి, భారత ఆర్మీ, చీఫ్ పదవికి సీనియారిటీలో ఉన్నదెవరు?
(ఎ) లెఫ్టినెంట్ జనరల్ దల్బీర్‌సింగ్ సుహాగ్ (బి) జె.జె.సింగ్ (సి) ఆర్.కె. ధోవెన్
(డి) అరూప్‌రాహా
24. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) ఉత్తమనటులు : సూరజ్ వెంజరమూడు & రాజ్‌కుమార్ రావ్(బి) ఉత్తమనటి : గీతాంజలి థాపా (సి) నర్గీస్‌దత్ అవార్డ్ ఉత్తమఫీచర్ ఫిల్మ్ : థలైమురైగాల్ (డి) పైవన్నీ
25. సుఖాయ్ –30 (ఎస్‌యు–30) విమానం నుండి ప్రయోగించిన 'అస్త్రా' (ఆస్త్రా) క్షిపణి వివరాలేవి?
(ఎ) ఇది భారతదేశపు తొలి బివిఆర్ఎఎం (బియాండ్ విజువల్ రేంజ్ ఎయిర్ – టు – ఎయిర్) క్షిపణి (బి) 60 కిమీ, అంతకన్న ఎక్కువ దూరం వెళ్లగలదు (సి) అన్ని వాతావరణ పరిస్థితులలోను పనిచేయగలదు
(డి) పైవన్నీ దీన్ని డిఆర్‌డిఓ తయారు చేసింది
26. ఇటీవల వార్తల్లో వచ్చిన భగత్‌సింగ్ కేసులో పేర్కొన్న 'అనార్కలీ పోలీస్ స్టేషన్' ఎక్కడుంది?
(ఎ) లాహోర్, పాకిస్తాన్ (బి) హర్యానా
(సి) రాజస్థాన్ (డి) ఢిల్లీ
27. 'ఒడెస్సా' ఏ దేశంలో ఉన్న నగరం?
(ఎ) ఇటలీ (బి) ఉక్రెయిన్
(సి) డెన్మార్క్ (డి) నార్వే

28. ఆర్‌బిఐ సూచనల ప్రకారం 10 సంవత్సరాలకన్నా ఎక్కువ వయస్సుగల పిల్లలు ఎలాంటి ఎకౌంట్‌ని బ్యాంకులలో స్వతంత్రంగా తెరవవచ్చును?
(ఎ) కరెంట్ అకౌంట్ (బి) సేవింగ్స్ బ్యాంకు అకౌంట్
(సి) డిమాట్ అకౌంట్ (డి) ఎస్క్రో అకౌంట్
29. 500 సంవత్సరాల క్రితం మైకెలాంజెలో చెక్కిన డేవిడ్ శిల్పం ఏ మ్యూజియంలో ఉంది?
(ఎ) జర్మనీ (బి) ఫ్లోరెన్స్ మ్యూజియం, ఇటలీ
(సి) చైనా (డి) జపాన్
30. 2014 ప్రపంచ స్నూకర్ ఛాంపియన్ ఎవరు?
(ఎ) మార్క్ సెల్బీ (బి) రోనీ ఓ సుల్లివాన్
(సి) నీల్‌రాబర్ట్‌సన్ (డి) మైకేల్ ఫెరారీ
31. నిషేధించిన '.జల్లికట్టు'లో ఏ జంతువులు పాల్గొనేవి?
(ఎ) మేకలు (బి) ఎద్దులు
(సి) గొర్రెలు (డి) పులులు
32."జల్లికట్టు" ప్రాచీన కాలం నుండి ఉందని తెలిపే ప్రాచీన నవీన తమిళ గ్రంథాలు ఏవి?
(ఎ) 'కలిథోగయ్' (సంగమకాలపు గ్రంథం) మరియు వాడివాసల్ (బి) రామాయణం
(సి) శిలప్పదికారం (డి) మణిమేఖలై
33. ముళ్ళ పెరియార్ డ్యాం ఏ రాష్ట్రాల మధ్య వివాదానికి కారణం అయింది?
(ఎ) తమిళనాడు & కేరళ (బి) పుదుచ్చేరి
(సి) గోవా (డి) మహారాష్ట్ర
34. వాయు కాలుష్యంలో ఏ రకపు ధూళి కణాలు, ఆరోగ్యానికి చేటు తెస్తాయని ఇటీవల డబ్లుహెచ్ఓ ప్రకటించింది?
(ఎ) పార్టిక్యులేట్ మాటర్ 2.5 (పిఎం 2.5) మైక్రోమీటర్ (బి) పిఎం –10
(సి) పిఎం –25 (డి) ఇవేవికావు
35. యుఎన్ఓ రిపోర్ట్ ప్రకారం 60% ప్రసూతి మరణాలు (ఎంఎంఆర్) ఏ దేశాలలో అధికం?
(ఎ) ఇండియా : 50,000 (బి) నైజీరియా : 40,000 (సి) డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో : 21,000 (డి) పైవన్నీ వరుసక్రమంలో
36. మొదటి ప్రపంచయుద్ధం నాటికి 1914లో భారతదేశం నుండి ఎంతమంది బ్రిటీష్ సైన్యంలో చేరారు?
(ఎ) దాదాపు 1.5లక్షల మంది సైనికులు
(బి) 74,000 (సి) 70,000 (డి) 50,000
37. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) IPR : ఇంటిలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్
(బి) USTR : యుఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్
(సి) TRIPS : ట్రేడ్ రిలేటెడ్ ఇంటిలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ (డి) పైవన్నీ
38. 97ఏళ్ళ శ్యాంచరణ్ నేగి, ఎందువల్ల వార్తల్లో ఉన్నారు?
(ఎ) అక్టోబర్ 25, 1951 నాడు కిన్నోర్, హిమాచల్ ప్రదేశ్‌లో ఓటు వేసిన ప్రథమ భారతీయుడు (బి) స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఆయన్ని బ్రాండ్ ఎంబాసిడర్‌గా నియమించింది (సి) ఇప్పుడు ఆయన మళ్ళీ ఓటు వేసి రికార్డ్ సృష్టించారు (డి) పైవన్నీ
39."వరల్డ్ ఎర్త్‌డే " ఎప్పుడు?
(ఎ) మార్చి 21 (బి) ఏప్రిల్ 22
(సి) సెప్టెంబర్ 22 (డి) మే 31
40. 'రుపీ' & 'పేమెంట్' అనే పదాలతో సృష్టించిన 'రుపే' కార్డ్‌ల వివరాలేవి?
(ఎ) దీన్ని అన్ని ఎటిఎంలలో (1.6లక్షలకు పైగా ఉన్నాయి వాడుకోవచ్చును) (బి) ఎన్‌పిసి 'రుపే' కార్డ్‌ని అభివృద్ధి చేసింది (సి) ఇప్పటివరకు 17 మిలియన్ కార్డులు జారీ చేశారు (డి) పైవన్నీ (ఇటీవల దీన్ని రాష్ట్రపతి, జాతికి అంకితం చేశారు)
41. క్రొత్తగా తయారు చేసిన సూపర్‌హెవీ ఎలిమెంట్ (మూలకం) 117 వివరాలేవి?
(ఎ) కాల్షియం – 48 ఆయాన్లను, బెర్కిలియం – 249పై కుప్పించగా, కొత్త మూలకం తయారైంది (బి) 117 మూలకం పరమాణువు, సీసం పరమాణువు కన్నా 40 రెట్లు బరువైనది (సి) దీని ఆటమిక్ మాస్‌యూనిట్ : 294 (డి) పైవన్నీ
42. థాయ్‌లాండ్‌లో ఇంగ్లిక్‌సినవత్ర స్థానంలో ఎవర్ని ప్రధానమంత్రి విధులు నిర్వహించడానికి నియమించారు?
(ఎ) నివాట్టుంరాంగ్ బూన్ సోంగ్ పాయ్
(బి) తక్షిన్ సినవత్ర (సి) భూమిబోల్ అదుల్యదేజ్
(డి) షింజో అబే
43. రఘురాం రాజన్ కమిటీ రూపొందించిన కాంపోజిట్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ (సిడిఐ)లో గల అంశాలేవి?
(ఎ) తలసరి వినియోగం, గృహాలలో సదుపాయాలు, ఆరోగ్యం, విద్య (బి) పట్టణీ కరణ, కనెక్టివిటి (సి) ఫైనాన్షియల్ ఇన్‌క్లజన్ (డి) పైవన్నీ
44. వేటిని BIMARU రాష్ట్రాలంటారు?
(ఎ) బీహార్, మధ్యప్రదేశ్
(బి) రాజస్థాన్ (సి) ఉత్తరప్రదేశ్ (డి) పైవన్నీ
45. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్ ?
(ఎ) MPI : మల్టిడైమన్షనల్ పావర్టీ ఇండెక్స్
(బి) ABC : ఏచీవ్ మెంట్స్ ఆఫ్ బేబీస్ & చిల్డ్రన్ (సి) HDI : హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ (డి) పైవన్నీ
46. సార్వత్రిక లోక్‌సభ ఎన్నికలలో ఓటు వేసిన తొలి రాష్ట్రపతి ఎవరు?
(ఎ) కె.ఆర్. నారాయణన్ (1998) (బి) డా. ఎపిజె అబ్దుల్ కలాం (సి) శ్రీమతి ప్రతిభాదేవీ సింగ్ పాటిల్ (డి) ప్రణబ్ ముఖర్జీ
47. సుందర్ బన్స్‌లోని ఘోరామారాదీవి ఏ నది సంగమ ప్రదేశంలో ఉంది?
(ఎ) హుగ్లినది : బంగాళాఖాతం (దక్షిణ 24 పరగణాల జిల్లా) (బి) మహానది : బంగాళాఖాతం (సి) తపతి నది : అరేబియా సముద్రం (డి) సబర్మతి నది–అరేబియా సముద్రం
48. జాదవ్ పూర్ యూనివర్సిటీ & డబ్ల్యు డబ్ల్యుఎఫ్ కల్సి తయారు చేసిన నివేదిక ప్రకారం 2050 నాటికి పశ్చిమబెంగాల్‌లో ఎంతమంది క్లైమేట్ ఛేంజ్ కాందిశీకులు అవుతారు?
(ఎ) 10 లక్షలు (బి) 5 లక్షలు
(సి) 2 లక్షలు (డి) 16 లక్షలు
49. తొలి లోక్‌సభ ఎన్నికల వివరాలేవి?
(ఎ) 15-10-1951 నుండి 21-2-1952 వరకు నాలుగు నెలలపాటు ఎన్నికలు నిర్వహించారు (బి) తొలి లోక్‌సభ 2-4-1952 నాడు ప్రారంభమయింది (సి) 173, 212, 343 ఓటర్లున్నారు (డి) పైవన్నీ
50. 'యాన్ అన్ డాక్యుమెంటెడ్ వండర్ : మేకింగ్ ఆఫ్ ది గ్రేట్ ఇండియన్ ఎలక్షన్' పుస్తకాన్ని రాసిందెవరు?
(ఎ) ఎస్.వై.కురేషి (బి) జె.ఎం. లింగ్డో
(సి) మోహన్‌పరాశరన్ (డి) ఆదర్శ్ గోయెల్
51. 15వ ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమి (ఐఐఎఫ్ఎ) అవార్డ్‌ల వండగ ఎక్కడ నిర్వహించారు?
(ఎ) సిడ్నీ (బి) తంపా, ఫ్లోరిడా, యుఎస్ఎ
(సి) కాన్‌బెర్రా (డి) టోక్యో
52. 'ఫ్రేమ్' అనే మాట ఏ ఆటలో వాడతారు?
(ఎ) స్నూకర్ (బి) బ్యాట్‌మింటన్
(సి) టెన్నిస్ (డి) ఛెస్
53. ఆర్గనైజేషన్ ఫర్ ది ప్రొహిబిషన్ ఆఫ్ కెమికల్ వెపన్స్ (ఓపిసిడబ్ల్యు) ప్రధాన కార్యాలయం ఎక్కడుంది?
(ఎ) జెనీవా (బి) బ్రస్సెల్స్, బెల్జియం
(సి) రోం (డి) లండన్
54. బందర్ సెరిబేగవాన్ ఏ దేశ రాజధాని?
(ఎ) ఫిలిప్పైన్స్ (బి) బ్రూనీ
(సి) ఇండోనేషియా (డి) మలేషియా
55. ఏ పండును 'కింగ్ ఆఫ్ ఫ్రూట్స్" (పండ్లకి రాజు) అంటారు?
(ఎ) సపోటా (బి) మామిడి
(సి) టమోటా (డి) అరటిపండు
56. ఒక లూనార్ డే (రోజు)కి ఎన్ని భూమిరోజులతో సమానం?
(ఎ) 28 (బి) 7 (సి) 21 (డి) 40
57. చంద్రుడి మీద మట్టి ఎలా ఉంటుందో, అలాంటి మట్టి (బసాల్టిక్ & ఆంధ్రసైట్‌తో కూడిన రాళ్ళతో), భారతదేశంలో ఎక్కడుంది?
(ఎ) హిమాలయాలలో (బి) కున్నామలయ్ & సీతం పూడి, సేలంజిల్లా, తమిళనాడు
(సి) అండమాన్ దీవులు (డి) లక్షదీవులు
58. చంద్రయాన్ –2 ఎప్పుడు పంపిస్తారు?
(ఎ) 2017 (బి) 2020
(సి) 2018 (డి) 2021
59. డబ్ల్యుహెచ్ఓ ప్రకారం తక్కువ వాయుకాలుష్యం ఉన్నత భారతదేశ నగరాలేవి?
(ఎ) హసన్, కర్నాటక (బి) కొల్లాం (కేరళ)
(సి) పథానంథిట్ట (కేరళ) (డి) పైవన్నీ (గాలిలో అతి తక్కువగా ధూళి కణాలున్నాయి

60. 'ఎల్‌నినో' వాతావరణ పరిస్థితి ఎప్పుడు ఏర్పడుతుంది?
(ఎ) ఈక్విటోరియల్ పసిఫిక్ మహా సముద్రంలో నీరు మామూలు కన్నా ఎక్కువగా వేడెక్కినపుడు (బి) సూర్యుడి నుండి మాగ్నటిక్ స్టార్మ్స్ వచ్చినపుడు (సి) కాలుష్యం ఎక్కువైనపుడు
(డి) ఇవేవికావు

61. 'లాని' ఎప్పుడు ఏర్పడుతుంది?
(ఎ) ఆర్కిటికాలో మంచు కరిగినపుడు
(బి) ఈక్విటోరియల్ పసిఫిక్ మహాసముద్ర ప్రాంతనీరు మామూలుకన్నా బాగా చల్లబడినపుడు (సి) అంటార్కిటికా వాతావరణం మార్పు చెందినపుడు (డి) ఇవేవీ కావు

62. 'ఇండియన్ ఓషన్ డైపోల్' )ఐఓడి) దేని మీద ప్రభావం చూపిస్తుంది?
(ఎ) భారతదేశ నైరుతి రుతుపవనాల మీద
(బి) థారు ఎడారిమీద (సి) హిమాలయాల మీద (డి) ఇవేవికాదు

63. బోస్ఫోరస్ జలసంధి ఏ ఖండాలమధ్య ఉంది?
(ఎ) ఆసియా & ఐరోపా (బి) ఆఫ్రికా & ఐరోపా (సి) దక్షిణ అమెరికా & ఉత్తర అమెరికా
(డి) ఆస్ట్రేలియా & అంటార్కిటికా

64. గోల్డ్‌మాన్ ఎన్విరాన్‌మెంటల్ ప్రైజ్ ఎవరికిచ్చారు?
(ఎ) ఆడం జి. రీస్ (బి) రమేష్ అగ్రవాల్
(సి) క్రిస్టోఫర్ ఎ. సిమ్స్ (డి) తవక్కల్ కర్మాన్

65. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) 'ఆలిస్ ఇన్ కార్పోరేట్ లాండ్' తూలికా త్రిపాఠీ (బి) 'డిలివింగ్ గాడెస్' ఇసబెల్లాట్రీ
(సి) 'డామినెంట్ ఫైనాన్స్ & స్టాగ్నెంట్ ఎకానమీస్' సునంద సేన్ (డి) పైవన్నీ

66. 'ఫ్రాంకేన్ – స్కీటర్' ఏమిటి? వివరాలేవి?
(ఎ) జన్యుమార్పిడి చేసిన ఈ డిస్ ఈజిప్టిదోమ
(బి) బ్రెజిల్‌లో బాహియాలో జాకోబినా నగరంలో డెంగ్‌ఫీవర్ అధికంగా ఉంది
(సి) టెట్రాసైక్లిన్‌తో దీన్ని ప్రక్షాళన చేశారు
(డి) పైవన్నీ

67. యుఎస్‌ఎలో (కంప్యూటర్‌లో) డిజిటల్‌గా పునః నిర్మించిన సెంటిపీడ్ క్లబ్ మాస్ (లెక్లెర్‌కియా స్కోలో పెండ్రా) ఏ కాలంలో జీవించింది?
(ఎ) చేపలకాలం (బి) డైనోసార్లకాలం
(సి) ఉభయచరాలకాలం (డి) ఇవేవీకావు

68. జార్జ్‌పోల్క్ అవార్డ్ ఇటీవల ఎవరికిచ్చారు?
(ఎ) గ్లెన్ గ్రీన్‌వాల్డ్ & లారా పోయట్రాస్
(బి) టోమాస్ ట్రాన్స్‌ట్రోమర్ (సి) రాల్ఫ్ ఎం. స్టీన్‌మాన్ (డి) బ్రూస& ఎ. బట్లర్

69. అస్సాంలో నివశించే తెగలు ఏవి?
(ఎ) దింసాతెగ : కార్బిఆంగ్ లాంగ్ ప్రాంతంలో
(బి) టివాతెగ : కార్బి అంగ్ లాంగ్ ప్రాంతంలో
(సి) బోడో (డి) పైవన్నీ

70. సుప్రీంకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తి ఎవరు?
(ఎ) జస్టిస్ రాజేంద్రమల్ లోథా
(బి) అరుణ్‌మిశ్ర (సి) గోపాల్ సుబ్రమణియన్
(డి) జస్టిస్ జి రోహిణి

71. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) ఎండో అట్మాస్పియర్ : భూమి నుండి 50 కిమీ కన్నా తక్కువ ఎత్తులోగల వాతావరణం
(బి) ఎగ్జో అట్మాస్పియర్ : భూమి నుండి 50 కిమీ కి 80 కిమీకి మధ్యగల వాతావరణం
(సి) పిడివి : పృధ్వి డిఫెన్స్ వెహికల్ (డి) పైవన్నీ

72. 2013 సరస్వతి సమ్మాన్ అవార్డ్ ఎవరికిచ్చారు?
(ఎ) గోవింద్‌మిశ్రా (బి) శ్రీలాల్‌శుక్ల
(సి) చంద్రశేఖర్ కంబార్ (డి) శీర్షేందుడే

73. గోవిందమిశ్ర రాసిన పుస్తకాలేవి?
(ఎ) 'వే అప్నా చెహ్రా' & ధూల్‌పౌ థోంపర్
(బి) దోపహార్‌కిభోజన్ (సి) దీప్తికలక్‌తారి
(డి) సూనీ ఘూటికి సూరజ్

74. ఫెమినామిస్ ఇండియా 2014గా ఎవరు గెలుపొందారు?
(ఎ) కోయల్‌రాణా (బి) జటాలేకామల్హోత్రా
(సి) గెయిల్ డసిల్వా (డి) నవ్‌నీత్ కౌర్ ధిల్లాన్

75. పీటర్ మాథీస్సెన్ రాసిన పుస్తకాలేవి?
(ఎ) దిస్నోలియోపార్డ్ (బి) ఎట్‌ప్లే ఇన్‌ది ఫీల్డ్స్ ఆఫ్ ది లార్డ్ (సి) 'షాడో కంట్రీ' & ఇన్‌పారడైజ్
(డి) పైవన్నీ

76. పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న మార్షల్ దీవుల రాజధాని ఏది?
(ఎ) మజురో (బి) డెమాస్కస్
(సి) మెగడిషు (డి) షాంఘై

77. బికిని ఎటోల్ (దీవి) ఎక్కడుంది?
(ఎ) లక్షదీవులలో (బి) మార్షల్ దీవులలో
(సి) మినికాయ్ దీవులలో (డి) ఫాల్క్‌లాండ్‌లో

78. మిడిల్ ఈస్ట్ రెస్పిరేటరీ సిండ్రోం కోరోనా వైరస్‌ని ఎవరిలో కనుగొన్నారు?
(ఎ) సౌదీ అరేబియా వారిలో(బి) యుఎస్‌ఎ
(సి) ఇంగ్లాండ్ (డి) ఉక్రెయిన్

79. ఆర్‌కె రాఘవన్, జస్టిస్ జె.ఎన్. పటేల్, రవిశాస్త్రి కల్సి ఏ అంశాన్ని అధ్యయనం చేయనున్నారు?
(ఎ) గతంలో నిర్వహించిన ఇండియన్ ప్రీమియల్ లీగ్ మ్యాచ్‌లు (బి)ఫుట్‌బాల్ మ్యాచ్‌లు (సి) బ్యాడ్‌మింటన్ మ్యాచ్‌లు
(డి) ఇవేవీకావు

80. మంకీఫీవర్ ఎక్కడ రానున్నది?
(ఎ) కేరళ (బి) హిమాచల్‌ప్రదేశ్
(సి) అస్సాం (డి) మేఘాలయ

81. విభజన తర్వాత వచ్చే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన రాజధాని ఎంపిక కోసం నియమించిన కమిటి అధ్యక్షులెవరు?
(ఎ) కె.సి. శివరామకృష్ణన్ (బి) ప్రత్యూష్ సిన్హా (సి) జస్టిస్ శ్రీకృష్ణ (డి) వాంఛూ కమిటి

82. డిజిసిఎ ఇటీవల విమానాలలో వేటిని అనుమతించింది?
(ఎ) పోర్టబుల్ ఎలక్ట్రానిక్ డివైజెస్ (పిఇడిఎస్)
(బి) సెలఫోన్లు (ఫ్లైట్‌మోడ్‌లో)
(సి) లాప్‌టాప్‌లు (డి) పైవన్నీ

83. దుబాయ్‌లో ఉన్న బుర్జ్‌ఖలీషా ఎత్తు ఎంత?
(ఎ) 828మీటర్లు (బి) 500 మీటర్లు
(సి) 600 మీటర్లు (డి) 800 మీటర్లు

84. ఇటీవల కొండచరియ విరగడం వలన మట్టిలో కూరుకుపోయిన బదఖ్‌షాన్ ప్రాంత గ్రామం ఆఫ్ఘనిస్తాన్‌లో ఉంది దీని సరిహద్దులేవి?
(ఎ) తజికిస్తాన్ (బి) చైనా
(సి) పాకిస్తాన్ (డి) పైవన్నీ

85. ఒలెక్‌శాండల్ టర్చినోవ్ ఏ దేశయాక్టింగ్ అధ్యక్షుడిగా పనిచేశాడు?
(ఎ) జార్జియా (బి) ఉక్రెయిన్
(సి) స్లోవేకియా (డి) అర్మీనియా

86. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) FRA: ఫైనాన్షియల్ రిసొల్యూషన్ అథారిటి
(బి) FMI:ఫైనాన్షియల్ మార్కెట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్
(సి) TPO : టెంపొరరీ పబ్లిక్ ఓనర్‌షిప్
(డి) పైవన్నీ

87. అస్సాం సరిహద్దులేవి?
(ఎ) భూటాన్ (బి) అరుణాచల్‌ప్రదేశ్
(సి) నాగాలాండ్ & మేఘాలయ (డి) పైవన్నీ

88. దివా – సావంత్ వాడి ట్రెయిన్ ఇటీవల ఎక్కడ పట్టాలు తప్పింది?
(ఎ) నాగోథానే, రాయ్‌ఘడ్‌జిల్లా (బి) అస్సాం
(సి) పశ్చిమబెంగాల్ (డి) కర్ణాటక

89. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) 'ఆర్కిటెక్ సమ్మర్' : దామన్‌గాల్‌గట్
(బి) 'ది ఆటం ఆఫ్ ది పేట్రియార్క్' : గాబ్రియల్ గార్షియా మార్క్వెజ్ (సి) 'శావేజ్‌హార్వెస్ట్' : మొహిందర్‌సింగ్ శర్మ (డి) పైవన్నీ

**జవాబులు ( జూన్ 2014)**

| | | | |
|---|---|---|---|
| 1 – డి | 23 – ఎ | 45 – డి | 67 – ఎ |
| 2 – డి | 24 – డి | 46 – ఎ | 68 – ఎ |
| 3 – ఎ | 25 – డి | 47 – ఎ | 69 – డి |
| 4 – డి | 26 – ఎ | 48 – ఎ | 70 – ఎ |
| 5 – ఎ | 27 – బి | 49 – డి | 71 – డి |
| 6 – బి | 28 – బి | 50 – ఎ | 72 – ఎ |
| 7 – బి | 29 – బి | 51 – బి | 73 – ఎ |
| 8 – ఎ | 30 – ఎ | 52 – బి | 74 – ఎ |
| 9 – డి | 31 – బి | 53 – బి | 75 – డి |
| 10 – డి | 32 – ఎ | 54 – బి | 76 – ఎ |
| 11 – ఎ | 33 – ఎ | 55 – బి | 77 – బి |
| 12 – బి | 34 – ఎ | 56 – ఎ | 78 – ఎ |
| 13 – ఎ | 35 – డి | 57 – బి | 79 – ఎ |
| 14 – డి | 36 – ఎ | 58 – ఎ | 80 – ఎ |
| 15 – బి | 37 – డి | 59 – డి | 81 – ఎ |
| 16 – బి | 38 – డి | 60 – ఎ | 82 – డి |
| 17 – ఎ | 39 – బి | 61 – బి | 83 – ఎ |
| 18 – ఎ | 40 – డి | 62 – ఎ | 84 – డి |
| 19 – ఎ | 41 – డి | 63 – ఎ | 85 – బి |
| 20 – ఎ | 42 – ఎ | 64 – బి | 86 – డి |
| 21 – డి | 43 – డి | 65 – డి | 87– డి |
| 22 – డి | 44 – డి | 66 – డి | 89 – డి |

# మన దేశంలో ద్రవ్యవ్యవస్థ - పరిశీలన

మానవుడు కనుగొన్న ఎన్నో గొప్ప విషయాలలో ద్రవ్యం అతి గొప్పది. ప్రతిదేశంలోనూ ధనానికి అత్యంత ప్రాధాన్యం వుంది. ధనం మూలం మిదం జగత్' డబ్బు అంటే కొండమీద కోతి కూడా దిగివస్తుంది అనే సామెతను బట్టి ధనం ప్రాముఖ్యతను మనమందరం ఎరిగినదే. మెకానిక్స్‌లో చక్రానికి, రాజనీతి శాస్త్రంలో ఓటుకు ఉన్న ప్రాధాన్యం అర్థశాస్త్రంలో డబ్బుకు ఉంది.

ద్రవ్య వ్యవస్థ ఏర్పడకముందు ప్రపంచంలో 'వస్తు మార్పిడి పద్ధతి' అమలులో ఉండేది. అయితే ఈ పద్ధతిలో అనేక ఇబ్బందులు అంటే ఇరువైపుల నుండి కోర్కెల మధ్య సమన్వయం లోపించటం విలువల కొరత కుదరక పోవడం, విభజనకు వీలు లేకుండుట విలువల నిధి అంటే నిల్వ చేయటానికి సాధ్యపడకపోవడం వంటి అనేక ఇబ్బందులు ద్రవ్య ఆవిర్భావానికి దారితీశాయి.

ఏదైతే వినిమయ సాధనంగా (మార్చుకోవడానికి) సర్వాంగీకారం పొంది, విలవలకు కొలమానంగా చట్టం దేనిని నిర్ణయిస్తుందో దానిని 'ద్రవ్యం' అంటారు. ప్రపంచంలో తొలిసారిగా క్రీ.శ. 9వ శతాబ్దంలో పేపర్ కరెన్సీని చైనా ప్రవేశపెట్టింది. అయితే, క్రీ.శ. 17వ మరియు 18వ శతాబ్దం నుండే పేపర్ కరెన్సీని పెద్ద ఎత్తున వాడటం జరుగుతున్నది. మన దేశంలో తొలి బంగారు నాణెం గుప్తులకాలంలో క్రీ.శ. 390 – 550 మధ్యలో వెలువడిందని తెలుస్తోంది. ఆ తరువాత తొలి రూపాయిని వెండితో ముద్రించిన ఘనత క్రీ.శ. 1542లో షేర్‌షా సూరికే దక్కుతుంది. మొదటి సారిగా మన దేశంలో క్రీ.శ. 1882లో బ్రిటీష్‌వారి కాలంలో పేపర్ కరెన్సీని ప్రవేశపెట్టారు. 1947లో మన దేశానికి అంతర్జాతీయ ద్రవ్యనిధి లో సభ్యత్వం లభించింది. అప్పటి నుంచి మన రూపాయి మారకం విలువను అంతర్జాతీయ ప్రమాణాల ఆధారంగా నిర్ణయించడం మొదలైంది.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను 1935లో స్థాపించారు. మన దేశంలో ద్రవ్యాన్ని ముద్రించి చెలామణి చేసే అధికారం ఒక్క రిజర్వ్‌బ్యాంక్‌కే ఉంది. దీని కేంద్ర కార్యాలయం ముంబాయిలో ఉంది.

1955లో భారతీయ నాణేల ముద్రణ సవరణ చట్టం వచ్చింది. ఈ చట్టాన్ని అనుసరించి రూపాయిని దశాంశ పద్ధతి లోకి మార్చారు. అంతకు పూర్వం మన దేశంలో కాణీలు, అణాలు, అర్ధణాలు, పావలాలు అర్ధరూపాయి చలామణిలో ఉండేవి. అప్పుడు రూపాయికి 16 అణాలు. 1962 మార్చిలో దశాంశ పద్ధతిలో మొట్టమొదటి పైసా నాణెం అమలులోకి వచ్చింది. ఇక అప్పటి నుంచి కాణీలు స్థానంలో పైసా నాణాలు అమలులోకి వచ్చాయి. రూపాయి విలువ రెండు రకాలుగా పేర్కొనవచ్చు. 1. అంతర్గత విలువ 2. బాహ్య విలువ.

**అంతర్గత విలువ :** అంతర్గతంగా రూపాయి విలువ దాని కొనుగోలు శక్తిపై ఆధారపడి ఉంటుంది. ధరలు పెరిగితే తక్కువ, ధరలు తగ్గితే ఎక్కువ వస్తు సేవలను కొనుగోలు చేయగలం. ధరలు తగ్గితే ద్రవ్యం విలువ పెరుగుతుంది. ధర పెరిగితే ద్రవ్యం విలువ తగ్గుతుంది.

**బాహ్య విలువ :** బాహ్యవిలువ అంటే దేశం వెలుపల అని అర్థం. దీనినే విదేశీ మారకపు రేటు అని అంటారు. ఇది అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. అయితే, ఈ అంశాల గూర్చి తెలుసుకునేముందు అసలు విదేశీ మారకపు విలువ అంటే ఏమిటో తెలుసుకోవాలి.

**డా. యస్. విజయ్ కుమార్**
అర్థశాస్త్రంలో విశ్రాంత అసోసియేట్ ప్రొఫెసర్, సెల్ : 09885101372

ఒక వస్తువు ధర ఏవిధంగానైతే దానికున్న డిమాండ్ మరియు సప్లయిల ఆధారంగా నిర్ణయించబడుతుందో ఆ విధంగానే ఒక దేశపు కరెన్సీ విలువ అంతర్జాతీయంగా అంటే ఇతర దేశాలకరెన్సీలతో దానికున్న డిమాండ్ సప్లయిల ఆధారంగా నిర్ణయించబడుతుంది. దీనినే విదేశీ మారకపు రేటు అంటారు. మన విదేశీమారకం రేటు 1971 వరకు బ్రిటీష్ పౌండ్‌తో ముడిపడింది. ఆ తరువాత నేరుగా 1975 నుంచి అమెరికన్ డాలర్‌తో ముడిపడింది.

ఇక ఇప్పుడు విదేశీమారకం రేటు నిర్ణయించే కొన్ని ముఖ్యమైన అంశాల గూర్చి తెలుసుకుందాం. ఈ అంశాలన్ని కూడా అంతర్జాతీయ ప్రమాణాలకు లోబడి వుంటాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధి ఈ ప్రమాణాల మార్గదర్శక సూత్రాలను రూపొందించి అమలులో సభ్య దేశాలకు సహకరిస్తుంది. మన దేశంలో రూపాయి మారకం రేటు మార్చి 1993 నుండి విదేశీ మారకం మార్కెట్ ఆధారంగా నిర్ణయించబడుతున్నది.

మారకం రేటు నిర్ణయించే అంశాలు

**1. ద్రవ్యోల్బణం రేటు :** ఇతర దేశాలతో పోల్చినప్పుడు, ఒక దేశంలో దీర్ఘకాలంగా ద్రవ్యోల్బణం రేటు తక్కువగా ఉండాలి. అప్పుడే ఆదేశ కరెన్సీ విలువ పెరగుతుంది. ఉదా: అమెరికా, గ్రేట్‌బ్రిటన్.

**2. వడ్డీరేట్లు :** ఎక్కువ వడ్డీరేట్లు విదేశీపెట్టుబడిదార్లను ఆకర్షిస్తాయి. దీనివల్ల విదేశీ పెట్టుబడులు పెరిగి, ఆదేశపు కరెన్సీ విలువ పెరుగుతుంది.

**3. కరెంట్ ఖాతా :** అంటే ఒక దేశపు ఎగుమతులకు, దిగుమతులకు సంబంధించిన సూచిక. ఒక దేశపు ఎగుమతుల విలువ దిగుమతుల విలువ కంటే ఎక్కువగా ఉంటే ఆ దేశపు కరెన్సీ విలువపెరుగుతుంది. తక్కువగా ఉంటే తగ్గుతుంది.

**4. ప్రభుత్వ రుణం :** అంతర్జాతీయంగా ప్రభుత్వంచేసే అప్పులు ఉదాహరణకు అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రపంచ బ్యాంక్ లేదా ఇతర దేశాల నుంచి చేసే రుణాలు ఎక్కువగా ఉంటే అది ద్రవ్యోల్బణానికి దారితీసి ఆ దేశ కరెన్సీమారకం విలువ తగ్గుతుంది.

**5. రాజకీయ అస్థిరత :** ఒక దేశంలో రాజకీయ అస్థిరత వల్ల ఆ దేశ వృద్ధిరేటు తగ్గి ఆ దేశపు కరెన్సీమారకం విలువ తగ్గుతుంది.

**6. ద్రవ్యలోటు :** ద్రవ్యలోటు అదుపులో ఉంటే ఆ దేశపు కరెన్సీ మారకం విలువ పెరుగుతుంది.

మన దేశంలో ద్రవ్యసృష్టి బాధ్యత రిజర్వుబ్యాంకుది. 1956 నుంచి మనదేశంలో 'కనిష్ఠ రిజర్వ్ పద్ధతి' ఆధారంగా ద్రవ్యసృష్టి జరుగుతున్నది. ఈ పద్ధతిననుసరించి కేంద్రబ్యాంక్ వద్ద ఉండాల్సిన బంగారం, విదేశీమారకం నిల్వలకు కనిష్ఠ పరిమితిని నిర్ణయిస్తారు. నోట్లు జారీ చేయడానికి గరిష్ఠపరిమితి ఏమీ ఉండదు. దేశంలో నెలకొన్న ద్రవ్యోల్బణ పరిస్థితులు మరియు ఇతర పరిస్థితులను ఉదా: కరవు, యుద్ధపరిస్థితులననుసరించి నోట్లను ముద్రించవచ్చు. ఈ పద్ధతిననుసరించి కేంద్ర బ్యాంకు తన వద్ద కనీసం 115 కోట్ల విలువైన బంగారాన్ని 400 కోట్ల రూపాయల విలువైన విదేశ మారక నిల్వలు (ఉదా: అమెరికా డాలర్లు, బ్రిటన్ పౌండ్లు మొదలైనవి) ఉంచుకోవాలి. అయితే 1957లో ఈ కనిష్ఠ నిధులను ఇంకా తగ్గించారు. దీనిననుసరించి విదేశీమారక నిల్వలు మరియు బంగారం విలువ మొత్తం 200కోట్లు రూపాయలకు తగ్గకూడదు. ఇందులో బంగారం నిల్వల విలువ 115 కోట్ల రూపాయలకు తగ్గరాదు. అయితే, ఈ పరిమితులను ఎప్పటికప్పుడు పరిస్థితతులను బట్టి పునః సమీక్షిస్తూ ఉంటారు. ఈ విధంగా నిల్వలను ఉంచడం దేశ ఆర్థిక భవిష్యత్తు దృష్ట్యా క్షేమకరం. అందచేతనే 1991 జూలైలో మన దేశంలో నెలకొన్న విదేశీమారక సంక్షోభాన్ని సమర్థవంతంగా అరికట్టకలిగాం. ఆనాడు రిజర్వు బ్యాంకు వద్ద ఉన్న విదేశ మారకం నిల్వలలో కొన్ని నిల్వలను కొంత బంగారాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ వద్ద కుదువబెట్టి మనకు కావాల్సిన విదేశీ కరెన్సీని యుఎస్ డాలర్లను అప్పుగా తీసుకొని మన ఆర్థిక పరిస్థితిమెరుగైన తరువాత తీర్చివేయడం జరిగింది.

కరెన్సీని అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య ముద్రిస్తారు. మన దేశంలో కరెన్సీని నాసిక్ (మహారాష్ట్ర), దేవాస్ (మధ్యప్రదేశ్), మైసూర్ (కర్నాటక), నోయిడా (యుపి), మరియు బెంగాల్‌లోని సాల్బని లో ముద్రిస్తారు. కాగా, నాణాలను బొంబాయి, కలకత్తా, హైదరాబాద్‌ల్లో ముద్రిస్తారు.

ఒక దేశంలో ద్రవ్యం విలువ అంతర్గతంగా బహిర్గతంగా అంటే ఆ దేశపు మారకం రేటు పెరగడానికి ఎల్లప్పుడూ ఎగుమతుల విలువ దిగుమతుల విలువ కంటే ఎక్కువగా ఉండేలా చూడటం, ద్రవ్యోల్బణ రేటును ఆరోగ్యకరమైన వృద్ధిరేటుకు అనుకూలంగా నియంత్రించడం, ఉన్నతమైన వృద్ధిరేటును సాధించి నిలకడగా ఉండేటట్లు చర్యలు గైకొనడం, నిరుద్యోగ సమస్యను తగ్గించడం, ప్రభుత్వ రుణాన్ని ద్రవ్యలోటును అదుపులో ఉంచుకోవడం, విదేశీ సంస్థాగత పెట్టుబడులదాలర్ల విశ్వాసాన్ని చూరగొనడం మొదలైన చర్యలను చేపట్టాలి. ■

# మెట్టసాగు వ్యవసాయం

భారతదేశం వ్యవసాయ ప్రధాన దేశం. దేశ జనాభాలో నేటికీ 67శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. దేశ ఆర్థికాభివృద్ధిలో వ్యవసాయరంగం తనవంతు వాటాని ఇస్తుంది. ఇటువంటి వ్యవసాయరంగం కొన్ని చోట్ల మెరుగైన జీవనాన్ని ఇవ్వలేక పోతున్నది. కారణం అత్యల్ప వర్షపాతం, చాలావరకు సారహీనమైన నేలలు మరియు ప్రత్యామ్నాయ నీటి వనరుల కొరత కలిసి వ్యవసాయ రంగాన్ని రెండవ కోవకు చెందినదిగా చేస్తున్నాయి. దేశ వార్షిక వర్షపాతం అన్ని ప్రాంతాలలో ఏకరీతిన వుండదు. తద్వారా దేశంలోని అన్ని రాష్ట్రాలోనూ మెట్ట భూములు దర్శనమిస్తున్నాయి. సాధారణ వర్షపాతం 750 మి.మీ లేదా తక్కువ వార్షిక వర్షపాతం కలిగివున్న ప్రాంతాలలో బీడు భూములు కలిగి వుంటాయి. ఈ ప్రాంతాలలో నీటి పారుదల సౌకర్యాలు కూడా అంతంత మాత్రంగానే వుంటాయి. తుఫానులు ఒకవైపు, కరువు మరోక వైపు రాష్ట్రాన్ని పీడిస్తున్నాయి. **రాష్ట్రంలోని వర్షపాతంలో భిన్నత్వం, అనిశ్చితి ఎక్కువ. మొత్తం విస్తీర్ణంలో 60శాతం కంటే ఎక్కువ విస్తీర్ణంలో 900 మి.మీ. కన్నా తక్కువ వర్షం పడుతుంది. తద్వారా రాష్ట్రంలోని అధిక శాతం భూములు బీడు భూములుగా మారాయి.** రాష్ట్రంలో 17.2 లక్షల హెక్టార్లు భూమి ప్రభుత్వ కాలువలు క్రింది సాగు అవుతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో భూమి ఉపయోగం వివిధ ప్రాంతాలలో వివిధ రకాలుగా వున్నది. డెల్టా ప్రాంతాలలో నీటి పారుదల వున్న చోట్ల సాంద్ర వ్యవసాయ పద్ధతి అమలులో వుంది. మెట్ట ప్రాంతాలలో కొంత భూమి వర్షాధారం మీద, మరి కొంత భాగం గొట్టపు బావులు, మోటారు బావులు మీద ఆధారపడి వినియోగమవుతోంది.

గత 25 సం.రాలలో మన రాష్ట్రంలో వ్యవసాయానికి ఉపయోగపడుతున్న భూమి మరియు వ్యవసాయేతర కార్యాలకు ఉపయోగ పడుతన్న భూమి, అడవుల క్రింద వదిలిన భూముల విస్తీర్ణం పెరిగింది. వ్యవసాయానికి పనికి వచ్చి బీడుగా వున్న భూమి క్రమంగా తగ్గుతుంది. **రాష్ట్రంలోని ప్రాంతాలవారీగా పరిశీలిస్తే తెలంగాణాలో అడవుల భూభాగం కాస్త ఎక్కువగా వున్నది. కడప జిల్లాలో బంజరు భూముల విస్తీర్ణం అధికంగా వుంది. అనంతపురం జిల్లా మొత్తం మెట్ట ప్రాంతంగా వుండి ఎడారిని తలపిస్తుంది.** వ్యవసాయేతర ఉపయోగం మీద వున్న భూములు నెల్లూరు జిల్లాలో ఎక్కువ గానూ, మెదక్ జిల్లాలో తక్కువగానూ వున్నాయి. తెలంగాణా ప్రాంతంలో సాగులో వున్న నికర భూమి ఎక్కువగా వున్నట్లు కనిపిస్తుంది. కోస్తాంధ్ర ప్రాంతాలైన కృష్ణా, గుంటూరు మరియు ఉభయ గోదావరి జిల్లాల్లో భూమి వినియోగం అత్యధికంగా వుంది. ఇది ఇలా వుండగా దేశ జనాభాలో 67శాతం నుండి 70శాతం వరకు ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. గణనీయంగా జనాభా రేటు పెరిగి పోతుండటంతో సహజ వనరులైన భూమి, నీరు పెరుగుతున్న జనాభాకి కొరతగా మారుతున్నాయి. వీటికి తోడు వర్షపాతం కూడా తగ్గుముఖం పట్టడంతో రాష్ట్రంలోనే కాకుండా దేశం మొత్తంలో కూడా వ్యవసాయ భూములు బీడు భూములుగా మారుతున్నాయి.

ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌లోని మెట్ట సాగు వ్యవసాయంపై ప్రత్యేక పరిశీలనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెట్టసాగు వ్యవసాయం, దీనికి రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన పథకాలు, అదే విధంగా రాష్ట్రంలో వర్షపాతం, వనరుల అభివృద్ధి నీటి పారుదల వ్యవస్థలతో పాటు 2005-06 సం. నుండి 2011-12 సం. నాటికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూముల విస్తీర్ణంలో వచ్చిన మార్పులు, తదితర విషయాలు ఈ వ్యాసంలో పరిశీలించడం జరిగింది.

**మెట్టభూములు**

నీటి పారుదల సౌకర్యం కొరతగా ఉన్న బీడు భూములు లేదా మెట్ట భూములు అని చెప్పవచ్చును. మెట్ట భూములు అన్ని

**ఎం. స్వర్ణప్రగతి,** పరిశోధక విద్యార్థి, e-mail : pragati0920@gmail.com
**డా. ఎం. అనిత,** అసిస్టెంట్ ప్రొఫెసర్, యోగివేమన విశ్వవిద్యాలయం, కడప)

ప్రాంతాలలో ఒకే విధంగా వుండవు, నీటి యొక్క పరిమాణాన్ని బట్టి నిర్ణయింపబడుతాయి. మెట్ట భూములు నాలుగు రకాలు. అవిః 1) పొడి ఉప తేమ 2) పాక్షిక శుష్క 3) శుష్క 4) ఘన శుష్క ఈ ప్రాంతాలలో సగటు వర్షపాతం 750 మి.మీ. నుండి 1100 మి.మీ. వరకు నమోదవుతుంది. సాధారణంగా ఇది కరువు ప్రాంతంగా పిలువ బడుతుంది. ఈ ప్రాంతాలలో శుష్క ప్రాంతం (19.6శాతం), పాక్షిక శుష్క (37శాతం), పొడి ఉప తేమ (21శాతం) గాను వుంటుంది. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో 500 మి.మీ. కంటే కూడా సగటు వార్షిక వర్షపాతం తక్కువగా వుంది. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ సగటు వర్షపాతం 940 మి.మీ గా వుండి పొడి ఉప తేమ ప్రాంతంగా వుంది. రాష్ట్రంలోని వ్యవసాయం దాదాపుగా వర్షాధారమైనది.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత బీడు భూముల స్థితిగతులు

రాష్ట్రంలో బీడు భూముల సంఖ్య ఎక్కువగా విస్తరించియున్నది. 2006-2011 సంవత్సరాల మధ్య కాలంలో వీటి యొక్క విస్తరణను ఈ క్రింది పట్టిక ద్వారా పరిశీలించవచ్చు.

క్రింది పట్టికను గమనిస్తే 2006-07 సం.గాను రాష్ట్రంలో వార్షిక వర్షపాతం 857 మి.మీ. నమోదు కాగా, అదే సంగలో బీడు భూముల సంఖ్య 31.66 హెక్టార్లుగా విస్తరించియుంది. సేద్యయోగ్యం కాని వ్యర్థాలు క్రింద 6.95 హెక్టార్లు కాగా ఇతర బీడు భూములు 15.83 హెక్టార్లుగా వుంది. తదుపరి సంవత్సరం 2007-08 గాను వార్షిక వర్షపాతం 1080 మి.మీ. నమోదు కావటంతో ఆ సం.కుగాను బీడు భూముల విస్తీరణ తగ్గింది. అదే విధంగా 2008-09 లో కూడా పరిశీలించవచ్చు. 2009-10కి గాను అతి తక్కువ వార్షిక వర్షపాతం 760 మి.మీ. నమోదు కావడంతో ఆ సంగకుగాను 33.61 హెక్టార్లు బీడు భూములు విస్తరించి అత్యధిక శాతంగా నమోదయ్యాయి. ఇదే సం.లో ఇతర బీళ్ళు సంఖ్య కూడా 16.27 హెక్టార్లు నమోదైంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరాన్ని కరువు సంవత్సరంగా ప్రకటించింది. 2010-11 సం.గాను వార్షిక వర్షపాతం అత్యధికంగా 1227 మి.మీ. రికార్డు స్థాయిలో నమోదు కావటంతో రాష్ట్రంలో విస్తరించియున్న బీడు భూముల సంఖ్య అత్యల్పంగా 22.29 హెక్టార్లు గా వుంది.

ప్రస్తుత బీడు భూముల సంఖ్య పెరగడానికి ఇతర కారణాలు

1) ఖరీఫ్ కాలం 2011 సం.లో తూర్పు గోదావరి లోని 13 మండలాలలో పంట విరామంని ప్రకటించటం.

2) రాష్ట్రంలో 34,000 హెక్టార్ల భూమి ఇంకా బీడు భూముల విస్తీర్ణంలో వుండటం.

3) కాలువల ద్వారా సాగయ్యే భూములకు ఆలస్యంగా నీటిని సరఫరా చేయటం.

4) మద్దతు ధరలు లేక పోవటం.

5) స్టోరేజి నిల్వలకు తగిన సౌకర్యాలు లేక పోవటం.

పై కారణాలు వలన ప్రత్యక్షంగా కాకపోయినా పరోక్షంగా సాగుభూములలో సేద్యానికి తగిన సౌకర్యాల కొరత వలన పంట భూములను సైతం బీడు భూములుగా మార్చటానికి దోహద పడుతున్నాయి.

**ఆంధ్రప్రదేశ్‌లో వర్షపాతం (2011-12)**

కోస్తాంధ్ర ప్రాంతంలో సాధరణ వర్షపాతం 1078.1, వాస్తవంగా 830.6గా వుండి తరుగుదల రాయలసీమ, తెలంగాణాలలో పోలిస్తే ఓ మోస్తారుగా వుంది. కానీ తెలంగాణ కంటే కూడా రాయలసీమ సాధారణ మరియు వాస్తవిక వర్షపాతం తగ్గుదల ని గమనించవచ్చు. కేవలం 714.1 మి.మీ. మాత్రమే 2011-12 సం.గాను నమోదైంది.

**(ప్రస్తుత బీడుభూములు హెక్టార్లలో)**

| క్రమ సంఖ్య | సంవత్సరం | వార్షిక వర్షపాతం (మి.మీ) | ప్రస్తుత బీడు భూముల విస్తీరణ | సేద్యయోగం కాని వ్యర్థాలు | ఇతర బీళ్ళు | మొత్తం |
|---|---|---|---|---|---|---|
| 1. | 2006-07 | 857 | 31.66 | 6.95 | 15.83 | 54.44 |
| 2. | 2007-08 | 1080 | 27.19 | 6.59 | 15.00 | 48.78 |
| 3. | 2008-09 | 847 | 26.24 | 6.50 | 14.88 | 47.62 |
| 4. | 2009-10 | 760 | 33.61 | 6.47 | 16.27 | 56.35 |
| 5. | 2010-11 | 1227 | 22.29 | 6.26 | 14.90 | 43.45 |

రాష్ట్రంలో సగటు వర్షపాతం 89.6 సెం.మీ. జూన్ నుండి అక్టోబర్ వరకు మూడింట రెండు వంతుల వర్షం పడుతుంది. మిగిలిన వర్షపాతం నవంబర్ నుండి డిసెంబర్‌లలో నమోదవుతుంది. రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో వర్షపాతం రికార్డు ఇలా వుంది.

కోస్తా జిల్లాలు, ఉత్తర తెలంగాణా – 40శాతం నుండి 50శాతం వరకు

మధ్య తెలంగాణా, నెల్లూరు, చిత్తూరు – 30శాతం నుండి 40శాతం

కడప. కర్నూలు, అనంతపురం, మహబూబ్‌నగర్ – 20శాతం నుండి 30శాతం వరకు 0.4 మి.మీ.గా నమోదైంది. సాధారణ వర్షపాతం 940.1 మి.మీ.గా నమోదు కావటంతో వర్షపాత తగ్గుదల 23శాతంగా నమోదైంది. వీటిని క్రింద ఇవ్వబడిన పట్టికలో పరిశీలించవచ్చును.

**ఆత్మహత్యల్లోనూ అగ్రస్థానం**

రాష్ట్రంలో 26 లక్షల మంది (21శాతం) రైతులకు మాత్రమే రుణాలు అందుతున్నాయని ప్రభుత్వమే పేర్కొంది. అంటే వడ్డీ వ్యాపారుల ప్రాబల్యం తగ్గలేదు. పంట వేసే తీరు మారలేదు. ఆశించిన రీతిలో సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రాలేదు. ఉపాధి హామీతో కూలీల అందుబాటు గగనమైంది. అంతిమంగా వ్యవసాయం కునారిల్లింది. **రైతుల ఆత్మహత్యలు దేశంలో వేలు దాటి లక్షల సంఖ్యకు చేరుకున్నాయి. గడిచిన పదేళ్ళలో రాష్ట్రంలో 23 వేల రైతులు, దేశంలో దాదాపు లక్షన్నర మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు.** రాష్ట్రంలో పదేళ్ళలో వ్యవసాయోత్పత్తి కొంతమేర పెరుగుతున్నా, పంటల సగటు ఉత్పాదకత మాత్రం ఆశించిన రీతిలో పెరగలేదు. కొన్ని పంటల్లో పతనమైనది. దీంతో రైతుకు నికరంగా సమకూరే ఆదాయం క్షీణిస్తున్నట్టే, ఇదే ఆత్మహత్యలకు దారి తీస్తుంది. 2000–2005 సం. మధ్య కాలంలో ఒక్క అనంతపురం జిల్లాలోని రైతులు దాదాపు 490 మంది రైతులు ఆత్యహత్యలకు పాల్పడ్డారు. కారణం అనంతపురం జిల్లాలో మెట్ట తప్ప మరో జీవన వనరులులేని ఎడారి ప్రాంతం. ఈ ప్రాంతంలో వేరుశెనగ పంటకు మాత్రమే అధిక ప్రాధాన్యం వుంది. ఆతరత్ర పంటలు పండించడానికి రైతు అవసరాలైన రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందులు, ఇతర వాణిజ్య పంటలకు ధరలు కొన్ని సందర్భాలలో పెరగక పోవటం, మార్కెట్‌లో పంటకు తగిన గిట్టుబాటు ధర లేక పోవటం కురిసే అతి తక్కువ వర్షపాతం కూడా కురవవలసిన సమయంలో కురవక పోవటంలో పంటలు గ్యారంటీగా పండుతాయన్న నమ్మకం లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

**మెట్ట సాగు వ్యవసాయం పై ప్రభుత్వ పథకాలు**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వివిధ రకాలైన బంజరు భూములకు మంచి నీటి సంరక్షణకు వివిధ రకాల పథకాలను ప్రవేశ పెట్టింది.

**1) ఇందిర ప్రభ : ఈ పథకం క్రింద బంజరు భూముల పంపిణీయే కాక, ఇంతకు ముందు పంచిన బీడు భూములను సేద్యానికి యోగ్యంగా అభివృద్ధి చేసే కార్యక్రమాన్ని "ఇందిర ప్రభ" పేరిట రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.** రాళ్ళ గుట్టలు, మెట్ట పల్లాలతో నిండియున్న ఈ భూములను బాగు చేసి వ్యవసాయానికి అనువుగా మార్చటం చాలా ఖర్చుతో కూడుకున్న ప్రక్రియ. రోజువారీ కూలీపై జీవనం సాగించే పేద వర్గాలు ప్రభుత్వం తమకు కేటాయించే అర ఎకరం / ఎకరం భూమి కేటాయించి, స్వాధీన పరిచిన, దానిని సాగు బడిలోనికి తేవటానికి అశక్తులవుతున్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో భూములు పొందిన బడుగు వర్గాలు ఏళ్ళు గడిచిన వాటిలో బావులు తవ్వించిగాని, గట్లు ఏర్పాటు చేసిగాని ఆ భూములను అభివృద్ధి పరచలేక పోతున్నారు. ఇటువంటి వారికి ఈ పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వం సాయం చేస్తుంది. ఇప్పటి వరకు దాదాపు 50 లక్షలు ఎకరాలకు ఈ పథకం కింద రుణం మంజూరు చేసింది.

**2) జలయజ్ఞం :** మన రాష్ట్రంలో లభించే మొత్తం 2745 టి.యం.సిల నీటిలో మనం ఉపయోగిస్తున్నది కేవలం 1700 టి.యం.సి.ల నీటిని మాత్రమే, అంటే సుమారు మూడో వంతు నీటిని సద్వినియోగం చేయలేకపోతున్నాము. వరదలొస్తే 4 వేల టి.యం.సి.ల నీరు వృధాగా సముద్రంలోకి పోతుంది. కాగా 1955–56లో నీటి పారుదల కింద సాగయ్యే భూములు 32 లక్షల ఎకరాలుండగా 2000–01 నాటికి 45 లక్షల ఎకరాలకు పెరిగింది. ఒక్క నీటి బొట్టు కూడా వృధా కాకుడదనే ఉద్దేశ్యంతో "జల యజ్ఞానికి" రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. తద్వారా అనేక వేల వ్యవసాయ భూములకు సాగునీరు అందించవచ్చు.

**3) గ్రామీణాభివృద్ధి :** గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టపరచడానికి వివిధ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. క్షామ పీడిత ప్రాంత అభివృద్ధి పథకం కింద 2005 వరకు 11 జిల్లాలకు 3,540 వాటర్ షెడ్ నిర్మాణాలను చేపట్టారు. దీనివల్ల 16.27 లక్షల హెక్టార్ల భూమి అదనంగా సాగులోకి వస్తుంది. ఎప్పుడూ కరువుతో విలవిలలాడే అనంతపురం జిల్లాలో ఎడారి ప్రాంత అభివృద్ధి పథకం క్రింద 3.31 లక్షల హెక్టార్లకు సాగునీరు అందించడానికి 772 వాటర్ షెడ్‌లను నిర్మిస్తున్నారు. బంజరు భూముల అభివృద్ధిపథకం క్రింద 19 జిల్లాలలో 5–1/2 లక్షల హెక్టార్ల భూమిని సాగులోనికి తెస్తున్నారు. ఈ పథకాల అమలువల్ల బీడు భూముల్లో పంటలు పండించడమే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పించటం కూడా జరుగుతుంది.

**నీటి పారుదల వ్యవస్థ – వనరుల అభివృద్ధి**

అత్యంత ప్రాముఖ్యత వున్న ప్రకృతివనరు 'నీరు' భూమిపై శతకోటి ప్రాణులకు నీరు ప్రాణాధారం. నీటి లభ్యతపైనే సమాజాభివృద్ధి ఆధారపడివుంది. పంచభూతాలలో అత్యంత విలువైన జలం భారత

దేశపు నదులలోకి వర్షపాతంవల్ల, కొంతమేరకు మంచువలన చేరుతుంటుంది. రాష్ట్రం విషయానికి వస్తే ప్రధాన నదులైన కృష్ణా, గోదావరి, పెన్నా, ఇంకా లనేక ఇతర నదులు తెలంగాణ, రాయల, కోస్తాంధ్రాలలో ప్రవహిస్తున్నాయి. నీరు వ్యవసాయ రంగానికి, విద్యుచ్ఛక్తికి, ఉత్పత్తికి, పరిశ్రమల రంగాలకు, ఎంతో అవసరం, అయితే వ్యవసాయం కోసం నేటికి కూడా మన రాష్ట్రంలో వర్షంపై ఆధారపడవలసి వస్తుంది. కాబట్టి రాష్ట్రంలో వర్షపాతం సమృద్ధిగా లేనపుడు నీటి కొరత ఎదుర్కొవటంలో పాటు వ్యవసాయ పనులు కుంటుపడుతున్నాయి. అదే కాలంలో జలవిద్యుచ్ఛక్తి, తద్వారా పారిశ్రామిక ఉత్పత్తి తగ్గుతున్నాయి. అందువల్ల కృతిమ పద్ధతుల్లో వ్యవసాయం చేయవలసి వస్తుంది. దేశంలోని నీటి ప్రవాహ పరిమాణంలో రాష్ట్రం 9వ స్థానంలో వుంది.

**సుమారు17.2 లక్షల హెక్టార్ల భూమి ప్రభుత్వ కాలువల కింద సాగవుతుంది. దీనిలో కోస్తాంధ్రా ప్రాంతంలో సాగవుతున్న భూమి 13,12,901 హెక్టార్లు, ఇది నీటివనరుల సాగుభూమిలో 90శాతం పైగా వుంది.** ఈ ప్రాంతంలో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు కాలువల క్రింద ఎక్కువగా సాగు చేయబడుతున్నాయి. రాయలసీమ ప్రాంతంలోనూ బావుల ద్వారా ప్రధానంగా నీటిపారుదల సౌకర్యం కల్పించబడుతుంది. తెలంగాణ ప్రాంతంలోనూ బావుల ద్వారా నీటిపారుదల జరుగుతుంది.

రాష్ట్రంలో గోదావరి 75,206.08 చ॥ కిలో మీటర్లు, కృష్ణానది 64,440.91 చ. కి.మీ., పెన్నానది 48,113.13 చ॥ కి.మీ., ఇతర నదులు 71,813.23 చ. కి.మీ. మేర ప్రవహిస్తున్నాయి. ప్రాంతాల వారీగా రాష్ట్రంలో ఆయా ప్రాంతాలకు ఈ క్రింది విధంగా పంపిణీ అవుతుంది.

| | | |
|---|---|---|
| కోస్తా | .......... 377.7 T.M.C. | ...... 49.2శాతం |
| తెలంగాణా | .......... 266.83 T.M.C. | ...... 34.8శాతం |
| రాయలసీమ | .......... 122.7 T.M.C. | ...... 16.0శాతం |
| ఆవిరి ద్వారా నష్టం | .......... 330.00T.M.C. | ...... – |
| మొత్తం | .......... 800.00 T.M.C. | ...... – |

**ప్రాంతీయ అసమానతలు – నదీ జలాలు**

రాష్ట్రంలోని మూడు ప్రాంతాలైన కోస్తా, తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో నీటి వనరుల దృష్ట్యా ప్రాంతీయ వ్యత్యాసాలు ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. తెలంగాణా ప్రాంతంలో కృష్ణా, గోదావరి నదులు ప్రవహిస్తున్నప్పటికి నీటి పారుదల ప్రాజెక్టులు పెద్దగా లేవ పోవటంవల్ల, వర్షపాతం స్వల్పంగా వుండటంతో వ్యవసాయపరంగా ఈ ప్రాంతం వెనుక బడివుంది. అలాగే రాయలసీమ కూడా వర్షఛాయ ప్రాంతం కావటంతో నిత్యం తీవ్ర దుర్భిక్ష్యాన్ని ఎదుర్కొంటుంది. కోసాంధ్ర దిగువన వుండటంతో కృష్ణా, గోదావరి నదులు విస్తారంగా వినియోగంలోకి రావటంవల్ల రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల కంటే కోస్తాంధ్ర ప్రాంతం వ్యవసాయ పరంగా పురోభివృద్ధి సాధించింది. రాష్ట్రంలోని **ప్రముఖ నదులైన కృష్ణా, గోదావరి నదుల కింద సాగునీటి విస్తీర్ణం అత్యధికంగా కోస్తాంధ్రలో వుండుటవలన మిగతా ప్రాంతాల ప్రజలు తాము నష్ట పోతున్నామన్న భావనతో ఉద్యమాలకు దిగుతున్నారు. ఫలితంగా వివిధ ప్రాంతాల ప్రజలు మధ్య విభేదాలు రగులుతున్నాయి.**

**మెట్ట సాగు వ్యవసాయానికి నూతన పద్ధతులు:**

1) ఆయకట్టు నీటిని తిరిగి వినియోగించేందుకు దాన్ని శుద్ధి చేసే టెక్నాలజీలపై పెట్టుబడులు పెట్టడం.
2) మైక్రో బయోలాజికల్ పద్ధతులు వాడటం.
3) మైక్రో న్యూట్రియెంట్లు, బయోమాస్‌ను వినియోగించటం వంటి చర్యలతో బంజరు భూముల సాగు.
4) సమగ్ర, ఆధారపడదగ్గ వ్యవసాయ వ్యూహాన్ని రూపొందించడానికి రాష్ట్ర వ్యవసాయాభివృద్ధి అథారిటీ (SADA)ని ఏర్పాటు చేయటం.
5) అధిక దిగుబడి నిచ్చే వంగడాలను అందుబాటులోనికి తేవటం.
6) నీటి పారుదల సౌకర్యాలను విస్తృతం చేయటం.

ముగింపు: రాష్ట్రంలో పెరుగుతున్న విస్తీర్ణంమేర కొంత ఉత్పత్తి అధికంగా కనిపిస్తొందే తప్ప భారీ పెరుగుదల నమోదు కావటంలేదు. పైగా ఆయా పంటల్లో హెక్టారుకు సగటు ఉత్పాదకత క్షీణిస్తుండటం గమనార్హం. వీటికి కారణం రాష్ట్రంలో సాగునీటి వసతి ఆశించినంత పెరగక పోవటమే.

రాష్ట్ర వ్యాప్తంగా 43 లక్షలకుపైగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్స్ వున్నాయని అంచనా, వీటిలో అధిక భాగం తెలంగాణా, రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో వున్నాయి. గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలోని మెట్ట ప్రాంతాలలో కూడా బోరు బావులే వ్యవసాయనికి ఆధారం. గత నాలుగు సం.రాలుగా బోరుబావుల క్రింద సేద్యం కూడా క్షీణించింది. అనావృష్టి పరిస్థితులు రాష్ట్రాన్ని కుంగదీయటంతో కరువు ప్రాంతాలలో పంటలన్నీ ఎండిపోయాయి. రాష్ట్రంలో అత్యధిక జనాభా ఆధారపడ్డది వ్యవసాయం పైనే కనుక మౌలిక సదుపాయాలకు మెరుగు పరచటంతో పాటు నీటి లభ్యత, టెక్నాలజీని వాడితే దిగుబడి పెరగటంతో పాటు రైతాంగ జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. రాష్ట్రంలో మెట్టసాగు వ్యవసాయం ఎక్కువగా కొనసాగుతన్నప్పటికి, దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ఆహారోత్పత్తుల ఎగుమతులలో అగ్రగామిగా వుండటంతో పాటు 'దక్షిణాది ధాన్యాగారం' గా పిలువబడుతుండటం గమనించదగ్గ విషయం. ■

# భారతీయ వ్యవసాయం - సవాళ్ళు, భవిష్యత్ ప్రణాళిక

ఎన్నికల ఉత్సాహంలో2014 వేసవి మునిగి ఉండగా, భారతీయ వ్యవసాయ రంగం మాత్రం ఆశాజనకం రుతుపవనాల రాకకోసం వేచి చూస్తోంది. ఎల్ నీనో వచ్చే అవకాశాలున్నాయా? ఇది కరువు పరిస్థితుల వైపు తీసుకెళ్ళి వ్యవసాయ ఉత్పత్తులపై వ్యతిరేక ప్రభావం చూపనుందా? జీవనాధారంకోసం వ్యవసాయంపై ఆధారపడిన వారిపై ఎలాంటి ప్రభావం ఉంటుంది? రైతుల ఆత్మహత్యల మాటేంటి? ఈ ప్రశ్నలు మనకు వ్యవసాయ సంక్షోభం, సంబంధిత ఇతర అంశాల అభివృద్ధిలోని సంక్షోభాన్ని గుర్తు చేస్తాయి. **వ్యవసాయంలో తక్కువ రాబడి, పోషకాహారలేమి, ప్రణాళిక లోపం, ఉత్పత్తి ఉత్పాదకతలు తగ్గి రైతు ఆదాయం కోల్పోయే పరిస్థితులను సృష్టిస్తున్నాయి.** వీటిని అధిగమించడానికి ప్రత్యామ్నాయ ప్రణాళికల ఆలోచన చేయాల్సిఉంది.

**వ్యవసాయ సంక్షోభం**

వ్యవసాయం, వ్యవసాయోత్పత్తుల వాటా స్థూల జాతీయోత్పత్తిలో (1990–2000 ధరల ప్రకారం) 1972 – 73లోని 41శాతం నుండి 2009–10నాటికి 14.6శాతానికి తగ్గింది. ఇదే కాలంలో వ్యవసాయంలో ఉద్యోగిత 73.9 శాతం నుంచి 53.2 శాతానికి పడిపోయింది. దీని అర్థం వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో నిమగ్నమైన కార్మికులు, వ్యవసాయేతర రంగాల్లో ఉన్న కార్మికుల కన్నా ఉత్పాదకత నిష్పత్తిలో గణనీయంగా వెనుకబడి ఉన్నారు. ఈ ఉత్పాదకత 1972–73లో 24.5శాతం ఉండగా 2009–10లో 15 శాతానికి తగ్గింది.

వ్యవసాయ లెక్కల ప్రకారం కమతాల పరిమాణం బాగా తగ్గింది. 1970–71 నుంచి 2010–11 మధ్యకాలాన్ని పరిశీలిస్తే అతి చిన్న కమతాల (అనగా ఒక హెక్టారు కన్నా తక్కువ) పరిమాణం 51శాతం నుంచి 67.1 శాతానికి పెరిగింది. చిన్న కమతాలు (1 నుంచి 2 హెక్టారుల మధ్య) పరిమాణంలోగలవి 18.9శాతం నుంచి 17.9శాతానికి తగ్గాయి. ఒక మాదిరి కమతాలు (అనగా 2 నుంచి 4 హెక్టార్లు) పరిమాణం 15శాతం నుంచి 10 శాతానికి తగ్గాయి. నాలుగు నుంచి 10 హెక్టార్ల సైజు గల కమతాలు 11.2శాతం ఉంచి 4.2 శాతానికి తగ్గాయి. పది హెక్టార్లకన్నా ఎక్కువ సైజు ఉన్న భారీ కమతాలు 3.9శాతం నుంచి 0.7 శాతానికి తగ్గాయి. అనగా మొత్తం మీద కమతాల క్షీణత నష్టదాయకంగా ఉంది.

సగటు వ్యవసాయ కుటుంబాల ఆదాయ వ్యయాలు 2002–2003లో నిర్వహించిన ఒక అంచనా ప్రకారం అతిచిన్న కమతాలకు రూ. 1659 మరియు రూ. 2482లు, మధ్యతరహా కమతాలకు రూ. 2493 మరియు రూ. 3148లు గాను అలా వ్యత్యాసం పెరుగుతూ వచ్చింది. దీనికి తోడు మూడవవంతు ఆదాయానికి కరువు దెబ్బ, దీనితో **సగటున రోజుకి రైతు కుటుంబాల ఆదాయం ఎనిమిది రూపాయల కన్నా తక్కువగా రికార్డు అయింది. వృద్ధిరేటు ఆరు శాతంగా అశావహంగా ఉంటే 2013–14 వ్యవసాయ సీజన్ ముగిసేనాటికి ఇది రెట్టింపై 16 రూపాయలకు చేరుతుందని అంచనా.** వ్యవసాయం ఇంత నష్టదాయకంగా ఉన్నప్పటికీ దేశ జనాభాలో సగానికిపైగా (వ్యవసాయేతర ఉపాధి అవకాశాలు పరిమితంగా ఉండడంతో) ఇంకా వ్యవసాయాధారంగానే జీవిస్తున్నారు.

**ప్రపంచ ఆకలి సూచి (గ్లోబల్ హంగర్ ఇండెక్స్) 2013 ప్రకారం 73 దేశాల జాబితాలో అనేక ఆఫ్రికన్ దక్షిణాసియా దేశాలకన్నా దయనీయంగా మనదేశం 63వ స్థానంలో ఉంది. దేశ వ్యవసాయ నివేదిక (స్టేట్ ఆఫ్ ఇండియన్ అగ్రికల్చర్ (2012–13) ప్రకారం తలసరి ఆహార ధాన్యాల లభ్యత 1991లో 510 గ్రాముల స్థాయి నుంచి 2011 నాటికి 463 గ్రాములకు పడిపోయింది.** దీన్నే మరో విధంగా జాతీయ ప్రతిచయన సర్వే సంస్థ (నేషనల్ శంపిల్ సర్వే) తన 1993–94, 2004–05 మరియు 2009–10 సంవత్సరాల మూడు నివేదికల్లోను రోజువారి తలసరి పోషకాహార లభ్యత తగ్గినట్లు సూచించింది. ఇందుకుగల కారణాలలో ప్రజల ముఖ్య ఆహారాన్ని

**శ్రీజిత్ మిశ్రా**
విజిటింగ్ ప్రొఫెసర్, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్

జొన్నల నుంచి బియ్యం, గోధుమలవైపు మళ్లించడం, తృణధాన్యాల ఉత్పత్తి తగ్గడం మొదలైనవి ఉన్నాయి.

**వ్యవసాయ సంక్షోభం అంటే చాలా మందికి రైతుల ఆత్మహత్యలే కళ్లముందుకు వస్తాయి. అయితే మొత్తం వ్యవసాయం రంగ సంక్షోభంలో ఇది ఒక దుష్ఫలితమేగాని ఇతర నష్టాలు లేవని కాదు. వ్యవసాయ రంగంలో దేశంలోని ఇతరత్రా ఆత్మహత్యల ఉదంతాలను పరిశీలిస్తే వ్యవసాయేతర కారణాలకన్నా వ్యవసాయ సంబంధిత కారణాలే ఎక్కువ.** కొన్ని సంవత్సరాల గణాంకాలలో రైతు ఆత్మహత్యలు ఇతర కారణాలను కూడా జోడించడం వల్ల ఈ సంఖ్య అధికంగా కనిపిస్తోంది. ఉదాహరణకు 2010-12 వరకూ మూడేళ్లకాలంలో ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కేరళలో ఈ గణాంకాలు అధికంగా నమోదయ్యాయి. ఇదే కాలానికి చత్తస్‌గడ్, కర్నాటక, మరియు మధ్యప్రదేశ్‌లలో కొన్ని ఆత్మహత్యలను ఉపాధి సంబంధిత ఆత్మహత్యలుగా చూపడం వంటి కారణాలవల్ల గణాంకాలు తక్కువగా నమోదయ్యాయి.

**వ్యవసాయ అభివృద్ధిలో సంక్షోభం**

వృద్ధిరేటులో 1981 - 82 నుంచి 1993-94, 1993 - 94 నుండి 2004-05, 2004-05 నుంచి 2010-11 మూడు వర్గాల సంవత్సరాల గణాంకాలను విశ్లేషిస్తే మొదటి వర్గంలో మిగిలిన రెండు వర్గాల (2.7శాతం, 3 శాతం)కన్నా అధికంగా (3.3శాతం)గా నమోదైంది. ఈ ధోరణి 2012-13 సంవత్సరం మినహాయించి (తక్కువ వర్షపాతం వల్ల) 2013-14 వరకూ కొనసాగింది. **మామూలుగా రైతు వర్షాధార పంటల వల్ల అధిక దిగుబడిలేదా ధరాఘాతాలకు గురవుతుంటాడు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో నీరు, విద్యుత్‌ల కొరతవల్ల దిగుబడి ఘాతమే అధికంగా ఉంటుంది. దీనికి తోడు నకిలీ విత్తనాలు, పురుగుమందులబెడద, తరుచుగా మారుతున్న వాతావరణ పరిస్థితులు.** అంతేకాక అంతర్జాతీయ పరిస్థితులు అనగా అమెరికా, ఐరోపాల వ్యవసాయ సబ్సిడీల దెబ్బ అదనం. ఎంతోకాలంగా రైతు తన వ్యవసాయ అవసరాలకోసం మార్కెట్లపైనే ఆధారపడుతున్నాడు. పరిశోధన విస్తరణ అనేది ఇంకా అందని ద్రాక్షగానే ఉంది. దీంతో సరఫరా దారుల డిమాండును అనుసరించి ఉత్పత్తి జరుగుతోంది. వ్యవసాయ ఉపకరణాలపై ప్రైవేటు నియంత్రణ, మార్కెట్‌లో నకిలీ ఉపకరణాల లభ్యత వంటి ప్రమాదాలు రైతుకు నిరంతరం ఉంటూనే ఉన్నాయి. అంతేకాక రోజు రోజుకు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం విద్యావంతులైన రైతులను కూడా నిస్సహాయునిగా చేస్తోంది.

ఏ సంస్థకైనా తగినంత మొత్తంలో సకాలంలో దొరికే రుణసదుపాయం అత్యవసరం. అయితే భారతీయ రైతుకు మాత్రం ఆ సదుపాయం లేదు. అంతేకాక **వ్యవసాయ రుణాలు అంటే ఒకేరకమైన పనులకు పదే పదే రుణం అందించడమే కాని గుణాత్మకమైన విస్తరణకు చోటు లేదు. దీనితో ఇతర ఆటుపోట్లతో రైతుకు ప్రభుత్వం అందించే రుణ సదుపాయాలు ప్రతికూలంగా మారడంతో అధిక వడ్డీలతో ప్రైవేటు రుణాల పాత్ర పెరుగుతున్నది.** అనగా వాతావరణ సమస్యలకు మార్కెట్ సమస్యలకు అదనంగా ఉపకరణాలు సంక్షోభం బాధిస్తోంది. ఎరువులు క్రిమిసంహారకాలను అవసరమైన దానికన్నా తక్కువ లేదా ఎక్కువగా ఉపయోగించడం వల్ల దిగుబడి పశుసంపద రైతుల ఆరోగ్యం కొన్ని కొన్ని సార్లు భూగర్భజలాలపై కూడా ప్రతికూల ప్రభావం చూపడం వంటివి అన్నమాట! ఉపకరణాల లభ్యతను పెంచి సాగుభూమిని మరింత విస్తరించడాన్ని ఈ సమస్యకు పరిష్కారంగా భావించాలి. రెండవ హరిత విప్లవం లేదా సతత హరిత విప్లవం వంటివి ఈ వ్యూహంలో భాగాలు. దీనికి ప్రత్యామ్నాయమే లేదని భావం.

ప్రత్యామ్నాయ విధానం - **ఆచరణలో ప్రతి విషయానికి అనేక ప్రత్యామ్నాయాలున్నాయి. స్థలాన్ని బట్టి కాలాన్నిబట్టి తేడాలుండవచ్చు. అన్ని ప్రాంతాల్లో ఒక సమస్యకు ఒకే దోసు పరిష్కారం పనిచేయదు.** ఫలితంగా సహజ వనరుల ఆధారిత ప్రత్యామ్నాయ పరిష్కారాలకై అన్వేషణ బహుముఖమైంది. ప్రతి పంటకు దిగుబడి క్రమం వేరు వేరుగా ఉండడంతో ఒకే రకమైన వాతావరణ పరిస్థితి అనుకూల ఫలితాలను ఇవ్వదు. కనుక మిశ్రమ పంటల విధానం, వ్యవసాయంతోపాటు పశుపాలన సంకీర్ణమయ్యాయి. అందువల్ల ఖర్చులు కలిపి వస్తాయి. మొత్తం మీద సరైన పరిజ్ఞానం, తగినన్ని వనరుల లభ్యత అనుకూలమైన మార్కెట్ అవకాశాలతో కూడిన నిరంతర నియంత్రణ సత్ఫలితాలిస్తోంది.

బహుళ ప్రత్యామ్నాయాల అందుబాటు విధానం (మల్టిపుల్ ఆల్టర్నేటివ్స్ ఎగ్జిస్ట్ (ఎం.ఎ.ఇ.)లో ఇటీవలి కాలంలో ప్రారంభమైన నూతన పద్ధతులలో వర్షాధార వ్యవసాయ పునరుత్తేజిత కార్యక్రమం (రివైటలైజింగ్ రెయిన్ ఫెడ్ అగ్రికల్చర్ నెట్‌వర్క్ ఆర్.ఆర్.ఎ-ఎన్) ఒకటి. ఈవిధానంలో సమాజంలోని వివిధ వర్గాల ప్రజలను భాగ స్వాములను చేస్తారు. ఇటువంటి ప్రయోగాత్మక ప్రాజెక్టులను దేశంలోని విభిన్న వాతావరణ పరిస్థితులున్న ప్రాంతాల్లో చేపట్టారు. నీరు భూమి, విత్తనం, పశుసంపద, మత్స్య సంపద మరియు రుణ సదుపాయాల్లో అధునాతన పరిజ్ఞానాన్ని ఈ ప్రాజెక్టుల్లో సాంకేతిక విభాగం మరియు ఐక్యరాజ్య సమితివారి ఫుడ్ & అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ఆసక్తి కనబరుస్తున్నాయి. మొత్తంమీద భారతీయ వ్యవసాయం సంక్షోభంలో ఉంది ప్రతి ఒక్క అంశానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కారాలు వెతకడమే సుస్థిర ఆహార భద్రతకు మార్గం. ■

# 1990 దశకంలో వ్యవసాయ రంగ పనితీరు

వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ ఒప్పందం అమలుతో 1990 నుంచి ప్రపంచ వ్యాప్తంగా, భారతదేశంతో సహా వ్యవసాయ రంగం పెను క్లిష్టమైన సవాళ్లను కొన్ని సంవత్సరాలపాటు ఎదుర్కొంది. దీనికి ప్రధాన కారణం వ్యవసాయ ఉత్పత్తుల ధరలు గణనీయంగా తగ్గడమే. ధరల పతనం కారణంగా 1990 దశకం మధ్యలో వ్యవసాయ ఉత్పాదకత తగ్గుదల స్పష్టంగా కనిపించింది. పర్యవసానంగా ఎన్నో అవాంఛనీయమైన పరిణామాలు చోటు చేసుకున్నాయి. తద్వారా వ్యవసాయ రంగం సంక్షోభంలోకి నెట్టబడింది. పతనాన్ని అరికట్టి మందకొడిగా నున్న వ్యవసాయ రంగ వృద్ధిరేటును ఇదివరకటి స్థాయికి తీసుకురావడం గొప్ప సవాలుగా మారింది. ఈ సవాలును ధీటుగా ఎదుర్కొనేందుకు **కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో చర్యలు చేపట్టాయి. 2004-05, నుండి 2012-13 మధ్యకాలం (9 సంవత్సరాలు)లో వ్యవసాయ రంగాభివృద్ధి మునుపటి స్థాయికి చేరుకొంది. వ్యవసాయేతరంగా అభివృద్ధి మందగించినప్పటికీ వ్యవసాయరంగం పునర్జీవం పొందింది.**

వృద్ధిరేటు పెరుగుదలతోపాటు ప్రాంతీయ సమానత్వం, పోషక విలువల లభ్యతలో భద్రత వంటి అంశాలలో అభివృద్ధి గోచరించింది. ఏవిధంగా చూసినా సాధించిన విజయాలు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకొన్నప్పటికీ, ఈ విజయాలతో సమానమైన విజయాలు ఎక్కడా నమోదు కానప్పటికీ, వీటిపట్ల వ్యక్తం కావాల్సినంత హర్షం దేశవ్యాప్తంగా వెల్లడికాలేదు. దేశ జనాభాలో చాలా శాతం హరిత విప్లవం మోజు నుంచి బయటపడకపోవడంతో సాధించిన విజయాలను గుర్తించలేకపోయారు. ఈ విజయాలు కేవలం ఒక ప్రాంతానికో, ఒకటి లేదా రెండుపంటలకు మాత్రమే పరిమితం కాలేదు. ఆహార పదార్థాల ధరల పెరుగుదల నీడలు ఆహార ఉత్పాదక రంగం సాధించిన విజయాలు మరుగునపడేలా చేశాయి. దేశ వ్యవసాయ రంగం భవిష్యత్‌ను నిర్దేశించాలంటే 1990 దశకం మధ్యలో సంభవించిన వ్యవసాయ రంగ పతనం తదనంతర అభివృద్ధి గురించి సరైన అవగాహన ఎంతైనా అవసరం. ప్రస్తుత అధ్యయనం ఉద్దేశ్యం గత దశాబ్దంతో పోల్చి చూస్తే వ్యవసాయ రంగంలో చోటు చేసుకొన్న పరిణామాలను అంచనావేసి పదేళ్లలో తాజాగా సాధించిన విజయాలను మదింపు చేయడమే!

**అభివృద్ధి తీరు & కూర్పు**

ఎనిమిదివ పంచవర్ష ప్రణాళికా కాలంలో (1992-93-1996-97)లో సాలీనా వ్యవసాయాభివృద్ధిరేటు ఐదుశాతంగా నమోదైంది. తొమ్మిదవ పంచవర్ష ప్రణాళిక (1992-2002) వ్యవసాయాభివృద్ధి లక్ష్యం సాలీనా 4.5శాతం. అయితే తొమ్మిదవ, పదవ పంచవర్ష ప్రణాళికల కాలంలో నమోదైన వృద్ధి శాతం సాలీనా 2.48 మాత్రమే. పదకొండవ, పన్నెండవ పంచవర్ష ప్రణాళికల కాలంలో వ్యవసాయాభివృద్ధి లక్ష్యాన్ని 4శాతంగా నిర్ణయించారు. పదకొండవ ప్రణాళికా కాలంలో, గత రెండు పంచవర్ష ప్రణాళికా కాలాల కంటే భిన్నంగా సగటున 4.06శాతం వృద్ధి నమోదైంది.

12వ పంచవర్ష ప్రణాళికా మొదటి సంవత్సరం నమోదైన వృద్ధి 1.4% మాత్రమే. రెండవ సంవత్సరానికి (2013-14) ముందస్తు అంచనాల ప్రకారం నమోదైన వృద్ధిశాతం 4.6శాతం, 9వ 10వ పంచవర్ష ప్రణాళికల కాలంలో, అంటే సుమారు10 సంవత్సరాలపాటు, 2.5శాతంగా ఉన్న వృద్ధిరేటు త్వరితంగా 3.5శాతం చొప్పున ఎగబాకింది. ఖచ్చితంగా ఏ సంవత్సరం నుంచి ఈ మార్పు గోచరించిందో తెలుసుకోవడం, మార్పునకు ముందుగల పరిణామాలు గమనించడం ఎంతో ఆసక్తితో కూడుకున్న అంశాలు.

2012లో రమేష్ చంద్, పారాపురతు జరిపిన అధ్యయనం ప్రకారం 1995-96లో జిడిపిలో విరామం పొడచూపింది. దరిమిలా వృద్ధిలో పతనం ప్రారంభమైంది. తిరిగి 2004-05లో ఏర్పడిన విరామంతో తిరిగి వృద్ధిరేటులో పెరుగుదల నమోదైంది. వ్యవసాయ రంగానికి సంబంధించి జిడిపిలో ఇటువంటి పరిణామాలే 1971-72 నుండి 1980-81 మధ్య సంభవించాయి. 2003-04 నుండి 2012-13 మధ్య కాలంలో ఇవి సమసిపోయాయి. పదేళ్ళకాలాన్ని కొలబద్ధగా పరిగణించి పరిణామాలను అంచనా వేసినట్లయితే

---

**రమేష్‌చంద్,** న్యూఢిల్లీలోని జాతీయ వ్యవసాయ ఆర్థిక అంశాల విధాన పరిశోధన సంస్థ డైరెక్టర్,
జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థలో ప్రొఫెసర్ . e-mail : rc@ncap.res.in

మార్పులు విరామాలు 1996-96లోను, 2005-06లోను సంభవించినట్లు తెలుస్తోంది.

దీని ప్రకారం గత రెండు దశాబ్దాలుగా ఉన్న వ్యవసాయ రంగ పనితీరును రెండు దశలుగా విభజించవచ్చును. మొదటి దశ 1995-96 నుండి 2005-06వరకు. ఈ కాలంలో వ్యవసాయ రంగ వృద్ధిరేటు మందగించింది. రెండవ దశ మొదలైంది. 2005-06 సంవత్సరంలో. ఈ కాలంలో వ్యవసాయ రంగం కోలుకొని వృద్ధిరేటు వేగవంతమైనది. 2004-05 మొదలుకొని పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని గత రెండు దశాబ్దాలకాలంలో సాధించి వృద్ధిరేటుతో సరిపోల్చడమైనది. జిడిపిలో వ్యవసాయం, అనుబంధ రంగాల పాత్రకు సంబంధించిన సమాచారం 2012-13 సంవత్సరం వరకే లభ్యమైంది. అంటే తొమ్మిది సంవత్సరాల కాలానికి సంబంధించిన సమాచారం అందుబాటులో ఉంది.

దీని ప్రకారం దేశంలోని వ్యవసాయ రంగం 1988-89 నుంచి 1996-97 వరకు గల కాలంలో 3.15శాతం వృద్ధిని పాలీనా నమోదు చేసింది. ఆ తరువాత తొమ్మిది సంవత్సరాల కాలంలో ఇది 1.92శాతం తగ్గిపోయింది. ఇది వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపడంతోపాటు, వ్యవసాయదారుల జీవనోపాధులకు గొడ్డలి పెట్టుగా పరిణిమించింది. జాతీయ ఆహార భద్రతకు పెనుసవాలుగా మారింది.

వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలో నుంచి వెలికితీసేందుకు 10వ పంచవర్ష ప్రణాళిక, 11వ ప్రణాళికల కాలంలో ఎన్నో చర్యలు చేపట్టారు. తత్ఫలితంగా 2004-05నుండి 2012-13 మధ్య కాలంలో వ్యవసాయ రంగ వృద్ధిరేటు 3.75శాతానికి పెరిగింది. వ్యవసాయ రంగం వెనుకటి వృద్ధిరేటును సాధించడం దేశానికే గర్వకారణం.

**విస్తృతాభివృద్ధి**

వ్యవసాయ ఉత్పాదన వృద్దిరేటు కేవలం కొన్ని విభాగాలకు లేదా కొన్ని సమూహాలకు లేదా కొన్ని ప్రధాన ఉత్పత్తులకు మాత్రమే పరిమితం కాలేదు. ఈ అభివృద్ధి వ్యవసాయ రంగం అంతటా విస్తరించింది. వ్యవసాయరంగంలోని ఉపరంగాలైన పంటల విభాగం 3.3శాతం, పండ్లు, కూరగాయలు విభాగం 53శాతం. వార్షికాభివృద్ధిని సాధించాయి. పశుసంపద సాలినా 4.8శాతం అభివృద్ధిని మత్స్యరంగం 4.5శాతం అభివృద్ధిని నమోదు చేశాయి. గత దశాబ్దంలో అభివృద్ధిరేటును అవలోకిస్తే ఇది చరిత్రాత్మకం అని చెప్పక తప్పదు.

2003-04 నుండి 2011-12 మధ్యకాలంలో పంటల రంగం అభివృద్ధి అంతకు ముందు దశాబ్దపు అభివృద్ధితో పోలిస్తే 75శాతం పెరుగుదల కనపించింది. పశుసంపద, హార్టికల్చర్ రంగాలలో కనిపించిన అభివృద్ధి గత దశాబ్దంతో పోలిస్తే వరుసగా 41శాతం, 48శాతంగా నమోదైంది.

**టేబుల్ -1**

వ్యవసాయరంగం వివిధఉపరంగాలలో అభివృద్ధిరేటు ధోరణి (శాతం)

| **ఉపరంగం** | **1987-88 నుండి 1995-96** | **1995-96 నుండి 2003-04** | **2003-04 నుండి 2011-12** |
|---|---|---|---|
| పంటల రంగం | 2.97 | 1.87 | 3.28 |
| పశుసంపద | 4.10 | 3.43 | 4.84 |
| పండ్లు, కూరగాయలు | 4.29 | 3.79 | 5.33 |
| మత్యపరిశ్రమ | 7.22 | 3.02 | 4.48 |

**వివిధ రంగాల పనితీరు**

1995-97 నుండి 2003-05 మధ్యకాలంలో ఆహారధాన్యాల ఉత్పత్తి 190మిలియన్ టన్నుల నుంచి 206 మిలియన్ టన్నులకు పెరిగింది. అంటే ఎనిమిది సంవత్సరాలలో 16 మిలియన్ టన్నులు ఆహారధాన్యాలను అదనంగా పండించడం జరిగింది. తరువాతి ఎనిమిదేళ్ళలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 50 మిలియన్ టన్నులు పెరిగి 2011-13 నాటికి 257 మిలియన్ టన్నులకు చేరింది. 2003-05 తరువాత కాలంలో బియ్యం, గోధుమలు, మొక్కజొన్నల ఉత్పత్తి రికార్డు స్థాయిలో పెరిగింది. 1995-96 వరకు మొక్కజొన్న దిగుబడి 10 మిలియన్ టన్నులకు ఎన్నడూ మించలేదు. అయితే 2010-11 నాటికి ఇది 21 మిలియన్ టన్నులకు చేరింది. అంటే 15 సంవత్సరాల కాలంలో మొక్కజొన్న దిగుబడి రెండురెట్లు పెరిగిందన్నమాట.

1990-91 - 2005-06 కాలంలో పప్పుధాన్యాల ఉత్పత్తి 13 మిలియన్ టన్నులు వద్దే నిలిచిపోయింది. 2010-11లో పప్పుధాన్యాల ఉత్పత్తి ఒక్కసారే 25శాతం పెరిగింది. **పప్పుధాన్యాల ఉత్పత్తి ఈ సంవత్సరంలో 14.6మిలియన్ టన్నుల నుంచి 18.2 మిలియన్ టన్నులకు పెరిగింది.**

ఎనిమిది సంవత్సరాల వ్యవధిలో సోయాబీన్, పత్తి ఉత్పాదన దాదాపు రెట్టింపయింది. దేశంలో ప్రస్తుతం సోయాబీన్ ఉత్పాదన 13.4మిలియన్ టన్నులుగా ఉంది. ప్రత్తి ఉత్పాదన 34.6 మిలియన్ బేళ్లుగా నమోదైంది. 2003-05లో వాటి ఉత్పాదన 7.3మిలియన్ టన్నులు, 15.1 మిలియన్ బేళ్లుగా ఉండేది. భారత వ్యవసాయ రంగం చెరకు ఉత్పత్తిలో గణనీయమైన ప్రగతిని సాధించింది. 1999-2000 నాటికి చెరకు ఉత్పత్తి 300 మిలియన్ టన్నులకు చేరుకుంది. తరువాతి కాలంలో ఉత్పత్తి, గణనీయంగా తగ్గుతూ వచ్చింది. అయితే 2006-07 లో ఉత్పత్తి మెరుగైంది. **ప్రస్తుతం 357 మిలియన్ టన్నుల చెరకు దేశంలో ఉత్పత్తి అవుతుంది. దేశంలో చక్కెర నిల్వలు మిగులుస్థాయిలో ఉన్నాయి.**

1990 మధ్య దశకంలో దేశంలో 114 మిలియన్ టన్నుల పండ్లు, కూరగాయలు ఉత్పత్తి అవుతున్నాయి. 2003-05 నుండి

2011-13 మధ్య వీటి ఉత్పత్తి 235 మిలియన్ టన్నులకు చేరుకుంది. 2003-05 తరువాత వీటి ఉత్పాదన 60శాతం పెరిగింది. **2011-13 నాటికి 77 మిలియన్ టన్నుల పండ్లు 158 మిలియన్ టన్నుల కూరగాయలు ఉత్పత్తి అయినాయి.**

ఉల్లిపాయలు, బంగాళాదుంపల దిగుబడి ఎంతో వృద్ధి పొందింది. 2011-13 నాటికి 6.18 మిలియన్ టన్నుల నుంచి (2003-05) 16.9 మిలియన్ టన్నులకు ఉల్లి దిగుబడి పెరిగింది. 2003-05కు ముందు ఎనిమిది సంవత్సరాలలో బంగాళాదుంపల దిగుబడి వృద్ధిశాతం రెండు మిలియన్ టన్నులకు మించలేదు. అయితే గత ఎనిమిది సంవత్సరాలలో బంగాళాదుంపల దిగుబడిలో వృద్ధి 20 మిలియన్ టన్నులుగా నమోదైంది. వివిధ పంటల వృద్ధిశాతం టేబుల్ -2 ఇవ్వబడింది.

1994-95 నుండి 2003-04 మధ్య కాలంలో చాలా పంటలు ఋణాత్మక వృద్ధిరేటును నమోదు చేశాయి. అయితే ఈ పోకడ గత దశాబ్దంలో పూర్తిగా మారిపోయింది. గత 10 సంవత్సరాల కాలంలో ప్రతిపంట రెండంకెల అభివృద్ధిని నమోదు చేసింది. అయితే సోయాబీన్, మొక్కజొన్న, మినుము, సాలీనా ఐదుశాతం మించి వృద్ధిరేటును నమోదు చేశాయి. **పప్పుధాన్యాలు ఉత్పత్తి గతకొంతకాలంగా మందకొడిగా ఉన్నప్పటికి ఇటీవలి కాలంలో సాలీనా మూడు శాతం వృద్ధి నమోదు చేశాయి.**

**టేబుల్ : 2**

**కొన్ని పంటల / సమూహాల ఉత్పాదన అభివృద్ధి రేటు (శాతంలో)**

| **పంట/సమూహం** | **1994-95 నుండి 2003-04** | **2003-04 నుండి 2012-13** |
|---|---|---|
| ఆహార ధాన్యాలు | 0.71 | 2.66 |
| తృణధాన్యాలు | 0.81 | 2.61 |
| పప్పుధాన్యాలు | -0.64 | 3.31 |
| బియ్యం | 0.62 | 1.99 |
| గోధుమలు | 1.03 | 3.60 |
| మొక్కజొన్న | 4.43 | 5.51 |
| మినుము | -2.37 | 5.59 |
| బరాణీ | 0.14 | 2.05 |
| నూనెగింజలు | -1.65 | 2.47 |
| సోయాబీన్ | 3.35 | 7.61 |
| చెరకు | -0.47 | 4.01 |
| ప్రత్తి | -2.23 | 10.46 |
| పండ్లు, కూరగాయలు | 2.64 | 6.26 |
| కూరగాయలు | 3.24 | 6.37 |
| పండ్లు | 1.53 | 6.04 |
| అరటిపండ్లు | 0.92 | 7.57 |
| మామిడి | 0.96 | 4.44 |
| నిమ్మజాతి పండ్లు | 4.50 | 5.34 |
| ఉల్లి | 3.07 | 12.98 |
| బంగాళాదుంప | 2.90 | 8.94 |

1994-95 నుండి 2003-2004, 2003-04 నుండి 2012 - 2013 మధ్య కాలంలో ఉద్యానవన పంటల వృద్ధిరేటును పరికిస్తే, రెండవ దశాబ్దంలో అత్యధికంగా నమోదైంది. 1994-95 నుంచి 2003-04 మధ్య 2.64 శాతంగా వున్న అభివృద్ధి 2003-04 నుండి 2012-13 మధ్యకాలంలో 6.26శాతం నమోదైంది. సాలీనా ఉల్లి పంట 13శాతం వృద్ధిని బంగాళాదుంపలు 8.9శాతం వృద్ధిని నమోదు చేశాయి. పండ్లలో అరటిపండ్లు దిగుబడి అత్యధికంగా 7.57శాతం నమోదైంది.

**పశు, మత్స్య ఉత్పత్తుల పనితీరు**

2003-04 తర్వాత పశుగణ, మత్స్య ఉత్పత్తుల వృద్ధి 1994-95 నుండి 2003-2004 (టేబుల్ -3) మధ్య జరిగిన అభివృద్ధితో పోలిస్తే గణనీయంగా పెరిగింది. 2003-04 నుంచి పాలఉత్పత్తి గణనీయంగా పెరిగింది. సాలీనా 3.78శాతం నుంచి 4.72 శాతానికి పెరిగింది. అలాగే గుడ్ల ఉత్పత్తి 5.69 నుండి 6.2శాతానికి పెరిగింది. 2003-04 తర్వాత, సముద్రాలు, నదులలో లభించే మత్స్యసంపద త్వరితగతిన అభివృద్ధి చెందినది. **2003-04 సంవత్సరంతో అంతమయ్యే దశాబ్దంలో సముద్ర మత్స్య సంపద లభ్యత పెరుగుదల ఒకశాతం కన్నా తక్కువగానే ఉండేది. గత దశాబ్దంగా అభివృద్ధిరేటు 2 శాతానికి పెరిగింది. అంతర్గత జలాలలో లభించే మత్స్య సంపద ఏటా 5.5శాతం వృద్ధి చెందుతోంది.** అయితే 1995-96 - 2003-04 మధ్య ఈ అభివృద్ధి ఆరు శాతానికి పెరిగింది.

**పట్టిక**

**పశుగణ, మత్స్య ఉత్పత్తులలో వృద్ధి (శాతం) పోకడలు**

| **ఉత్పత్తి** | **1994-95 నుండి 2003-04** | **2003-04 నుండి 2011-12** |
|---|---|---|
| పాలు | 3.78 | 4.72 |
| గుడ్లు | 5.69 | 6.20 |
| సముద్ర మత్స్యసంపద | 0.71 | 2.01 |
| నదీజల మత్స్యసపంద | 5.55 | 5.99 |
| మొత్తంమత్స్యసంపద | 3.04 | 4.30 |

**రాష్ట్రస్థాయిలో వ్యవసాయాభివృద్ధి**

వివిధ రాష్ట్రాలలో వ్యవసాయాభివృద్ధి రేటు అటు కేరళ నుంచి ఇటు చత్తీస్‌ఘడ్ వరకు (–) 1.15 నుండి 5.91కు మారుతూ వచ్చింది. (పట్టిక –4) మధ్యప్రదేశ్, కర్నాటక, రాజస్థాన్, జార్ఖండ్, చత్తీస్‌ఘడ్ వంటి రాష్ట్రాలలో సాలీనా ఐదుశాతం కన్నా ఎక్కువ వృద్ధిరేటు నమోదైంది. కాగా, గుజరాత్, తమిళనాడు, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లలో నిర్దేశిత జాతీయ లక్ష్యాల మేరకు అభివృద్ధి ఉంది.

హర్యానా సాలీనా నాలుగుశాతం వృద్ధి సాధించింది. ఈ రాష్ట్రంలో అత్యధిక వ్యవసాయ ఉత్పాదకత నమోదైంది. తూర్పు భారతంలో అస్సాం, బీహార్ రాష్ట్రాలు ఏటా మూడు శాతానికి మించి ఉన్నది. ఉత్తరప్రదేశ్, ఒడిషాలలో ఈ అంశాలలో అభివృద్ధిరేటు అంతంత మాత్రమే. ధనాత్మక అభివృద్ధి సాధించిన రాష్ట్రాలలో అట్టడుగున పంజాబు రాష్ట్రం ఉంది. ఆరాష్ట్రంలో సాలీనా 1.5శాతం అభివృద్ధి నమోదైంది. ఈశాన్య హిమాలయ ప్రాంతాలలో ఉన్న జమ్ము & కాశ్మీర్, ఉత్తరాఖండ్‌లలో వ్యవసాయ అభివృద్ధి రేటు రెండుశాతం మాత్రమే. హిమాచల్‌ప్రదేశ్‌లో వ్యవసాయాభివృద్ధిలో ఏ మాత్రం పురోగతి లేదు. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో ఈ అభివృద్ధి సాలీనా రెండు శాతం మాత్రమే. కేరళ రాష్ట్రంలో వ్యవసాయ రంగం నానాటికీ కుచించుకుపోతోంది.

పట్టిక : 4

**2004–05 నుండి 2011–12 మధ్య 2004–05 ధరల వద్ద నమోదైన నికర దేశీయోత్పత్తి వృద్ధిరేటు (శాతంలో)**

| రాష్ట్రం వృద్ధిరేటు | తీరుతెన్నులు |
|---|---|
| చత్తీస్‌ఘడ్ | 5.91 |
| జార్ఖండ్ | 5.76 |
| రాజస్థాన్ | 5.63 |
| కర్నాటక | 5.59 |
| మధ్యప్రదేశ్ | 5.52 |
| ఆంధ్రప్రదేశ్ | 4.94 |
| మహారాష్ట్ర | 4.84 |
| తమిళనాడు | 4.21 |
| గుజరాత్ | 4.08 |
| హర్యానా | 3.94 |
| అస్సాం | 3.84 |
| బీహార్ | 3.32 |
| ఒడిషా | 2.67 |
| ఉత్తరప్రదేశ్ | 2.33 |
| జమ్ము & కాశ్మీర్ | 2.04 |
| పశ్చిమబెంగాల్ | 1.98 |
| ఉత్తరాఖండ్ | 1.95 |
| పంజాబ్ | 1.49 |
| హిమాచల్‌ప్రదేశ్ | 0.09 |
| కేరళ | –1.15 |

**ఫలితాల సాధన దిశలో చేపట్టిన చర్యలు, ఫలితాలకు గల కారణాలు**

వ్యవసాయ రంగంలో చేపట్టిన బలమైన విధానాలు, సంస్థాగత తోడ్పాటుల కారణంగా ఈ రంగంలో ఫలితాలు మెరుగైనాయి. ముఖ్యమైన కారణాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

- దశాబ్దంగా వ్యవసాయ వాణిజ్యంలో మెరుగైన నిబంధనల అమలు, వ్యవసాయ ఉత్పత్తులకు లభించే మద్దతు ధరలు ప్రోత్సాహకరంగా ఉండటం.
- ఎరువులు, నాణ్యమైన విత్తనాలు వంటి ఉత్పాదకత పెంపొందించే ఇన్‌పుట్స్ వాడకం పెరగడం
- సాగునీటి సౌకర్యం, వ్యవసాయ రంగంలో పెట్టుబడులు విస్తరించడం. ప్రభుత్వ రంగ తోడ్పాటుతో వ్యవసాయ రంగ పెట్టుబడులు విస్తరించాయి.
- వ్యవసాయ రంగానికి సంస్థాగత ఋణ సౌకర్యం గణనీయంగా పెరిగింది.
- సాంకేతిక పరిజ్ఞానంలో కొత్త ఆవిష్కరణలు వ్యవసాయ విస్తరణ కార్యకలాపాలు ఊపు అందుకొన్నాయి.
- ఎన్ఎఫ్ఎస్ఎం, ఆర్‌కెవివై, బిజిఆర్ఇఐ వంటి కార్యక్రమాల అమలు.

**మెరుగైన ధరలు**

వ్యవసాయ జిడిపికి, వ్యవసాయేతర జిడిపికి గల ధరల తగ్గుదల నిష్పత్తి, 1997–98 నుండి 2004–05 మధ్య కాలంలో ఏడుశాతం తగ్గింది. ఆ తర్వాత కాలంలో వ్యవసాయ ఉత్పత్తులకు లభించే ధరల పెరుగుదల వేగం పుంజుకుంది. దీనికి కారణం మద్దతుధరల పెరుగుదల, ప్రభుత్వ ఏజన్సీలు ఆహార ధాన్యాలను హెచ్చుగా సమీకరించటం, దేశంలో వ్యవసాయ ఉత్పత్తులకు పెరిగిన డిమాండ్, అంతర్జాతీయ విపణిలో పెరిగిన ధరలు, **వ్యవసాయేతర ఉత్పత్తులతో పోలిస్తే వ్యవసాయ ఉత్పత్తుల ధరలు 2004–05 నుండి 2011–12 మధ్యకాలంలో సుమారు 30శాతం పైగా పెరిగాయి.** మెరుగైన ధరల లభ్యత రైతులను ఎక్కువగాను, నాణ్యమైన ఇన్‌పుట్స్ వాడే దిశగా ప్రేరేపించింది. అంతేకాక వారు అధునాతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించారు.

**మెటీరియల్ ఇన్‌పుట్స్ వాడకం పెరుగుదల**

ధృవీకరించబడిన లేదా నాణ్యమైన విత్తనం లభ్యత 1997–98 నుండి 2004–05 మధ్య 50శాతం పెరిగింది. తర్వాతి ఎనిమిది

సంవత్సరాలలో విత్తన లభ్యత 100శాతం పెరిగింది. విత్తనాలు నూతన సాంకేతిక పరిజ్ఞాన వ్యాప్తిలో ముఖ్యపాత్ర పోషిస్తున్న కారణంగా, నాణ్యమైన విత్తనాల సరఫరా వ్యవసాయ ఉత్పత్తికి ప్రధాన వనరుగా మారింది. 1997-98 నుండి 2004-05 మధ్య కాలంలో 17శాతంగా వున్న ఎరువుల వాడకం తర్వాతి ఏడు సంవత్సరాలలో 50శాతం పెరిగింది. 2004-05లో ఎన్‌పికె ఎరువుల వాడకం 18.4 మిలియన్ టన్నులు. ఇది 2011-12 నాటికి 28 మిలియన్ టన్నులకు పెరిగింది.

**విద్యుత్ వినియోగం, సాగునీటి సౌకర్యం విస్తరణ**

వ్యవసాయానికి విద్యుత్ వినియోగం, మొత్తం సాగయ్యే వ్యవసాయ భూమి వైశాల్యం పరస్పర సంబంధం కలిగి ఉంటాయి. 1995-96 విద్యుత్ వినియోగం 85.7000 గిగావాట్లు. ఇది 1998-99 నాటికి 97.2000 గిగావాట్లకు పెరిగింది. ఆ తర్వాత గణనీయంగా పడిపోయింది. 2006-07 నుంచి వ్యవసాయానికి విద్యుత్ వినియోగం పెరుగుతూ వస్తోంది. 2010-11 నాటికి ఇది 1,29,000 గిగావాట్లకి చేరుకొంది. 1998-99 నుండి 2005-06లో విద్యుత్ వినియోగం ఏడుశాతం తగ్గింది. ఆ తర్వాతి ఐదు సంవత్సరాలలో 43శాతం పెరిగింది. మొత్తం సాగయ్యే భూమి వైశాల్యం విద్యుత్ వినియోగ సరళిని పోలి ఉంది. **1995-96 నుంచి 2004-05 మధ్య కాలంలో మొత్తం సాగయ్యే భూమి వైశాల్యం 10 మిలియన్ హెక్టార్లు పెరిగి 81.1మిలియన్ హెక్టార్లకు చేరుకుంది.**

**ముగింపు & పాఠాలు**

1990 దశకం మధ్య నుంచి గత రెండు దశాబ్దాలుగా దేశంలోని వ్యవసాయ రంగాన్ని రెండు నిర్దిష్టమైన భాగాలుగా విభజించవచ్చు. 1990-2000 మధ్య నుంచి రెండు శాతానికి తగ్గుతూ వచ్చింది. 2005-06లో ఈ రేటు పుంజుకుని వెనకటి 3.5శాతం వృద్ధిరేటు పనితీరు పెరగడానికిగల ముఖ్యకారణం.

2004-05 తర్వాత రైతులకు లభించే మద్దతు ధరలు గణనీయంగా పెరిగాయి. దీనికి గల కారణాలు మద్దతుధరల పెరుగుదల, ఆహార ధాన్యాల సేకరణ మొత్తం పెరుగుదల ప్రపంచ వ్యాప్తంగా వ్యవసాయ ఉత్పత్తులకు లభించే ధరల పెరుగుదల దేశంలో పెరిగిన గిరాకీ. రైతులు ఆశించిన ధరల లభ్యత, మెరుగైన విత్తనాలు, హెచ్చు మోతాదులలో ఇన్‌పుట్స్ వినియోగం పంటల, పశు సంరక్షణ యాజమాన్యంలో మెరుగైన విధానాల అమలు, ఉదారంగా లభించే సంస్థాగత ఋణాలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, మెరుగైన వ్యవసాయ విధానాలు అమలు చేయడానికి పురికొల్పింది.

దీనికితోడు సంస్థాగత ఋణ లభ్యత, సాగునీటి సౌకర్య విస్తరణ రైతులకు ఎంతో మేలు చేసింది. వ్యవసాయం వృద్ధిరేటు మందగించడం, ధరలు, ధరల సంబంధం లేని కారణాల మూలంగా తిరిగి వృద్ధిరేటు కోలుకోవడం కారణాల మూలంగా తేలిందేమంటే **భారతరైతు వివిధ ప్రోత్సాహకాలకు తగువిధంగా స్పందిస్తాడని వ్యవసాయం పట్ల ఉత్సాహం తగ్గుతోందని వాదన సరికాదని తేలింది.** వ్యవసాయం నుంచి లభించే లాభాన్ని అనుసరించి వ్యవసాయం పట్ల ఆసక్తి వెల్లడౌతుందని తేలింది.

రాష్ట్రాల వారీగా చూస్తే మనం నేర్చుకొన్న దేమంటే దేశవ్యాప్తంగా ఒకేవిధానం అమలౌతున్నప్పటికీ కొన్ని రాష్ట్రాలు వ్యవసాయ రంగంలో ఐదుశాతం వృద్ధిని నమోదు చేస్తే, మరికొన్ని కేవలం మూడు శాతమే నమోదు చేశాయి. ఉత్తరప్రదేశ్, ఒడిషా రాష్ట్రాలు చత్తీస్‌ఘడ్, జార్ఖండ్, రాజస్తాన్, కర్నాటక, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర నుంచి ఎంతో నేర్చుకోవాల్సి ఉంది.

2004-05 నుండి 2013-14 మధ్యకాలంలో సాధించిన వృద్ధిరేటు అలాగే కొనసాగించడం పెను సవాలుగా పరిణమించింది. **ఏదేశంలోనైనా వ్యవసాయ ఉత్పత్తుల ధరలు దీర్ఘకాలంగా పెరుగుతూ ఉండడం అంతమంచి పరిణామం కాదు.** లాభాలు కొనసాగుతుండాలంటే కొన్ని పరిష్కారాలు కనబరచకతప్పదు. ఒక పరిష్కారం ఏమిటంటే వినియోగదారులు, కొనుగోలు దారులు చెల్లించే ధరలో రైతుల వాటా పెంచడం వనరులను పొదుపుగా వాడుకునేందుకు ఉత్పాదన పెంచడానికి సాంకేతిక పరిజ్ఞానం వినియోగించటం. వ్యవసాయాభివృద్ధి వ్యూహాలు గత దశాబ్దంగా ఉత్పత్తి, మద్దతుధరల చుట్టూ తిరుగుతున్నాయి. చాలాకాలంగా మార్కెట్ నియంత్రణ సంస్కరణలు, మౌలిక సదుపాయలు, అభివృద్ధి ఆధునాతన విధానంలో పెట్టుబడులు కల్పించటం, కొత్త మార్కెటింగ్ ప్రక్రియలు ఆవిష్కారం వంటివి జరగలేదు. వ్యవసాయ మార్కెటింగ్ యథాతథంగా అలాగే ఉండిపోయింది.

వ్యవసాయాభివృద్ధి ప్రణాళికలను విస్తృతపరచి, పోటీ పెరిగేందుకు దోహదం చేయాలి. మార్కెట్‌లో సరికొత్త ఆవిష్కరాలను వినియోగంలోకి తేవాలి. తద్వారా రైతులకు మెరుగైన ధరలు లభించే విధంగా చర్యలు తీసుకోవాలి. వినియోగదారులు చెల్లించే ధరలో రైతుల వాటా పెరగాలి. ద్రవ్యోల్బణాన్ని మినిహాయించి రైతుల వాటా పెరగాలి. ఈ చర్యలు చేపట్టనట్లయితే గత దశాబ్దకాలంగా వ్యవసాయ రంగంలో సాధించిన విజయాలు ముందు ముందు కొనసాగించుట చాలాకష్టం. ■

# భారత్ సహా స్వల్పాదాయ దేశాల్లో ప్రమాదంలో సామాజిక భద్రత

**పరిచయం**

స్వల్పాదాయ దేశాల్లో పేదరిక నిర్మూలన కోసం రూపొందించే వివిధ పథకాలు' వాటికి సంబంధించిన విధాన నిర్ణయాలకు సామాజిక రక్షణ లేదా భద్రత అనేది ఊతపదంగా మారింది. వివిధ భావజాలాలకు, వాదాలకు అతీతంగా స్వల్పాదాయ దేశాల్లో ప్రభుత్వ రంగ సంస్థలు సామాజిక రక్షణ మీద ప్రత్యేక ఆసక్తి చూపుతున్న నేపథ్యానికి సంబంధించిన విశ్లేషణనే ఈ వ్యాససారాంశంగా వ్యాసకర్త పేర్కొన్నారు. సామాజిక రక్షణ అనే అంశానికి సంబంధించిన వివిధ కోణాలను స్పృశించడంతో పాటు ఈ వ్యాసం పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాల్లో సామాజిక రక్షణ మీద గల అవగాహనను, స్వల్పాదాయ దేశాల్లో పేదరిక నిర్మూలన మీదే దృష్టి పెట్టిన విషయాన్ని విశ్లేషిస్తుంది. ప్రపంచీకరణ మూలంగా వ్యాపార, సేవారంగాల్లో వచ్చిన పరిణామాలు, తత్ఫలితంగా వ్యక్తమవుతున్నా ప్రపంచ ఆర్థిక సంక్షోభాల నేపథ్యంలో స్వల్పాదాయ దేశాల్లోని పేదల్లో క్షీణిస్తున్న ఆర్థిక స్థితిగతులు, నియంత్రణశక్తి కోల్పోవడం మీద సమగ్రమైన ప్రతిస్పందనను ఈ వ్యాసం వివరిస్తుంది.

**సంధర్భం**

స్వల్పాదాయ దేశాల్లో విధాన నిర్ణయకర్తలకు, ముఖ్యంగా పేదరిక నిర్మూలన కోసం వివిధ పథకాలను రూపకల్పన చేసినవారికి సామాజిక రక్షణ అనేది ఊతపదంగా మారింది. కొన్ని సందర్భాల్లో దీనిని సామాజిక భద్రతగా కూడా పిలుస్తున్నారు. ఈ పదం స్వల్పాదాయ దేశాల్లో వ్యవస్థీకృత పేదరికం ద్వారా సంక్రమించే ఆర్థిక, రాజకీయ వాతావరణంలోని పేదల పట్ల రక్షణ అనే వాదన నుంచి వచ్చిందిగా భావించవచ్చు . **ఉత్పత్తి కారక అంశాల అసమాన పంపిణీయే ఈ వ్యవస్థీకృత పేదరికానికి కారణమని తెలుస్తుంది. ఈ సందర్భంలో ప్రధానంగా భూమి, పెట్టుబడులు అసమాన పంపిణీతో సంబంధం కలిగి వుంటాయి.** ఈ సమానవనరుల పంపిణీ పేదల్ని ఉత్పత్తిరంగం నుంచి దూరం చేసి ఆర్థికాభివృద్ధిలో వారిని భాగస్వాములు కాకుండా చేస్తుంది. **ఉత్పాదకవనరుల మీద నియంత్రణ లేని కారణంగా పేదలు వివిధ విద్య, ఆరోగ్య రంగాల్లో అవకాశాలను వినియోగించుకోలేని స్థితిలో వుండి సామర్థ్యం లేక నైపుణ్య లేమికి తరచుగా గురవుతారు. ఈ పరిస్థితి సామాజిక వివక్ష, బహిష్కరణ కలిగిన కులాల్ని మరింత దుర్భరంగా మార్చాయి.** సామాజిక రక్షణ వుండాలని వాదించే ఈ సమాజాల్లో పేదరికం వ్యవస్థీకృతమేనని గుర్తిస్తూ సామాజిక రక్షణ పథకాలు, రక్షణ భద్రత కార్యక్రమాలు లేక పోవడం కారణంగా పేదల పరిస్థితి మరింత దుర్భరమవుతుందని భావిస్తున్నారు. విధానకర్తలు కూడా ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక రాజకీయ వాతావరణంలో వనరుల పంపిణీ కారణంగా ఏర్పడ్డ పేదరికాన్ని నిర్మూలించడం దుర్భరమని తెలిసినా కూడా సామాజిక రక్షక పథకాలు ప్రజల్లో పేదరిక తీవ్రతను సమర్థవంతంగా తగ్గించడంలో చాలా వరకు ఉపయుక్తంగా వుంటాయని అభిప్రాయపడుతున్నారు.

**సామాజిక రక్షణ**

**సామాజిక రక్షణ విధానాల్ని సాధారణంగా సమాజంలో అంగీకారయోగ్యం కాని వివక్షాపూరిత అంశాల నియంత్రణకు సంబంధించిన పద్ధతిగా చెప్పవచ్చు.** అటువంటి చర్యలు సామాజికంగా బహిష్కృతులైన సమూహాలకు హక్కులు, సామాజిక స్థాయిని కలిగించడానికి దోహదపడతాయి. వీటి ఆచరణలో నూతన , క్రియాశీలక పద్ధతులు చోటు చేసుకుంటాయి. సామాజిక రక్షణ వెనుక వున్న ముఖ్య ఉదేశ్యం సామాజిక పద్ధతుల ద్వారానే వెనుకబాటుతనాన్ని నిరోధించడంగా చెప్పవచ్చు. సామాజిక రక్షణ ముందుగా పేదరికం చుట్టూ పరిభ్రమించే అంశం. 1980–90ల మధ్య అనేక రూపాల్లో

**డాక్టర్ అనురాగ్ ప్రియదర్శి**
ముఖ్య నిర్వాహణాధికారి, ఐ.డి.ఇ.ఐ, న్యూఢిల్లీ. e-mail : anuragpriyadarshee@yahoo.com

ఉన్న పేదరికాన్ని నిర్మూలించడానికే సామాజిక భద్రత అనే భావం వెలుగు చూసింది. అప్పటివరకు అరకొరగా నెలకొన్న సామాజిక రక్షణల పరిమితులు ప్రభుత్వం మీద ఆధారపడటం మీద విమర్శలకు గురయ్యాయి. ఫలితంగా వచ్చిన ప్రతిస్పందనే సామాజిక రక్షణ అనే విధానంగా (sabates - Wheeler and Deverux, 2008: 64) సామాజిక శాస్త్రజ్ఞులు పేర్కొన్నారు.

వివిధ సామజిక రక్షణ పథకాలు ఆచరణ యోగ్యమని, వ్యక్తుల, కుటుంబాల, సమాజాల అభద్రత, నిస్సహాయత నిరోధించడం లేదా తొలగించడం అవసరమని అనేకమంది సామాజిక శాస్త్రవేత్తల అభిప్రాయం. (Dreeze and Sen - 1991) సామాజిక రక్షణ, **విధానాల్లో రెండు అంశాలు వుంటాయని వీరు వాదిస్తారు. కరువు వంటి విపత్కర పరిస్థితుల్లో నెలకొనే సామాజిక, ఆర్థిక క్లిష్ట పరిస్థితుల్లో ప్రజల జీవన ప్రమాణాన్ని పరిరక్షించగలిగే రక్షక అంశాలు, సాధారణ పరిస్థితుల్లో జీవన ప్రమాణాల్ని పెంచుతూ నిస్సహాయతలను తగ్గించే రక్షణలుగా వీటిని చెప్పవచ్చును.** ఈ రెండు రక్షణ విధానాల ఉద్దేశాలు పరస్పరం వేరయినప్పటికీ అమలు పరిచే వ్యూహాలు దాదాపు సామ్యం కలిగి వుంటాయి. అంతేగాక ఒక రక్షణ విధానంలో పురోగతి సహజంగానే మరో కోణంలో దాని ప్రభావాన్ని చూపుతుంది. ఉదాహరణకు సామాజిక రక్షణకు సంబంధించిన అంశాలను ప్రచారం చేయడం ద్వారా సామాజిక రక్షణ అమలు చేయడం వీలవుతుంది. అనగా ఆదాయంలో పురోగతి, వ్యక్తిగత బీమాలు పెరిగేందుకు సహాయపడతాయి.(Sabates - Wheeler and Devereus-2008:69) సామాజిక రక్షణ పద్ధతుల్ని నాలుగు రకాలుగా వర్గీకరించారు. 1.ప్రత్యక్షంగా ప్రజలకు అందజేసేవి' 2. నిరోధించేవి' 3.ప్రోత్సహించేవి' 4. మార్పుకు దోహదం చేసేవిగా నాలుగు రకాలుగా వున్నాయి. వారి ఉద్దేశంలో మొదటిది ప్రత్యక్షంగా అందజేసే పద్ధతి వెనుకుబాటు తనాన్ని నిరోధించడానికి, తగ్గించడానికి ఉద్దేశించినవి. నిరోధకవిధానాలు వెనుకుబాటు తనానికి గల కారణాలను నియంత్రించేవి. ప్రోత్సాహక పద్ధతులు వ్యక్తుల కుటుంబ ఆదాయాల్లో నైపుణ్యం సాధనకు దోహదపడే అనేక జీవనాధారాలను రూపొందించే కార్యక్రమాలు. మార్పుకు దోహదం చేసే పద్ధతులు స్పష్టంగా సామాజిక అన్యాయాన్ని వివిధ రకాలయిన బహిష్కరణలను అడ్డుకొనేవిగా వుంటాయి. (Barientos and Hulme, 2008). దీని ప్రకారం సామాజిక రక్షణ కార్యక్రమాల్ని మూడు ప్రధాన స్రవంతులుగా వర్గీకరించారు. 1. సామాజిక బీమా 2. సామాజిక సహకారం' 3. కార్మిక రంగ నియంత్రణ మొదలయినవి. **సామాజిక బీమా కార్యక్రమాలు అంటే నిరుద్యోగ భృతి, అనారోగ్య భృతి, వృద్ధాప్యపు ఫించనులు, గర్భిణీలకు సెలవు దినాలు మొదలయినవి. పేదరికంలో వున్నవారికి సామాజిక సహకారం అందించడం అంటే కార్మిక రంగ నియంత్రణలో కనీస వేతనం, కార్మిక మార్కెట్ నిబంధనలు, ప్రాథమిక పని ప్రమాణాలు, కనీస వేతనాల హామీలను కల్పించడం సామాజిక రక్షణల కిందకు వస్తాయి.**

ముర్నో (2008) సిద్ధాంతం ప్రకారం సామాజిక రక్షణ విధానాన్ని మూడు వేర్వేరు విధానాలుగా పరిగణించారు. అవి విపత్తులు, మార్కెట్ల వైఫల్యాల దృక్కోణం, బీమా, మార్కెట్ వైఫల్యాల దృక్కోణాలు. మానవ వనరులు పెట్టుబడి, కార్మికరంగ అంశాల్లో తిరోగమన ధోరణులు ఈ రక్షణల అవసరాన్ని నొక్కి చెపుతున్నాయి. హక్కుల దృక్కోణం సామాజిక రక్షణ అనేది పౌరులకు సామాజిక, ఆర్థిక హక్కులు చట్టం ప్రకారం ప్రభుత్వాలు కల్పించాల్సి విధిగా గుర్తిస్తాయి.

అవసరాల ఆధారిత దృక్కోణం ఆచరణాత్మక, నైతిక వాదనల ఆధారంగా, తీవ్రపేదరికాన్ని నిర్మూలించి సామాజిక రక్షణ పథకాల అనివార్యతను సూచిస్తుంది. పేదలు ఎదుర్కొనే అవరోధాలు వివిధ ద్రుక్కోణాల నుంచి గమనిస్తే వివిధ రకాలయిన వివరణలు కనబడతాయి. కాని సామాజిక రక్షణలు అనేవి వీటన్నింటినీ ఎదుర్కోవడానికి అనివార్యాలుగా చూడాలి.

ఇదమిత్థంగా సామాజిక రక్షణ పాత్ర, ఆవశ్యకతలను మార్కెట్ల వైఫల్యం, సామాజిక అభద్రత కనీస మానవ అవసరాలు లేదా మానవాభివృద్ధిలో హక్కుగా పాలుపంచుకోవడం వీటన్నింటిని సమర్ధవంతంగా ఎదుర్కొనగల విధానాల రూపకల్పనగా అర్థం చేసుకోవాలి. ఉదాహరణకు మార్కెట్ల వైఫ్యలం పై చర్చ ప్రభుత్వాల సామాజిక, ఆర్థిక సంబంధ బాధ్యతాయుతమైన పాత్రను వెలికితీసి నవీన సంక్షేమరాజ్య నిర్మాణానికి దారితీసింది.

**స్వల్పాదాయ దేశాల్లో సామాజిక రక్షణ**

పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో సామాజిక రక్షణ అనేది సంక్షేమ రాజ్య విధానంలో ప్రధానమైన అంశంగా అనేక సామాజిక, సంక్షేమ, బీమా, ఉద్యోగాల పెంపు, ఉద్యోగ రక్షణ పథకాలుగా అమల్లో వున్నది. 1990 నుంచి స్వల్పాదాయ దేశాలు కూడా ప్రపంచీకరణ, ఆర్థిక సంక్షోభాలు, వ్యవస్థీకృత మార్పుల ప్రభావాల కారణంగా సామాజిక రక్షణ కార్యక్రమాల్ని తమ విధాన నిర్ణయాల్లో ప్రవేశపెట్టాయి. ఇటువంటి దేశాల్లో సామాజిక రక్షణ అనేది ముఖ్యంగా ఉపాధి కల్పన నైపుణ్యాలను పెంపొందించడంలోనూ కనీస మానవ అవసరాలు తీరే విధంగా ఆదాయాలను పెంపొందించడంలోను కొనసాగుతుంది. వ్యవస్థ పునర్నిర్మాణ విధానాల్లో భాగంగా ప్రభుత్వరంగ సంస్థల్లో ఉద్యోగాల కొరత స్వల్పాదాయ దేశాల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. ఈ విధానాలే ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో జీతాలు తగ్గించే దిశగా సాగాయి. తద్వారా ప్రభుత్వరంగ సామాజిక

బీమా పునాది బలహీనమైంది. ఈ విధానాలే సామాజిక బీమా పథకాలలో ప్రభుత్వ వాటాలు గణనీయంగా తగ్గేలా సామాజిక ప్రణాళికల్లో విపరీతమైన కోతలు విధించాయి. కాబట్టి ఈ విధానాలు పారిశ్రామిక దేశాల్లో విజయవంతమైనట్టుగా స్వల్పాదాయ దేశాల్లో, మరీ ముఖ్యంగా అత్యధిక సంఖ్యలో కార్మికులు ప్రభుత్వేతర రంగాల్లో పని చేస్తున్న పరిస్థితుల్లో సఫలీకృతం కాలేకపోయాయి. కార్మికులు తమకు తాముగా అటువంటి పథకాలకు నిధులు చెల్లించలేరు. అనేక సందర్భాల్లో వారి ప్రత్యేక అవసరాలకు రూపొందించబడని పథకాల్లో భాగస్వాములు కావడానికి ముందుకురావడం లేదు. ఇలాంటి అనేక పథకాలు ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేసే కార్మికుల కోసం రూపొందించినవి. ఈ కారణంగా సామాజిక బీమా పథకాలు స్వల్పాదాయదేశాల్లో అధికంగా నిరాధారణకు గురయ్యాయి. ఎందుకంటే ప్రభుత్వ రంగ సబ్సీడీలు, ఆ రంగంలో పని చేసే కార్మికులకు లాభించినంతగా అసంఘటిత కార్మికులకు లాభించలేదు. ప్రపంచీకరణ నేపథ్యంలో నయా ఉదారవాద విధానాలు విద్య, ఆరోగ్య, సేవల్లో ప్రభుత్వ పాత్రను కుదించి అసంఘటిత కార్మికులు, పేదల మీద తీవ్ర ప్రభావాన్ని చూపించాయి. (for example, stiglitz, 2002, Basu, 2006). వ్యాపార, సేవారంగాల్లో పెచ్చరిల్లుతున్న ప్రపంచీకరణ ప్రభావాలు, స్వల్పాదాయ దేశాల్లో పేదల ఆర్థిక స్థితిగతుల్ని కృంగదీశాయి.

ప్రస్తుత రూపంలో వున్న సామాజిక రక్షణ ప్రపంచంలో నెలకొన్న పరిస్థితులకు స్వల్పాదాయదేశాల రాజకీయ ఆర్థిక ప్రతిస్పందనగా రూపొందింది. స్వల్పాదాయ దేశాల్లో సామాజిక బీమా నమూనాలు, పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలు అనుసరించే సామాజిక సహకార కార్యక్రమాల పరిధిలో వున్నాయి. అయితే స్వల్పాదాయ దేశాల్లో ఇవి మరింత విస్తృతంగా ఉన్నాయి. ఈ దేశాల్లో **పేదలకు ఆహారభద్రత సమకూర్చడమే కాకుండా వారి ఉత్పాదకశక్తిని పెంపొందించడం కోసం అవసరమైన మానవ పెట్టుబడి అభివృద్ధి, భౌతిక అవసరాలకు సంబంధించిన అంశాలన్ని సమకూర్చడం, వీటితో పాటు పేదలను వారి సామాజిక బహిష్కరణ నుంచి రక్షించడానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు సమాన స్థాయి భాగస్వామ్యం కల్పించాలి.** కాబట్టి సామాజిక సహకారం అనేది స్వల్పాదాయ దేశాల్లో అసమానతల్ని తొలగించే ప్రక్రియగా కూడా రూపొందుతుంది.(Barrientos and Hulme 2008). సామాజిక రక్షణలోని ఇతర అంశాలు పేదల సాధికారత వారి భాగస్వామ్యాన్ని పెంపొందిస్తూ, పేదరికాన్ని నిర్మూలించే వెసులుబాటును కలిగి వుంటాయి. (Sabates - Wheeler and Devereus 2008). **పేదరిక నిర్మూలనకు రూపొందించిన విధానాలు కేవలం ఆర్థిక ప్రగతి మీదే ఆధారపడితే విజయవంతం కావనే అనేక దేశాల్లో, అనేక సమయాల్లోని అనుభవాల్ని ప్రస్తుతం అందరూ గుర్తించారు.** డ్రీజ్ అండ్ సేన్ అభిప్రాయం ప్రకారం విస్తృతంగా నిరంతరం కొనసాగే వెనుకబాటుతనంవల్ల స్వల్పాదాయ దేశాల్లో కేవలం ఆర్థిక ప్రగతి, వృద్ధి, అభివృద్ధిలతో ఉన్నతాదాయ దేశాల్లో జరిగినట్టుగా ఇక్కడ సాధ్యం కాదు. **నిజానికి ఉన్నతాదాయ దేశాల్లో జీవన ప్రమాణాల పెంపు కేవలం ఆర్థికాభివృద్ధిపై మాత్రమే ఆధారపడి కాకుండా విద్య, ఆరోగ్యం, ఉపాధి కల్పన, ఆహారభద్రత రంగాలకు ప్రభుత్వ కేటాయింపులు అధికంగా వుండటం వల్లే సాధ్యమయింది.** పైగా స్థూల జాతీయోత్పత్తి (GDP) జనాభాలో ప్రతివ్యక్తి మీద భాగించి దేశం అభివృద్ధి చెందిందని చెప్పే సూచికలు ఆదేశ ప్రజల వాస్తవ జీవన ప్రమాణాలు, సమాజంలో వుండే అసమానతల్ని, పరిగణలోకి తీసుకోవు. వ్యక్తిగత అవసరాల ఖర్చు ప్రజల ఆదాయాల తరుగుదల మరింత తీవ్రంగా వుంటాయి. మరీ ముఖ్యంగా కుటుంబంలో సంపాదించే వ్యక్తి అనారోగ్యానికి గురైతే ఆ ప్రభావం మరింత తీవ్రంగా వుంటుంది. అటువంటి పరిస్థితి అభివృద్ధిచెందిన దేశాల్లో లేదు. ఐనా వ్యక్తిగత ఆదాయ పెంపుదల్లో జీవన ప్రమాణాలు పెరుగుతాయని విశ్వసించలేము. **మరి ముఖ్యంగా సామాజిక అంశాలైన విద్య, ఆరోగ్యాలను ప్రభుత్వాలు పట్టించుకోకపోతే జీవన ప్రమాణాల పెరుగుదల సాధ్యంకాదని విశ్లేషించారు.** అయితే ప్రైవేటు మార్కెట్లు, సామాజిక రక్షణ, మెరుగైన జీవన ప్రమాణాల్ని పెంపొందించడానికి అనేక పరిమితులున్నాయనే అంశాన్ని ఈ ఆర్థికవేత్తలు గమనించారు. ఈ సందర్భంలో Platteau (1991: 163) సూచించినట్టుగా మారెట్టు శక్తులు ఒకవైపు ఆకలి చావుల్ని తగ్గిస్తూ, వివిధ రకాల ఆదాయ మార్గాలను పెంచుతూనే, మరోవైపు కొత్తరకాలైన విపత్తులకు దారితీస్తాయి. **దీనికి డ్రీజ్ అండ్ సేన్ చైనా, కోస్టారికా, క్యూబా, చీలి, జమైకా, శ్రీలంక వంటి దేశాల అనుభవాల్ని ఉటంకిస్తూ జీవన ప్రమాణాల్లో మెరుగైన స్థాయిల్ని సాధించేందుకు సంపద మాత్రమే సాధనం కాదు అనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.**

**భారతదేశంలో సామాజిక రక్షణ**

**భారత స్వాతంత్ర్య ఉద్యమం సామాజిక రక్షణ కూడా ఒక ప్రధాన భాగంగా బహుముఖంగా సాగింది. అనంతరం స్వతంత్ర భారత ప్రభుత్వం అనేక సామాజిక రక్షణ కార్యక్రమాల్ని ప్రారంభించింది.** 1960 – 70 దశకాల్లో అనేక కొత్త కార్యక్రమాలు ఆయా సమయాల్లో సంభవించిన ప్రకృతి వైపరీత్యాలు, కరువు కాటకాలు, ఆహార కొరత మొదలయిన సమస్యల్ని పరిష్కరించడానికి రూపొందించారు. ఆ తర్వాత 1990 దశకం చివరి భాగంలో భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచీకరణ ప్రభావానికి లోనైన నేపథ్యంలో ఆర్థిక సంస్కరణల ఫలితాలు మెజారిటీ ప్రజానీకానికి చేర లేదు. ఈ సమయంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, ఆహార హక్కు చట్టం మొదలైన సామాజిక రక్షణ పథకాలు

మొదలయ్యాయి. ఆర్థిక శాస్త్రవేత్త పణగారియా (2008) భారతదేశంలో ఆర్థికసంస్కరణలు, సరళీకరణల ఫలితంగా పెరిగిన వృద్ధి రేటు పేదరిక నిర్మూలనకు ఎంతగానో ఉపయోగపడిరదని అభిప్రాయపడ్డారు. అయితే అసంఘటిత రంగ సంస్థల జాతీయ కమిషన్ ( NCEUS - The National Commission for Enterprises in the Unorganized Sector) మాత్రం భారతదేశంలో 93శాతం అసంఘటిత వృత్తుల్లో వున్నవారు పేదరికంలో కూరుకుపోయారని, 1993- 94 నుంచి 2004 -05 వరకు పెద్ద ఎత్తున చేపట్టిన సంస్కరణల వల్ల వారి వెనుకబాటుతనం ఏమాత్రం తగ్గలేదని స్పష్టపరిచారు. **1993కి పదేళ్ళు ముందు రెండుశాతంగా వున్న ఉపాధి వృద్ధిరేటు ఆ తర్వాత 1.85శాతానికి దిగజారింది. ఈ పరిస్థితి కేవలం అసంఘటిత కార్మికుల్లోనే కనిపిస్తుంది.** ఈ కాలంలో అదనంగా ఉద్యోగాల్లో చేరినవారిలో కూడా మిగతా వారితో పాటు పేదరికం నుంచి బయటపడే పరిస్థితి లేదు. ఈ కాలంలోనే కూలిరేట్లు సైతం దిగజారాయి. శీఘ్రగతిన పెరిగిన అభివృద్ధి రేటు ఉపాధి కల్పనకు గాని దేశంలోనే అధికశాతం ప్రజలకు ఆదాయాల పెరుగుదలకు గాని దోహదం చేయలేదని ఈ అసంఘటిత రంగ సంస్థల జాతీయ కమిషన్ (NCEUS) స్థూలంగా వివరించింది. ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థల్లో తీవ్ర ఉద్యోగాల కోత కారణంగా ఉపాధి నాణ్యతలోపించిందని ఈ రిపోర్టు తేల్చింది. ప్రభుత్వరంగ సంస్థలో అనేక పనులను ప్రైవేటు కాంట్రాక్టర్లకు ప్రైవేటు సంస్థలకు అవుట్ సోర్సింగ్ చేయడం ద్వారా ఈ పరిస్థితి మరీ దుర్భరంగా మారింది. (Breman 2010). **ఉద్యోగాల ప్రైవేటీకరణ, తక్కువ జీవితాలు, పెరిగిన పనిగంటలు, నిరుద్యోగం తరిగిన సామాజికభద్రత ఇవన్నీ దేశంలోని కార్మికుల జీవన ప్రమాణాలను దిగజారుస్తూ పేదరికం పెరగడానికి దోహదపడ్డాయి. వనరుల, ఉత్పాదక సాధనాల కొరతతో పేదలు వారి తక్కువ నైపుణ్యం కలిగిన లేదా నైపుణ్యం లేని శ్రమను మాత్రమే అమ్ముకుంటూ తమ జీవితాల్ని గడుపుతున్నారు. పెరిగిన అభివృద్ధి రేట్ల వలన వాళ్ళకు ఒరిగినదేమీలేదు.** భారతదేశంలో పెరిగిన అభివృద్ధి కేవలం ఉన్నత, మధ్యతరగతుల వారికి ఎవరి వద్దయితే ఉత్పాదక సాధనాలు వున్నాయో లేదా ప్రభుత్వ రంగంలో ఉద్యోగాలు వున్నాయో వాళ్ళకే లాభించాయి తప్పితే అధికశాతం ప్రజలు అసంఘటితరంగంలో పనిచేస్తున్నవారికి ఏమీ లాభించలేదు. అభివృద్ధి ప్రక్రియలో వారు భాగస్వాములు కాలేకపోయారు. అసంఘటితరంగ సంస్థల జాతీయ కమిషన్ (NCEUS) రిపోర్టు సూచించినట్టుగా 1993-94 నుంచి 2004 - 05 వరకు ఉత్పాదకత పెరిగి ఉద్యోగుల రేటు పెరగకపోవడమనేది కార్మికుల మీద దోపిడీ పెరిగినట్టుగా అర్థం చేసుకోవాలని బ్రహ్మన్ అభిప్రాయ పడ్డారు. ఆర్థికశాస్త్రవేత్త తొపలోవ్ కూడా ఆర్థిక సంస్కరణల తర్వాత పేదరికం రేటు పెరిగేదే తప్ప తగ్గలేదని స్పష్టం చేశారు.

**సామాజిక రక్షణ - పేదరికం**

సామాజిక ఆర్థికాభివృద్ధి సాధనలో సామాజిక రక్షణ అనే అంశం అత్యంత ముఖ్యమయినదిగా అంతర్జాతీయ కార్మికసంస్థ (ILO 2005) పేర్కొంది. అనేక పరిశోధనల ఫలితాలు పేదరికాన్ని, విపత్తుల్ని నియంత్రించడంలో సామాజిక రక్షణ కార్యక్రమాలు విశేషంగా ఉపయోగపడతాయని వెల్లడించాయి. **పేదరిక నిర్మూలన పథకాలు కేవలం ఆర్థికాభివృద్ధి మీద ఆధారపడితే విజయవంతం కావని ప్రపంచంలో వివిధ దేశాల్లో వివిధ సమాజాల మీద జరిగిన పరిశోధనలు వెల్లడించాయి.** కాబట్టి ఆర్థికాభివృద్ధితో పాటు పేదరికాన్ని నియంత్రించ డంలో సామాజిక రక్షణ పథకాలు అత్యంత ఆవశ్యకం. ఇటువంటి పథకాలు అనేక కుటుంబాలను అత్యల్పదాయాలు, పరిమితమైన అవకాశాల ఫలితంగా ఏర్పడ్డ పేదరిక ఊబి నుంచి బయటకు రావడానికి ఎంతో ఉపయోగపడతాయి. ఈనాడు పేదరికం అనేది బహుముఖంగా వుందని ముఖ్యంగా పేదలు ఆర్థిక రంగంలోని రకరకాల అవకాశాల్ని అందుకోలేని కారణంగా పేదరికం పెరుగుతుందని అందరూ అభిప్రాయ పడుతున్నారు. ఇటువంటి అనేక విధానాలు సామాజిక రక్షణ పథకాలను స్వల్పాదాయ దేశాల్లో అమలు చేయడానికి ఈ మధ్యకాలంలో ప్రచారం పొందుతున్నాయి. గత దశాబ్దంలో సామాజిక రక్షణ కార్యక్రమాలు సామాజిక విపత్తుల, కనీస అవసరాల మానవ నైపుణ్యాల అభివృద్ధి వైపు వుండటం గమనిస్తున్నాం. **సామాజిక రక్షణ, ఆర్థిక ప్రగతి మానవ అభివృద్ధితో పాటు దేశ అభివృద్ధి వ్యూహాల్లో మూడవదిగా అనేకమంది అభిప్రాయపడుతున్నారు.** స్వల్పాదాయ దేశాల్లో గత దశాబ్దంలో సామాజిక రక్షణ కార్యక్రమాల పురోగతి అనూహ్యంగా పెరిగిందని చెప్పాలి (Barrientos and Hulme 2008). ఈ కార్యక్రమాలు దాదాపు ఏభై కోట్లమంది పేదలను ప్రభావితం చేయగల సామర్థ్యం కలిగినవిగా అభిప్రాయపడ్డారు. ఇంత పెద్ద ఎత్తున నిర్వహించబడే ఈ కార్యక్రమాలు ప్రపంచ పేదరికాన్ని గణనీయంగా తగ్గించగలవని వారి అభిప్రాయం.

ఇంతకుముందు అమల్లోవున్న పేదరిక నిర్మూలన, అభివృద్ధి కార్యక్రమాలకు భిన్నంగా ఈ కార్యక్రమాలు పేదలు, నిరుపేదలపైన కేంద్రీకరించబడ్డాయి. అనేక పరిశోధనల ఆధారంగా సామాజిక రక్షణ కార్యక్రమాలకు స్వల్పకాలంతో బాధితుల కష్టాల్ని తొలగించగల సామర్థ్యం కలిగివున్నారనీ దీర్ఘకాలంలో సమగ్రాభివృద్ధికి దోహదం చేయగలవని పరిశోధకులు దృఢ విశ్వాసం (Barrientos and Hulme) సూచించినట్టుగా పేదరిక సంబంధిత అనేక విషయాలను, వివిధ స్థాయిల్లో ఏకకాలంలో సమన్వయపరిచి సమగ్రమైన కార్యక్రమాల రూపకల్పనే ప్రస్తుతం మన ముందున్న పెనుసవాలు. ■

# పోలవరం ప్రాజెక్టు - ఆదివాసీయుల వ్యతిరేకత

వ్యవసాయానికి భూమి, నీరు మౌలికాధారం. నేటి ఆధునిక కాలంలో రోజు రోజుకు పెరుగుతున్న జనాభాకు సరిపడ ఆహార ధాన్యాల ఉత్పత్తి జరగాలంటే వర్షపు నీటిని చెరువులు, సరస్సులు, నదులపై ఆనకట్టల నిర్మాణాలతో కాలువల ద్వారా సేద్యం చేయడం ప్రధానం. మానవ మేధస్సు, శాస్త్ర విజ్ఞానం, ఆధునిక పద్ధతుల ద్వారా ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో తమ అవసరాలకు అనుగుణంగా చిన్న, మధ్య, పెద్ద తరహా, భారీ బహుళార్థ ప్రాజెక్టుల నిర్మాణం అనివార్యం. వీటితో సాగుభూమి పెరిగి ఆహార ధాన్యాల ఉత్పత్తి, ఉత్పాదకత, భూగర్భ జలాల స్థాయిలను పెంచాలి, అప్పుడే ఆహార పంటలు పెరుగుతున్న జనాభాకు సరిపోయే అవకాశం ఉటుంది. అందుకే భారతదేశ మొదటి ప్రధాని నెహ్రూగారు 1955 డిసెంబర్ 10న నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణ శంకుస్థాపన చేస్తూ, "నీటి పారుదల ప్రాజెక్టుల్ని ప్రజల పాలిట ఆధునిక దేవాలయాలు"గా వర్ణించారు. ముంపు ప్రాంతం తక్కువగా ఉండి నిర్మాణానికి సరియైన ప్రదేశం, పర్యావరణానికి, సహజ వనరులకు, జీవ వైవిధ్యానికి ఆలవాలమై, నిస్సారమైన భూమిని సాగులోకితెచ్చి తక్కువ మోతాదులో నష్టం, అధికంగా లాభం చేకూరినప్పుడు నెహ్రూగారు చెప్పిన మాటలు అక్షరసత్యాలు.

పోలవరం ప్రాజెక్టు కూడా ఈ కోవకు చెందిందా అని పరిశీలించడమే ఈ వ్యాస లక్ష్యం. ప్రాజెక్టులక్ష్యం మొత్తం 7.2 లక్షల ఎకరాలకు కుడి, ఎడమ కాలువల ద్వారా సాగునీరు అందించడం. దీనితోపాటు 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి 125 టిఎంసిల నీటిని విశాఖ ప్రజలకు తాగునీరు అందించడం. ఈ కేటాయింపు నుండే 80 టిఎంసిల నీటిని కృష్ణాబ్యారేజికి మళ్ళించడం (అంటే గోదావరి, కృష్ణా నదులు అనుసంధానం అన్నమాట!) ఇరిగేషన్ నిపుణుల అంచనాల ప్రకారం ఒకటిన్నర లక్షల ఎకరాల సాగుభూమి, 50 వేల ఎకరాల అటవీ భూమి మునిగిపోతుంది. గిరిజన ప్రాంతాల్లో అందమైన ప్రకృతి, పాపికొండలు కూడా జలసమాధి అవుతాయి. దాదాపు 300 గ్రామాల్లో నివశిస్తున్న రెండు లక్షల మంది ప్రజలు తమ సంప్రదాయ ఆవాసాలను కోల్పోతారు. సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి అధికార సంఘం ప్రాజక్టు నమూనాను మార్చడంతోపాటు స్థలమార్పుకు కూడా సిఫారసు చేసింది.

ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ బిల్లు - 2013లో దీనికి సంబంధించి 3 వివరణలు ఉన్నాయి. 1. పోలవరాన్ని కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించింది. 2. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని అంశాలను కేంద్రం చూసుకుంటుంది. 3. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కావలసిన పర్యావరణ అటవీ పునరావాసం మొ॥గు ఇతర అనుమతులు అన్నింటినీ కేంద్రమే తీసుకుంటుందనే విషయం "ఆదివాసులకు కంటిమీద కునుకు లేకుండా" చేసింది.

**పోలవరం భౌగోళికాంశాల వివరాలు, ప్రతిపాదనలు**

పశ్చిమగోదావరి జిల్లాలోని పోలవరం మండలంలో ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం 1996-97 ధరల ప్రకారం రూ. 2,916కోట్లు. (75 టిఎంసినీరు నిల్వ సామర్థ్యంతో 907 అడుగుల స్పిల్‌వే 2,310 మీటర్ల పొడవు).

పోలవరం ప్రాజెక్టు ప్రతిపాదన ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో 1941 నుండి ఉంది. మద్రాసు రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శొంఠి రామమూర్తిగారు ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కృషి చేశారు. ఈ ప్రాజెక్టు డిజైన్‌ను డా॥ కె.యల్. రావు రూపొందించారు. నేడు పోలవరంను ఇందిరా సాగర్‌గా పిలుస్తున్నాం. ఈ ప్రాజెక్టుకు 1980 సం॥లో టి. అంజయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 150 అడుగులు ఎత్తులో నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రజల ఆందోళనలు, ధర్నాలు, దీక్షలతో, ప్రభుత్వ అలసత్వంకూడా తోడయి ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులు ముందుకు సాగలేదు. కాని 2004వసం॥లో ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞంలో భాగంగా పోలవరం నిర్మాణానికి రూ.17,340 కోట్ల అంచనా వ్యయంతో మళ్ళీ శంకుస్థాపన చేశారు. దీంతో ముంపు ప్రాంత ఆదివాసులు, ఇతరులు ప్రాజెక్టు నిర్మాణం మా మనుగడకే ప్రమాదమని వ్యతిరేకిస్తూ వస్తున్నారు.

**పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ఆదివాసుల వ్యతిరేకతకు కారణాలు**

**1. నిపుణుల వాదనలు :**

ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణంపై 1946 సం॥లో సాల్వే అనే ఇంజనీర్ ఆధ్వర్యంలో కమిటీని నియమిస్తే, వీరు ఆనకట్ట కడుతున్న నది గర్భంలోని స్పిల్‌వే (ప్రాజెక్టు నుండి నీటిని వదిలే కాంక్రీట్ కట్టడంలో ఉన్న గేట్ల సముదాయం) దగ్గర

కొర్ర ఈశ్వర్ లాల్
రాజనీతి శాస్త్ర విభాగం, ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్. సెల్ : 9493006091

ఇసుక తెరలు అధికంగా ఉన్నాయని రాతిపొరలు చాలా లోతు వరకు లేని కారణంగా ప్రాజెక్టు నిర్మాణానికి అనువైన స్థలం కాదని తేల్చారు. దీంతో ప్రభుత్వం వెనుకడుగు వేసింది.

1965 సం॥లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణంపై మిత్ర కమిటిని వేసింది. వీరు రెండు విషయాలు చెప్పారు. 1. ప్రాజెక్టు ప్రధాన స్థలం ఫౌండేషన్స్‌కు (ఆనకట్ట నిర్మాణానికి) అనుకూలమైనది కాదు. మరియు 2. పోలవరం నిర్మాణం బదులుగా రాజమండ్రి దగ్గర మరొక బ్యారేజి నిర్మాణం చేపడితే సరిపోతుందని చెప్పారు.

తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్లు ఆర్. విద్యాసాగర్‌రావు, డి. భీమయ్య ఇతర ఇంజనీర్లు కూడా ప్రాజెక్టు నిర్మించ తలపెట్టిన ప్రదేశం తప్పనీ, దీన్ని నిర్మించడంవల్ల ఇటు తెలంగాణ, అటు ఆంధ్ర ప్రజలకు లాభంకన్న, నష్టమే అధికమని, కేవలం పర్సంటేజీల కోసమే నిర్మిస్తున్నారనీ ఆరోపించారు. ఆంధ్ర ప్రాంత ఇంజనీర్ హన్మంతరావు కూడా ఈ ప్రాజెక్టువల్ల ఆంధ్రప్రాంత ప్రజలకు కొత్తగా ఒనగూరే ప్రయోజనం కేవలం 10శాతం లోపేనని, పోలవరాన్ని 'మిని పోలవరం'గా నిర్మిస్తే ఆ 10శాతం ప్రయోజనం, ప్రభుత్వ లక్ష్యం కూడా నెరవేరుతుందని పెద్ద మొత్తంలో ఉన్న ముంపు నష్టాన్ని తగ్గించవచ్చునని సూచించారు.

**2. భౌగోళికాంశాలు, వనరుల అనుకూలత**

పోలవరం నిర్మాణానికి రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేసిన నాటి నుండి ఆదివాసులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఎందుకంటే లక్షల, వేల సం.రాల క్రితం ఏర్పడ్డ సారవంతమైన భూమిలో పర్వతాలు, అడవులు, వన్యమృగాలతో పచ్చని ప్రకృతి అందాలతో పోలవరం ముంపు ప్రమాద గ్రామాలన్ని సంతోషంగా ఉన్నాయి. నిరుపయోగమైన భూమి ఎక్కడా కన్పించదు. రాళ్ళు, బీడు నేలలు కన్పించకుండా చెట్లు, అడవులతో నిండి ఉన్న పర్వతాలు, గుట్టలు వరుస క్రమంలో ఉండి ఆహ్లాదంగా కన్పిస్తాయి. గోదావరి, శబరి నదులు, వాగులు, వంకలు, పిల్ల కాలువలతో ఈ పరీవాహక ప్రాంతంలో పత్తి, పెసర, నువ్వులు, మొక్కజొన్న, మామిడి, మిరప, కూరగాయలు పండిస్తారు. చింతచెట్లు, ఔషధ మొక్కలు, జిగురు, ఇప్ప, టేకు, రోజ్‌వుడ్ చెట్లతో కూడిన వనాలు ఉన్నాయి. మరీ ముఖ్యమయిన అంశం నైరుతి రుతు పవనాల కాలంలో 1400 మి.మీటర్ల వర్షపాతంతో కాలువలు, విద్యుత్, భూగర్భ జల వినియోగం లేకుండా పంటలన్నీ వర్షం నీటితోనే పండుతున్నాయి. అందుకే ముంపు గ్రామాల ప్రజలు ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్నారు.

**3. ముంపు ప్రభావం, ఇప్పటికే సాగులో ఉన్న నేల**

ఏ ప్రాజెక్టు చేపట్టినా మొదటగా ముంపు లేకుండా చూడడం, లేదా అనివార్యమయితే కనీస స్థాయికి తగ్గించడం అనేది ప్రాథమిక సూత్రం. కాని ఈ ప్రాజెక్టు ముంపుప్రాంతం 1,10,567 ఎకరాలు, కాలువలో ముంపు 24,328 ఎకరాలు, 276 గ్రామాలు, 30 వేల కుటుంబాలు దాదాపుగా మూడు లక్షల మంది ప్రజలు నష్టపోతారని అంచనా. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం 2013 సెక్షన్ 3 ప్రకారం ముందుగా 139 గ్రామాలను మాత్రమే ఆంధ్రప్రదేశ్‌లో కలపాలని ప్రాజెక్టు నివేదిక ప్రకారం నిర్ణయించారు. కానీ, తర్వాత గుర్తించిన అటవీ ప్రాంత ముంపు ప్రమాదమున్న మరో 56 గ్రామాలను, అనగా మొత్తం 195 గ్రామాలను ఆంధ్రలో కలుపుతూ నరేంద్రమోడీ ప్రభుత్వం ఆర్డినెన్స్‌ను జారీచేసింది. ఆ 65 గ్రామాలతోపాటు భద్రాచలం వంతెన నుండి శబరి, సీలేరు ఉపనదులతో కలిసి 40 కి.మీ.ల గోదావరి నదికూడా ఆంధ్ర రాష్ట్రానికి చెదుతుంది. దీనితో దిగువ సీలేరు విద్యుత్ ప్లాంటు ఉన్న చింతూరు మండలం కూడా ఆంధ్రకే చెందుతుంది. ముందు గానే విద్యుత్ సంక్షోభానికి ఎదురుతున్న నూతన తెలంగాణా ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విద్యుత్ ప్రాజెక్టులలో మణిపూస వంటి సీలేరు ప్రాజెక్టు చేజారుతున్నందుకు ఆందోళన చెందుతున్నది. ఈ ప్రాజెక్టు ఉత్పత్తి సామర్థ్యం 460 మెగావాట్లు. గోదావరి నదికి కొంతమేర కోల్పోయినా, తెలంగాణాకు రావాల్సిన గోదావరి జలాల వాటాలో మాత్రం తేడా ఉండదు.

ఈ ఆర్డినెన్స్ ప్రకారం భద్రాచలం మండలంలో భద్రాచలం రెవెన్యూ గ్రామం మినహాయించి 350 చ.కి.మీ. విస్తీర్ణంలో 35 వేల జనాభాతో ఉన్న 117 గ్రామాలు; కూనవరం మండలంలో 204 చ.కి.మీ. 24600 జనాభాగల 65 గ్రామాలు; చింతూరు మండలంలో 955 చ.కి.మీ., 36,800 జనాభాతో ఉన్న 108 గ్రామాలు; వరరామచంద్రపురం మండలంలో 425 చ.కి.మీ., 23,400 జనాభాగల 73 గ్రామాలు; వేలూరిపాడు మండలంలోని 415 చ.కి.మీ., 21,500 జనాభాగల 65 గ్రామాలు; కుక్కునూరు మండలంలోని 271 చ.కి.మీ. 26,000 జనాభాగల 59 గ్రామాలు; బూర్గంపాడు మండలంలోని 250 చ.కి.మీ., 40,000 జనాభాగల 524 గ్రామాలు; మొత్తం 2920 చ.కి.మీ విస్తీర్ణంలోకి 2 లక్షల జనాభాతో ఉన్న 524 గ్రామాలను విలీనం చేస్తూ మోడీ ప్రభుత్వం తమ మొదటి ఆర్డినెన్స్‌ను జారీచేసింది. తెలంగాణ నుండి భద్రచలం పట్టణాన్ని అనుసంధానం చేసే జాతీయ రహదారి 221లోని బూర్గంపాడు మండలంలోని 11 గ్రామాలు తెలంగాణాలోనే ఉంటాయి.

అలాగే పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో 7.20 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామంటున్న ప్రభుత్వం ఇప్పటికే ఉభయ గోదావరి జిల్లాలో 5.15 లక్షల ఎకరాలకు సాగునీరు అంది 70–86శాతం ఆయకట్టు ఉంది. విశాఖలో లక్ష ఆయకట్టు, చింతలపూడి, పుష్కరిణి ప్రాజెక్టుల ద్వారా చెరో 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నది. ఈ లెక్కలను పరిగణలోకి తీసుకొంటే కోస్తా ప్రాంతంలో మరో కొత్త ప్రాజెక్టు నిర్మాణం అవసరమే లేదు. కాని కోస్తా కారిడార్‌లో ఉన్న మల్టి నేషనల్ కంపెనీలకు, సెజ్ (ఎస్.ఇ.జడ్) లలో ఉన్న పరిశ్రమలకు, బడా పారిశ్రామికవేత్తలను ప్రసన్నం చేసుకోవడానికి ఈ నిర్మాణాన్ని శరవేగంగా అనుమతులు లేకున్నా ముందుకు నడిపిస్తున్నారు.

**5. ప్రకృతి సమతుల్యతకు, గిరిజన చట్టాలకు, పునరావాసానికి భంగం**

అభివృద్ధి పేర ప్రాజెక్టు నిర్మాణం చేపట్టే ముందు ప్రకృతి వనరులను, వృక్ష సంపదను, జంతు సంపదను నాశనం చేయడం కాదని, అలాగే ఒకవర్గ ప్రజల ఆదాయ అవకాశాలను మాత్రమే పెంపుదల చేయడం కాదని, డ్యాం నిర్మాణ పరిశీలన కోసం ఏర్పాటైన అంతర్జాతీయ భారీ ప్రాజెక్టుల కమీషన్ తేల్చి చెప్పింది. అపారమైన జలవనరులను ఒకచోట నిల్వ చేయడం వలన భూమిపై వత్తిడి పెరిగి

భూకంపాలు సంభవిస్తాయి. ఉదా. గుజరాత్, మహారాష్ట్రలలో భారీ ప్రాజెక్టుల నిర్మాణం తర్వాత భూకంపాలకు కారణం అయ్యాయని శాస్త్రవేత్తలు తెలిపారు. ప్రకృతికి అద్దంపట్టే మనోహరమైన అరుదైన పాపికొండలు కనుమరుగవుతాయి. భద్రాచల రాముడి గుడి ముంపులో ఉందని వినికిడి. ఈ ప్రాజెక్టువల్ల జరిగే జీవ విధ్వంసాన్ని ఆపాలని ప్రకృతి ప్రేమికులు, ఆదివాసులే కాకుండా సామాన్యుల నుండి మేధావులు కూడా ఆలోచించాల్సిన అంశం.

భారత రాజ్యాంగంలో 5వ షెడ్యూలులో ఆదివాసులు ఉన్నచోట ఎలాంటి అభివృద్ధి, ఖనిజ ద్రవ్వకాలు, భారీ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టరాదని, కేంద్ర గిరిజన విధానం స్పష్ట పరుస్తోంది. రాష్ట్రపతి, గవర్నర్ అనుమతులు లేకుండా షెడ్యూల్ ఏరియాలో ఎలాంటి పనులు చేపట్టరాదు. 1/70 చట్టం, అటవీ హక్కుల చట్టంలో అడవులలో ఉన్న భూములకు సర్వ హక్కులు వీరు పొందారు. పీసా చట్టంద్వారా గ్రామ పంచాయతీ గ్రామ సభల తీర్మానాన్ని ప్రతి పనికి తప్పనిసరి చేసింది. కాని పోలవరం నిర్మాణానికి పై అనుమతులు, గ్రామసభల తీర్మానం లేకున్న ప్రభుత్వం మొండిగా ముందుకు పోతోంది.

50వేల జనాభాకు మించి ఆదివాసులు నిర్వాసితులయ్యే ప్రాజెక్టుకు సాధారణంగా అసలు ఎలాంటి అనుమతులు ఇవ్వరు. గిరిజనులకు ప్రత్యేకంగా పునరావాస అంశాలున్నాయి. అవి 1. ప్రాజెక్టు నిర్మాణానికి ముందే పునరావాసం కల్పించాలి. 2. భూమి కోల్పోయిన వారికి భూమి పరిహారంగా ఇవ్వాలి. 3. నగదు పరిహారన్ని నేరుగా కాకుండా బాధితులకు ఆదాయాన్ని అందించే పెట్టుబడులుగా మార్చాలి. 4. పునరావాస ప్రణాళికను రూపొందించేటప్పుడు సంబంధిత గ్రామ పంచాయితీల అనుమతుల్ని, ఆమోదాన్ని పొందటం తప్పనిసరి. 5. ఉద్యోగం పొందే హక్కు, లాభాల్లో స్థానికులకు భాగం. 6. ప్రాజెక్టు నిర్మాణం తర్వాత వినియోగం కాకుండా ఉన్న సాగుభూమిని స్వంత యజమానులకు అప్పగింత. 7. గిరిజనుల హక్కులు, వారి జీవన విధానానికి భంగం కలిగించే చర్యలు చేపట్టమని తెలపాలి.


**6. ఈ ప్రాజెక్టుతో ఆంధ్రలోని కొన్ని ప్రాంతాలు జలమయానికి అవకాశం**

వరద అంచనా వేసే ఇంజనీర్ల బృందం రూర్కి టెక్నికల్ రీసెర్చ్ వారి అంచనాల ప్రకారం 50 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం ఉండే పోలవరం ప్రాజెక్టు 4 గంటలలో నిండి భూ–రాతి కట్టడం తెగి 10 గంటల సమయంలో లోతట్టులో ఉన్న రాజమండ్రి, కొవ్వూరు లాంటి పెద్ద పట్టణాలు, వందల గ్రామాలు, 45 లక్షలకు పైగా జనాభా జలదిగ్బంధం అవుతాయని, ప్రాణ, ఆస్థి, పంట నష్టం లెక్కకు మించి ఉండొచ్చని తెలుస్తుంది.

ప్రభుత్వం లోని ఏ శాఖ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా భారతదేశంలో ఏదైనా ప్రాజెక్టు నిర్మితమవుతోందంటే అది పోలవరంగా చెప్పుకోవచ్చు. పునర్వ్యవస్థీకరణ బిల్లులో తెలంగాణలోని ముంపు ప్రాంతాలను ఆంధ్రకు తరలించడంతో సమస్యకు పరిష్కారం దొరకదు. ఆదివాసి ప్రజల మనోభావాలను గుర్తించి తక్షణమే పోలవరం నిర్మాణం ఆపి, ప్రజల పక్షమే ప్రభుత్వాలు ఉంటాయని విషయాన్ని నిరూపించాలి. ■

# మీకు తెలుసా ?

## హార్ట్ బ్లీడ్ బగ్




ఇది మరొక నూతన విధ్వంసకర కంప్యూటర్ వైరస్. సాఫ్ట్‌వేర్ నిపుణులు విధ్వంసకారిణి అని పిలిచే ఈ వైరస్ ప్రధానంగా ఇంటర్నెట్ కనెక్షన్ సిగ్నల్స్‌పై ప్రధానంగా ఎస్.ఎస్.ఎల్., విపిఎన్, వంటి ప్రోటోకాల్ నెట్‌వర్క్‌లపై దాడిచేసి వాటి ద్వారా పాస్‌వర్డ్‌లను తస్కరిస్తోంది. వెబ్ సర్వర్లను సైతం ప్రైవేట్ కీతో తెరిచి పాస్‌వర్డ్‌లను స్వాధీనం చేసుకుంటుంది. మొబైల్ ఇంటర్నెట్ సేవలు సైతం ప్రాథమికంగా కంప్యూటర్ నెట్‌వర్క్ ద్వారానే జరుగుతాయి. కనుక ఈ వైరస్ వీటిపై కూడా దాడి చేయవచ్చు. అయితే మన సాఫ్ట్‌వేర్ నిపుణులు డమ్మీ సర్వర్లను రూపొందించి ఈ హ్యాకర్ల అనుపానులు కూపీ లాగడానికి ప్రయత్నిస్తున్నారు. ఏది ఏమైనా బలమైన పాస్‌వర్డ్‌లను అనగా అక్షరాలు, చిహ్నాలు, అంకెలు కలిపి ఏర్పాటు చేసుకోవడం, వీటిని తరచుగా మార్చుతుండడం, ఏ రెండు ఖాతాలకు ఒకే పాస్‌వర్డ్ లేకుండా చూడడం వంటి జాగ్రత్తలు ఈ వైరస్ నుంచి రక్షించగలవు.

## ఎం వ్యాలెట్




ఎం వ్యాలెట్ లేదా మొబైల్ వ్యాలెట్ విధానం ఇప్పటికే ఇది మన దేశంలో ఆచరణలో ఉంది. క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డులు, నెట్ బ్యాంకింగ్ వంటి సేవల కన్నా ఈ మొబైల్ బ్యాంకింగ్ మరింత సులభం. మన దేశంలో మారుమూల ప్రాంతాల్లో సైతం బ్యాంకు సేవలు కూడా అందుబాటులో లేకున్నా మొబైల్ ఫోన్ సేవలు విస్తృతంగా ఉన్నాయి. ఉద్యోగులు తమ ఖాతాలో జమయ్యే జీతాలను ఈ మొబైల్ ఖాతాలకు మళ్ళించి చెల్లింపులు సులభంగా చేయవచ్చు. పూర్తి భద్రతతో ఉండే ఈ మొబైల్ సేవలకు రిజర్వ్ బ్యాంకు ప్రొత్సాహాన్ని ఇటీవల ఎక్కువ చేసింది. రోజుకు 50 వేల రూపాయల గరిష్ఠ పరిమితితో వ్యక్తులు ఈ సేవలను ఉపయోగించుకోవచ్చు. మొబైల్ ఆపరేటర్లు, కిరాణా వర్తకుల వంటివారు ఈ సేవలకు వ్యాపార ప్రతినిధులుగా వ్యవహరించవచ్చు.

*యోజన సంపాదకవర్గం*

# ఆంధ్రప్రదేశ్ నూతన ప్రజా ప్రతినిధులు

## శాసన సభ్యులు

**1. శ్రీకాకుళం**

| | | |
|---|---|---|
| 1. | శ్రీకాకుళం | గుండ లక్ష్మీదేవి |
| 2. | అముదాలవలస | కూన రవికుమార్ |
| 3. | నరసన్నపేట | బగ్గు రమణమూర్తి |
| 4. | టెక్కలి | కింజరావు అచ్చెన్నాయుడు |
| 5. | పాతపట్నం | కలమట వెంకటరమణ |
| 6. | పాలకొండ | విశ్వాసరాయి కళావతి |
| 7. | రాజాం | కంబాల జోగులు |
| 8. | ఎచ్చెర్ల | కిమిడి కళావెంకట్రావు |
| 9. | పలాస | గౌతు శ్యామసుందరశివాజీ |
| 10. | ఇచ్ఛాపురం | బెందాళం అశోక్ |

**2. విజయనగరం**

| | | |
|---|---|---|
| 11. | కురుపాం | పి. పుష్పవాణి |
| 12. | పార్వతీపురం | బి. చిరంజీవులు |
| 13. | సాలూరు | రాజన్నదొర |
| 14. | బొబ్బిలి | సంజయ్‌కృష్ణ రంగారావు |
| 15. | చీపురుపల్లి | మృణాళిని |
| 16. | గజపతినగరం | కె.ఎ. నాయుడు |
| 17. | నెల్లిమర్ల | నారాయణస్వామి నాయుడు |
| 18. | విజయనగరం | మీసాల గీత |
| 19. | శృంగవరపుకోట | లలితకుమారి |

**3. విశాఖపట్నం**

| | | |
|---|---|---|
| 20 | అనకాపల్లి | పీలా గోవింద్ సత్యనారాయణ |
| 21. | ఎలమంచిలి | పంచకర్ల రమేష్‌బాబు |
| 22. | నర్సీపట్నం | చింతకాయల అయ్యన్నపాత్రుడు |
| 23. | పాయకరావుపేట | వంగలపూడి అనిత |
| 24. | చోడవరం | కె.ఎస్.ఎన్. రాజు |
| 25. | మాడుగుల | బూడి ముత్యాలనాయుడు |
| 26. | పాడేరు | గిడ్డి ఈశ్వరి |
| 27. | అరకులోయ | కిడారి సర్వేశ్వరరావు |
| 28. | భీమిలి | గంటా శ్రీనివాసరావు |
| 29. | గాజువాక | పల్లా శ్రీనివాసరావు |
| 30. | పెందుర్తి | బండారు సత్యనారాయణమూర్తి |
| 31. | విశాఖ పశ్చిమం | పి.వి.జి.ఆర్. నాయుడు |
| 32. | విశాఖ ఉత్తరం | విష్ణుకుమార్ రాజు |
| 33. | విశాఖ దక్షిణం | వాసుపల్లి గణేశ్ కుమార్ |
| 34. | విశాఖ తూర్పు | వెలగపూడి రామకృష్ణబాబు |

**5. తూర్పు గోదావరి**

| | | |
|---|---|---|
| 35. | తుని | దాడిశెట్టి రాజా |
| 36. | ప్రత్తిపాడు | వరుపుల సుబ్బారావు |
| 37. | పిఠాపురం | ఎస్‌వీఎస్ఎన్ వర్మ |
| 38. | కాకినాడ గ్రామీణం | పిల్లి అనంతలక్ష్మి |
| 39. | పెద్దాపురం | నిమ్మకాయల చినరాజప్ప |
| 40. | అనపర్తి | నల్లమిల్లి రామకృష్ణారెడ్డి |
| 41. | కాకినాడ నగరం | వనమాడి వెంకటేశ్వరరావు |
| 42. | రామచంద్రపురం | తోట త్రిమూర్తులు |
| 43. | ముమ్మిడివరం | దాట్ల సుబ్బరాజు (బుచ్చిరాజు) |
| 44. | అమలాపురం | అయితాబత్తుల ఆనందరావు |
| 45. | రాజోలు | గొల్లపల్లి సూర్యారావు |
| 46. | పి. గన్నవరం | పులపర్తి నారాయణమూర్తి |
| 47. | కొత్తపేట | చిర్ల జగ్గిరెడ్డి |
| 48. | మండపేట | వేగుళ్లజోగేశ్వరరావు |
| 49. | రాజానగరం | పెందుర్తి వెంకటేష్ |
| 50. | రాజమండ్రి నగరం | ఆకుల సత్యనారాయణ |
| 51. | రాజమండ్రి గ్రామీణం | గోరంట్ల బుచ్చయ్యచౌదరి |
| 52. | జగ్గంపేట | జ్యోతుల వెంకటఅప్పారావు (నెహ్రూ) |
| 53. | రంపచోడవరం | వంతల రాజేశ్వరి |

**5. పశ్చిమ గోదావరి**

| | | |
|---|---|---|
| 54. | కొవ్వూరు (ఎస్సీ) | కొత్తపల్లి శామ్యూల్ జవహర్ |
| 55. | నిడదవోలు | బూరుగుపల్లి శేషారావు |
| 56. | ఆచంట | పితాని సత్యనారాయణ |
| 57. | పాలకొల్లు | నిమ్మల రామానాయుడు |
| 58. | నరసాపురం | బంగారు మాధవనాయుడు |
| 59. | భీమవరం | పులపర్తి రామాంజనేయులు |
| 60. | ఉండి | వేటుకూరి శివరామరాజు |
| 61. | తణుకు | అరిమిల్లి రాధాకృష్ణ |
| 62. | తాడేపల్లిగూడెం | పి. మాణిక్యాలరావు |
| 63. | ఉంగుటూరు | గన్ని వీరాంజనేయులు |
| 64. | దెందులూరు | చింతమనేని ప్రభాకర్ |
| 65. | ఏలూరు | బడేటి బుజ్జి |
| 66. | గోపాలపురం (ఎస్సీ) | ముప్పిడి వెంకటేశ్వరరావు |
| 67. | పోలవరం (ఎస్టీ) | మొడియం శ్రీనివాసరావు |
| 68. | చింతలపూడి (ఎస్సీ) | పీతల సుజాత |

**6. కృష్ణా**

| | | |
|---|---|---|
| 69. | నందిగామ | తంగిరాల ప్రభాకర్‌రావు |
| 70. | కైకలూరు | కామినేని శ్రీనివాసరావు |
| 71. | అవనిగడ్డ | మండలి బుద్ధప్రసాద్ |
| 72. | గుడివాడ | కొడాలి శ్రీ వెంకటశ్వరరావు |
| 73. | తిరువూరు | కొక్కిలిగడ్డ రక్షణనిధి |
| 74. | జగ్గయ్యపేట | శ్రీరాం రాజగోపాల్ |
| 75. | మైలవరం | దేవినేని ఉమామహేశ్వరరావు |
| 76. | నూజివీడు | మేకా ప్రతాప్ అప్పారావు |
| 77. | పామర్రు | ఉప్పులేటి కల్పన |
| 78. | పెడన | కాగిత వెంకట్రావు |
| 79. | మచిలీపట్నం | కొల్లు రవీంద్ర |
| 80. | వి. తూర్పు | గద్దె రామ్మోహన్‌రావు |
| 81. | వి. మధ్య | బొండా ఉమామహేశ్వరరావు |
| 82. | వి. పశ్చిమ | జలీల్‌ఖాన్ |
| 83. | పెనమలూరు | బోడె ప్రసాద్ |
| 84. | గన్నవరం | వల్లభనేని వంశీమోహన్ |

**7. గుంటూరు**

| | | |
|---|---|---|
| 85. | పెద్దకూరపాడు | కొమ్మాలపాటి శ్రీధర్ |
| 86. | తాడికొండ (ఎస్సీ) | తెనాలి శ్రావణ్‌కుమార్ |
| 87. | మంగళగిరి | ఆళ్ల రామకృష్ణారెడ్డి |
| 88. | పొన్నూరు | ధూళిపాళ్ళ నరేంద్ర |
| 89. | వేమూరు (ఎస్సీ) | నక్కా ఆనందబాబు |
| 90. | రేపల్లే | అనగాని సత్యప్రసాద్ |
| 91. | తెనాలి | అలపాటి రాజేంద్రప్రసాద్ |
| 92. | బాపట్ల | కోన రఘుపతి |
| 93. | ప్రత్తిపాడు (ఎస్సీ) | రావెల కిశోర్‌బాబు |
| 94. | గుంటూరు పశ్చిమ | మోదుగుల వేణుగోపాలరెడ్డి |
| 95. | గుంటూరు తూర్పు | ఎం. ముస్తఫా |

| | |
|---|---|
| 96. చిలకలూరిపేట | ప్రత్తిపాటి పుల్లారావు |
| 97. నరసరావుపేట | గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి |
| 98. సత్తెనపల్లి | కోడెల శివప్రసాదరావు |
| 99. వినుకొండ | జివిఎస్ ఆంజనేయులు |
| 100. గురజాల | యరపతినేని శ్రీనివాసరావు |
| 101. మాచర్ల | పిన్నెలి రామకృష్ణారెడ్డి |

**8. ప్రకాశం**

| | |
|---|---|
| 102. ఎర్రగొండపాలెం (ఎస్సీ) | పి. డేవిడ్‌రాజు |
| 103. దర్శి | శిద్దా రాఘవరావు |
| 104. పర్చూరు | వై. సాంబశివరావు |
| 105. అద్దంకి | జి. రవికుమార్ |
| 106. చీరాల | ఎ. కృష్ణమోహన్ |
| 107. సంతనూతలపాడు (ఎస్సీ) | ఆదిమూలపు సురేష్ |
| 108. ఒంగోలు | దామచర్ల జనార్ధన్ |
| 109. కందుకూరు | పోతుల రామారావు |
| 110. కొండెపి (ఎస్సీ) | డిబివి స్వామి |
| 111. మార్కాపురం | జంకె వెంకటరెడ్డి |
| 112. గిద్దలూరు | ముత్తుముల అశోక్‌రెడ్డి |
| 113. కనిగిరి | కదిరి బాబూరావు |

**9. నెల్లూరు**

| | |
|---|---|
| 114. కావలి | ఆర్. ప్రతాప్‌కుమార్ రెడ్డి |
| 115. ఆత్మకూరు | మేకపాటి గౌతంరెడ్డి |
| 116. కోవూరు | పి. శ్రీనివాసరెడ్డి |
| 117. నెల్లూరు నగరం | పి. అనీల్‌కుమార్ యాదవ్ |
| 118. నెల్లూరు గ్రామీణ | కె. శ్రీధర్ రెడ్డి |
| 119. సర్వేపల్లి | కాకాణి గోవర్ధన్‌రెడ్డి |
| 120. గూడూరు (ఎస్సీ) | పాశం సునీల్‌కుమార్ |
| 121. సూళ్లూరుపేట (ఎస్సీ) | కె. సంజీవయ్య |
| 122. వెంకటగిరి | కురుగొండ్ల రామకృష్ణ |
| 123. ఉదయగిరి | బొల్లినేని రామారావు |

**10. కడప**

| | |
|---|---|
| 124. బద్వేలు (ఎస్సీ) | జయరాములు |
| 125. రాజంపేట | మల్లికార్జునరెడ్డి |
| 126. కడప | అంజాద్‌బాషా |
| 127. కోడూరు (ఎస్సీ) | శ్రీనివాసులు |
| 128. రాయచోటి | శ్రీకాంత్‌రెడ్డి |
| 129. పులివెందుల | జగన్‌మోహన్ రెడ్డి |
| 130 కమలాపురం | రవీంద్రనాథరెడ్డి |
| 131. జమ్మలమడుగు | ఆదినారాయణ రెడ్డి |
| 132. ప్రొద్దుటూరు | ప్రసాదరెడ్డి |
| 133. మైదుకూరు | రఘురామిరెడ్డి |

**11. కర్నూలు**

| | |
|---|---|
| 134. ఆదోని | సాయిప్రసాద్‌రెడ్డి |
| 135. ఆలూరు | గుమ్మనూరు జయరాం |
| 136. ఆళ్లగడ్డ | శోభానాగిరెడ్డి |
| 137. బనగానపల్లి | బీసీ జనార్ధన్‌రెడ్డి |
| 138. డోను | బుగ్గన రాజారెడ్డి |
| 139. కర్నూలు | ఎస్వీ మోహన్‌రెడ్డి |
| 140. కోడుమూరు | మణిగాంధీ |
| 141. మంత్రాలయం | బాలనాగిరెడ్డి |
| 142. ఎమ్మిగనూరు | బీవీ జయనాగేశ్వరరెడ్డి |
| 143. నంద్యాల | భూమా నాగిరెడ్డి |
| 144. నందికొట్కూరు | ఐజయ్య |
| 145. పత్తికొండ | కేఈ కృష్ణమూర్తి |
| 146. పాణ్యం | గౌరు చరిత |
| 147. శ్రీశైలం | బుడ్డా రాజశేఖర్ రెడ్డి |

**12. అనంతపురం**

| | |
|---|---|
| 148. అనంతపురం | వి. ప్రభాకర్ చౌదరి |
| 149. శింగనమల | యామినిబాల |
| 150. తాడిపత్రి | జేసీ ప్రభాకర్ రెడ్డి |
| 151. రాయదుర్గం | కె. శ్రీనివాసులు |
| 152. కళ్యాణదుర్గం | హనుమంతరాయ చౌదరి |
| 153. ఉరవకొండ | విశ్వేశ్వర రెడ్డి |
| 154. గుంతకల్లు | జితేంద్ర గౌడ్ |
| 155. హిందూపురం | ఎన్. బాలకృష్ణ |
| 156. మడకశిర | కె. ఈరన్న |
| 157. పుట్టపర్తి | రఘునాథరెడ్డి |
| 158. కదిరి | చాంద్ బాషా |
| 159. ధర్మవరం | సూర్యనారాయణ |
| 160. పెనుకొండ | బీకె పార్థసారథి |
| 161. రాప్తాడు | పరిటాల సునీత |

**13. చిత్తూరు**

| | |
|---|---|
| 162. కుప్పం | చంద్రబాబునాయుడు |
| 163. తిరుపతి | వెంకటరమణ |
| 164. శ్రీకాళహస్తి | బి. గోపాలకృష్ణారెడ్డి |
| 165. సత్యవేడు | తలారి ఆదిత్య |
| 166. తంబళ్లపల్లె | శంకర్ |
| 167. చిత్తూరు | సత్యప్రభ |
| 168. మదనపల్లె | దేశాయి తిప్పారెడ్డి |
| 169. పీలేరు | చింతల రామచంద్రారెడ్డి |
| 170. పుంగనూరు | పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి |
| 171. పలమనేరు | అమరనాథరెడ్డి |
| 172. చంద్రగిరి | చెవిరెడ్డి భాస్కరరెడ్డి |
| 173. పూతలపట్టు | సునీల్ కుమార్ |
| 174. నగరి | ఆర్‌కె రోజా |
| 175. గంగాధర నెల్లూరు | నారాయణస్వామి |

## లోక్‌సభ సభ్యులు

| | |
|---|---|
| శ్రీకాకుళం | కె. రామ్మోహన్ నాయుడు |
| అరకు | కొత్తపల్లి గీత |
| విశాఖపట్నం | కె. హరిబాబు |
| కాకినాడ | తోట నర్సింహం |
| రాజమండ్రి | మురళీమోహన్ |
| ఏలూరు | మాగంటి బాబు |
| విజయవాడ | కేశినేని నాని |
| నరసరావుపేట | ఆర్. సాంబశివరావు |
| ఒంగోలు | వై.వి. సుబ్బారెడ్డి |
| కర్నూలు | బుట్టారేణు |
| హిందూపురం | నిమ్మల కిష్టన్న |
| నెల్లూరు | ఎం. రాజమోహన్‌రెడ్డి |
| రాజంపేట | విథున్ రెడ్డి |
| విజయనగరం | అశోక్‌గజపతిరాజు |
| అనకపల్లి | ఎం. శ్రీనివాసరావు |
| అమలాపురం | రవీంద్రబాబు |
| నరసాపురం | గోకరాజు గంగరాజు |
| మచిలీపట్నం | కొనకళ్ల నారాయణ |
| గుంటూరు | గల్లా జయదేవ్ |
| బాపట్ల | శ్రీరామ్ మల్యాద్రి |
| నంద్యాల | ఎస్పీవై రెడ్డి |
| అనంతపురం | జేసీ దివకర్ రెడ్డి |
| కడప | వైఎస్ అవినాష్ రెడ్డి |
| తిరుపతి | వరప్రసాద్ రావు |
| చిత్తూరు | శివప్రసాద్ |

# తెలంగాణా ప్రజా ప్రతినిధులు

## శాసన సభ్యులు

**1. ఆదిలాబాద్ :** 1. సిర్పూరు–కోనేరు కోనప్ప 2. చెన్నూరు (ఎస్సీ)–నల్లాల ఓదేలు 3. బెల్లంపల్లి (ఎస్సీ)–చిన్నయ్య, 4.మంచిర్యాల–దివాకర్‌రావు 5. అసిఫాబాద్ (ఎస్సీ)– కోవ లక్ష్మీ, 6. ఖానాపూర్ – రేఖా నాయక్ 7. ఆదిలాబాద్ – జోగు రామన్న,8. బోథ్‌రాథోడ్ – బాపురావు 9. నిర్మల్ – ఐ. ఇంద్రకరణ్ రెడ్డి, 10.ముథోల్ – జి. విఠల్ రెడ్డి

**2. నిజామాబాద్ :** 11. నిజామాబాద్ అర్బన్ – గణేశ్ గుప్తా, 12. నిజామాబాద్ రూరల్ – బాజిరెడ్డి గోవర్ధన్, 13. బోధన్ – షకీల్ అహ్మద్ 14. బాన్సువాడ – పోచారం శ్రీనివాస్ రెడ్డి, 15. జుక్కల్ (ఎస్సీ) – హన్మంత్ షిండే, 16. కామారెడ్డి – గంప గోవర్ధన్, 17. ఎల్లారెడ్డి – ఏనుగు రవీందర్ రెడ్డి, 18. బాల్కొండ – వేముల ప్రశాంత్‌రెడ్డి 19. ఆర్మూర్ – జీవన్ రెడ్డి

**3. కరీంనగర్ :** 20 కోరుట్ల – కె. విద్యాసాగర్, 21. ధర్మవరం (ఎస్సీ) – కొప్పుల ఈశ్వర్, 22. రామగుండం – ఎస్. సత్యనారాయణ, 23.మంథని – పుట్ట మధూకర్, 24.పెద్దపల్లి – దాసరి మనోహర్ రెడ్డి, 25.కరీంనగర్ – గంగుల కమలాకర్, 26. చొప్పదండి – బొడిగె శోభ, 27.వేములవాడ – సిహెచ్ రమేష్ బాబు, 28. సిరిసిల్ల – కెటీఆర్ 29.మానకొండూర్ – రసమయి బాలకిషన్ 30. హుజూరాబాద్ – ఈటెల రాజేందర్, 31. హుస్నాబాద్ – ఒడితెం సతీష్‌కుమార్, 32. జగిత్యాల – టి. జీవన్ రెడ్డి

**4. మెదక్ :** 33. గజ్వేల్ – కేసీఆర్, 34. సంగారెడ్డి – చింతా ప్రభాకర్, 35. ఆందోలు – బాబూమోహన్, 36. మెదక్ – పద్మాదేవేందర్ రెడ్డి 37. దుబ్బాక – రామలింగారెడ్డి, 38. నర్సాపూర్ – సీహెచ్ మదన్ రెడ్డి 39. సిద్దిపేట – హరీశ్‌రావు, 40. పటాన్‌చెరు – గూడెం మహిపాల్ రెడ్డి 41. నారాయణఖేడ్ – కిష్టారెడ్డి, 42. జహీరాబాద్ – గీతారెడ్డి

**5. రంగారెడ్డి :** 43. చేవెళ్ళ – కాలేయాదయ్య, 44.ఇబ్రహీంపట్నం – కిషన్‌రెడ్డి, 45.తాండూరు – మహేందర్ రెడ్డి, 46.పరిగి – టి. రాంమోహన్ రెడ్డి, 47.వికారాబాద్ – సంజీవరావు, 48.మహేశ్వరం – తీగల కృష్ణారెడ్డి 49.మేడ్చల్ – సుధీర్ రెడ్డి, 50.కుత్బుల్లాపూర్ – వివేకానంద 51.కూకట్‌పల్లి – కృష్ణారావు, 52.ఎల్బీనగర్ – ఆర్. కృష్ణయ్య 53. రాజేంద్రనగర్ – ప్రకాష్ గౌడ్, 54. ఉప్పల్ – ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ 55. మల్కాజిగిరి – కనకారెడ్డి, 56. శేరిలింగంపల్లి – ఎ. గాంధీ

**6. హైదరాబాద్ :** 57. అంబర్‌పేట – కిషన్‌రెడ్డి 58.ముషీరాబాద్ – కె. లక్ష్మణ్, 59. గోషామహల్ – రాజాసింగ్‌లోథ్, 60. సికింద్రాబాద్ – పద్మారావు, 61. సనత్‌నగర్ – టి. శ్రీనివాసయాదవ్, 62. చార్మినార్ – పాషాఖాద్రీ, 63.బహదూర్‌పుర – మెజంఖాన్,,64.యాఖత్‌పుర – ముంతాజ్ అహ్మద్‌ఖాన్, 65.చాంద్రాయణగుట్ట – అక్బరుద్దీన్, 66. కార్వాన్ – కౌసర్ మహియుద్దీన్, 67. నాంపల్లి – జాఫర్ హుస్సేన్ విరాజ్, 68. కంటోన్మెంట్ సాయన్న, 69. మలక్‌పేట – అహ్మద్‌బలాల, 70. ఖైరతాబాద్ – సి. రామచంద్రారెడ్డి, 71. జూబ్లీహిల్స్ – మాగంటి గోపీనాథ్

**7. మహబూబ్‌నగర్ :** 72. మక్తల్ – రామ్మోహన్‌రెడ్డి, 73. నారాయణపేట్ – రాజేందర్ రెడ్డి, 74. మహబూబ్‌నగర్ శ్రీనివాస్ గౌడ్, 75. జడ్చర్ల – లక్ష్మారెడ్డి, 76. అచ్చంపేట – బాలరాజు, 77. కొల్లాపూర్ – కృష్ణారావు, 78. దేవరకద్ర – వెంకటేశ్వర రెడ్డి, 79. కొడంగల్ – రేవంత్ రెడ్డి, 80. వనపర్తి – చిన్నారెడ్డి, 81 నాగర్ కర్నూల్ – జనార్ధన్‌రెడ్డి, 82. షాద్‌నగర్ – అంజయ్య యాదవ్, 83. కల్వకుర్తి – వంశీచంద్ర రెడ్డి, 84. గద్వాల – డీకె అరుణ, 85. ఆలంపూర్ – సంపత్‌కుమార్

**8. నల్గొండ :** 86. దేవరకొండ – రవీంద్ర, 87. మునుగోడు – ప్రభాకర్ రెడ్డి, 88. సూర్యాపేట – జి. గదీశ్‌రెడ్డి, 89. తుంగతుర్తి – జి. కిశోర్, 90. మిర్యాలగూడ – ఎన్. భాస్కర్ రావు, 91.నాగార్జున సాగర్ – కె. జానారెడ్డి, 92. భువనగిరి – పూళ్ల శేఖర్ రెడ్డి, 93. ఆలేరు – గొంగిడి సునీత, 94. కోదాడ – ఉత్తమ్ పద్మావతి, 95. హుజూరాబాద్ – ఉత్తమ్ కుమార్ రెడ్డి, 96. నకిరేకల్ – వీరేశం, 97. నల్గొండ – కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**9. వరంగల్ :** 98. స్టేషన్ ఘన్‌పూర్ – టి. రాజయ్య. 99. జనగామ – ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, 100. పాలకుర్తి – ఎర్రబెల్లి దయాకర్ రావు 101. డోర్నకల్ (ఎస్సీ) – డి.ఎస్. రెడ్యానాయక్, 102. మహబూబాబాద్ – బానోత్ శంకర్‌నాయక్, 103. నర్సంపేట – దొంతి మాధవరెడ్డి 104. ములుగు – అజ్మీరా చందూలాల్, 105. భూపాలపల్లి – ఎస్. మధుసూధనరాచారి, 106. పరకాల – చల్ల ధర్మారెడ్డి, 107. వరంగల్ తూర్పు – కొండా సురేఖ, 108. వరంగల్ పశ్చిమ – దాస్యం వినయక్ భాస్కర్, 109. వర్ధన్నపేట – ఆరూరి రమేష్

**10. ఖమ్మం:** 110. పినపాక – పి. వెంకటేశ్వర్లు, 111. ఇల్లెందు – కోరం కనకయ్య, 112. ఖమ్మం – పి. అజయ్‌కుమార్, 113. పాలేరు – ఆర్. వెంకట్‌రెడ్డి, 114. మధిర – భట్టి విక్రమార్క, 115. వైరా – మదన్‌లాల్, 116. సత్తుపల్లి – వెంకట వీరయ్య 117. కొత్తగూడెం – జలగం వెంకట్రావ్, 118. అశ్వారావుపేట – డి. వెంకటేశ్వర్లు, 119. భద్రాచలం – సున్నం రాజయ్య

## లోక్‌సభ సభ్యులు


| | |
|---|---|
| ఆదిలాబాద్ | గొడెం నగేశ్ |
| కరీంనగర్ | బోయినపల్లి వినోద్ |
| జహీరాబాద్ | బీబీ పాటిల్ |
| మల్కాజిగిరి | మల్లారెడ్డి |
| హైదరాబాద్ | అసదుద్దీన్ |
| మహబూబ్‌నగర్ | జితేందర్ రెడ్డి |
| నల్గొండ | సుఖేందర్‌రెడ్డి |
| వరంగల్ | కడియం శ్రీహరి |
| పెద్దపల్లి | బాల్కసుమన్ |
| నిజామాబాద్ | కవిత |
| మెదక్ | కెసీఆర్ |
| సికింద్రాబాద్ | దత్తాత్రేయ |
| చేవెళ్ల | విశ్వేశ్వర రెడ్డి |
| నాగర్‌కర్నూలు | నంది ఎల్లయ్య |
| భువనగిరి | నర్సయ్యగౌడ్ |
| మహబూబాబాద్ | సీతారాం నాయక్ |
| ఖమ్మం | శ్రీనివాసరెడ్డి |

# నూతన కేంద్ర మంత్రివర్గం

## కేంద్ర మంత్రివర్గం



| రాజ్‌నాథ్‌సింగ్ | సుష్మాస్వరాజ్ | అరుణ్‌జైట్లీ | వెంకయ్యనాయుడు | నితిన్‌జయరాంగడ్కరీ | డి.వి. సదానందగౌడ | ఉమాభారతి | నజ్మా ఎ. హెప్తుల్లా |
|---|---|---|---|---|---|---|---|
| దేశీయ వ్యవహారాలు | విదేశాంగం, ప్రవాస భారతీయుల వ్యవహారాలు | ఆర్థికం, కార్పొరేట్ వ్యవహారాలు,రక్షణ శాఖ | పట్టణాభివృద్ధి, గృహనిర్మాణం, పట్టణదారిద్ర్య నిర్మూలన, పార్లమెంటరీ వ్యవహారాలు | రహదారిరవాణా, జాతీయ రహదారులు, నౌకాయానం | రైల్వే | జలవనరులు, నదుల అభివృద్ధి, గంగ ప్రక్షాళన | మైనార్టీ వ్యవహారాలు |



| గోపీనాథ్‌రావ్ ముండే | రాం విలాస్ పాశ్వాన్ | కల్‌రాజ్‌మిశ్రా | మేనకా సంజయ్‌గాంధీ | అనంత కుమార్ | రవిశంకర్ ప్రసాద్ | పి.అశోక్‌గజపతిరాజు | అనంత్ గీతే |
|---|---|---|---|---|---|---|---|
| గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, తాగునీరు, పారిశుద్ధ్యం | వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ | సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు | స్త్రీ, శిశు సంక్షేమం | రసాయనాలు, ఎరువులు | కమ్యూనికేషన్లు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, లా అండ్ జస్టిస్ | పౌరవిమానయానం | భారీ పరిశ్రమలు, ప్రభుత్వ రంగసంస్థలు |



| హర్ సిమ్రత్‌కౌర్ బాదల్ | నరేంద్రసింగ్ తోమర్ | జ్యూయల్ ఓరమ్ | రాధామోహన్‌సింగ్ | తావర్‌చంద్ గెహ్లోత్ | స్మృతి జుబిన్ ఇరానీ | డా. హర్షవర్ధన్ |
|---|---|---|---|---|---|---|
| ఆహారతయారీ పరిశ్రమలు | గనులు-ఉక్కు కార్మిక, ఉపాధి | గిరిజన వ్యవహారాలు | వ్యవసాయం | సామాజికన్యాయం, సాధికారత | మానవ వనరుల అభివృద్ధి | ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం |

## స్వతంత్ర సహాయ మంత్రులు



| జనరల్ వీకే సింగ్ | రావ్ ఇంద్రజిత్ సింగ్ | సంతోష్ గంగ్వార్ | శ్రీ పాదయశోనాయక్ | ధర్మేంద్ర ప్రధాన్ |
|---|---|---|---|---|
| ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి (స్వతంత్రహోదా), విదేశాంగం, ప్రవాస భారతీయుల వ్యవహారాలు | ప్రణాళిక, గణాంకాలు, కార్యక్రమాల అమలు, (స్వతంత్రహోదా) రక్షణశాఖ | జౌళి (స్వతంత్రహోదా), పార్లమెంటరీ వ్యవహారాలు, జలవనరులు, నదుల అభివృద్ధి, గంగా ప్రక్షాళన | సంస్కృతికం, పర్యాటకం (స్వతంత్రహోదా) | పెట్రోలియం, సహజ వాయువులు (స్వతంత్రహోదా) |



| శర్వానంద సోనోవాల్ | ప్రకాష్ జావడేకర్ | పియూష్ గోయల్ | డా. జితేందర్ సింగ్ | నిర్మలా సీతారామన్ |
|---|---|---|---|---|
| నైపుణ్యాభివృద్ధి, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, యువజన వ్యవహారాలు, క్రీడలు (స్వతంత్రహోదా) | సమాచార - ప్రసారాలు, పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పు (స్వతంత్ర హోదా), పార్లమెంటరీ వ్యవహారాలు | విద్యుత్, బొగ్గు, నూతన, సంప్రదాయేతర ఇంధనం (స్వతంత్రహోదా) | శాస్త్ర - సాంకేతికం, భౌగోళిక శాస్త్రాలు (స్వతంత్రహోదా) పిఎంఓ, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్లు, అణుఇంధనం, అంతరిక్ష వ్యవహారాలు | వాణిజ్యం - పరిశ్రమలు (స్వతంత్రహోదా), ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాలు |

### ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

- సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్లు
- అణు ఇంధనం
- అంతరిక్ష వ్యవహారాలు
- ఇతర ముఖ్య విధాన సంబంధ అంశాలు
- ఇతరులకు కేటాయించని శాఖలు



## సహాయ మంత్రులు



| జి.ఎం. సిద్దేశ్వర | మనోజ్‌సిన్హా | నిహాల్‌చంద్ | ఉపేంద్రకుశ్వాహా | పొన్ రాధాకృష్ణన్ | కిరణ్ రిజిజు |
|---|---|---|---|---|---|
| పౌరవిమానయానం | రైల్వే | రసాయనాలు, ఎరువులు | గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, తాగునీరు, పారిశుద్ధ్యం | భారీ పరిశ్రమలు, ప్రభుత్వ రంగ సంస్థలు | దేశీయ వ్యవహారాలు |



| క్రిషన్‌పాల్ | సంజీవ్ కుమార్ బాల్యాన్ | మన్సుఖ్‌భాయ్ దంజీబాయ్ వసావా | రావు సాహెబ్ దాదారావుదన్వే | విష్ణుదేవ్‌సాయ్ | సుదర్శన్ భగత్ |
|---|---|---|---|---|---|
| రహదారీ, రవాణా, జాతీయ రహదారులు, నౌకాయానం. | వ్యవసాయం, ఆహార తయారీ పరిశ్రమలు | గిరిజన వ్యవహారాలు | వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ | గనులు, ఉక్కు కార్మిక, ఉపాధి | సామాజిక న్యాయం, సాధికారత |

Publishing date 6th June 2014, posted on 7 - 8 June, 2014
Yojana (Telugu) June, 2014 RNI Regd. No. 37729/80 Regd. No. H/HD-663/2012-14

# భారత సమాఖ్యలోకి నూతన రాష్ట్రాలకు ఆహ్వానం




**చందా వివరాలు**

1 సంవత్సరానికి - రూ. 100
2 సంవత్సరాలకు - రూ. 180
3 సంవత్సరాలకు - రూ. 250



Printed and Published by Ms. Ira Joshi, Additional Director General & Head on behalf of Publications Division, Ministry of I & B, Government of India and Printed at Micro Offset Printers, 11-6-868, Red Hills, Lak di ka pool, Hyderabad - 500 004. Ph. 040 - 66750291 and Published at Yojana (Telugu) 10-2-1, F.D.C. Complex, A.C. Guards, Hyderabad - 500 028. Senior Editor : **Vijayakumar Vedagiri,** Tel : 23315288